15-8Pg1fB.qxd:15-8Pg1fB.qxd 01/01/01 8:38 AM Page 1




తెలుగు జాతీయ దినపత్రిక


# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ : fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

15-8-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 197 పేజీలు: 12 వెల: 6.50





ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

సత్యమేవ జయతే

# భారత స్వాతంత్ర్య దినోత్సవ శుభ సందర్భంగా అన్న క్యాంటీన్ల పునః ప్రారంభం

మొదటి విడతలో భాగంగా 100 అన్న క్యాంటీన్లు నేడే ప్రారంభం

రూ. 5 లకే అద్భుత భోజనం



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు

## శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిచే

15 ఆగష్టు, 2024, మ. 12:30 గం.లకు, గుడివాడలో

సమాజమే దేవాలయం. ప్రజలే దేవుళ్ళు.
ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు అన్నార్తులకిచ్చే ఆహార వరాలు








జారీ చేసినవారు: డైరెక్టర్, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.

15-8pg2exHMNWJQE.qxd:15-8pg2exHMNWJQE.qxd 01/01/01 9:33 AM Page 1





స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యుత్‌దీప మెరుపుల్లో ధగధగలాడుతున్న సచివాలయం ప్రాంతం

# కొంగ్రొత్త భారతం

>> రంగా ప్రపంచ వేదికపై గర్వించే స్థాయికి మనం ఎదిగామని రాష్ట్రపతి అన్నారు. సామాజిక న్యాయం అనేది ప్రధాని మోడీ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతాంశమని, ఎస్సీ ఎస్టీ అణగారిన వర్గాల సంక్షేమంకోసం అనేక అద్భుత కార్యాచరణలను అమలుచేస్తున్నదని ఆమె అన్నారు. సమ్మిళిత స్ఫూర్తి అనేది మన సామాజిక జీవితంలోని అన్ని అంశాల్లోను విస్తరించి ఉంటుందని, మన వైవిధ్యం, బహుళత్వంతోనే మనం కలిసికట్టు దేశంగా ముందుకు వెళతామని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం గిరిజనులు చేసిన పోరాటాన్ని గుర్తుచేస్తూ తిల్కా మంజీ, బిర్సా ముండా, లక్ష్మణ్‌నాయక్, ఫులో ఝూనో తదితరులు చేసిన నిరుపమాన త్యాగాలు ఎప్పటికీ గుర్తుంటాయన్నారు. భగవాన్ బిర్సా ముండా జయంతిని జన్‌జాతీయ గౌరవ్‌దివస్‌గా జరుపుకుంటున్నామని, వచ్చే ఏడాది ఆయన 150వ జయంతిని ఘనంగా నిర్వహించుకోనున్నట్లు రాష్ట్రపతి వెల్లడించారు. సమరయోధులకు నివాళిగా కొత్తక్రిమినల్‌చట్టాలను ప్రభుత్వం అమలుకు తెచినచందన్నారు. గడచిన కొన్నేళ్లుగా మౌలికవసరుల రంగంలో ఎంతో పురోగతిసాధించామని, రోడ్లు, హైవేలు, రైల్వేలు నౌకాశ్రయాలతో సహా అన్ని రంగాల్లో మౌలికవసతుల కల్పన కొత్త పుంతలు తొక్కిందన్నారు. నిరుద్యోగ యువతకోసం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఇన్‌టర్న్‌షిప్ పథకం ఎంతోమేలుచేస్తున్నదని, దేశంలో కోటిమందికిపైగా యువతకు అభ్యాసపూర్వక అనుభవం, నైపుణ్యాభివృద్ధికి ఈ స్కీం ఎంతో మంచిదని అన్నారు. ప్రధాన మంత్రి ఐదుపథకాల ప్యాకేజితో ఐదేళ్లలో 4.1 కోట్లమంది యువతకు ప్రయోజనం చేకూరుతున్నదన్నారు. మహిళా సాధికారతకోసం ప్రభుత్వం ఎన్నో పథకాలుప్రవేశపెట్టిందని, నారీశక్తిని విస్తరించేందుకు నిర్విరామ కృషిచేస్తోందని అన్నారు. దారిద్ర్య నిర్మూలనకోసం ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్‌యోజనద్వారా సుమారు 80 కోట్లమందికి ఉచిత రేషన్ అందుతోందని, దీనివల్ల 25కోట్లమందికిపైగా పేదరికంనుంచి బయటపడ్డారని, తిరిగి మళ్లీ ఆకుటుంబాలు పేదరికంలోకి వెళ్లకుండా ప్రభుత్వం వారికి సంక్షేమ కార్యాచరణ అమలుచేస్తోందన్నారు. సామాజిక న్యాయం అనేది ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మోడీప్రభుత్వం ఎస్సీ ఎస్టీ సంక్షేమానికి, అణగారిన వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేస్తోందన్నారు. రైతులకోసం ఎన్నడూలేనంతగా సంక్షేమం అమలవుతోందని కిసాన్ క్రెడిట్‌కార్డులు, పిఎం కిసాన్ సమ్మాన్‌నిధి వంటివి ఇందులోభాగమేనన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన ఎన్నికల కమిషన్ అధికారులు, భద్రతా సిబ్బంది కృషి అనిర్వచనీయమని రాష్ట్రపతి ముర్ము తన ప్రసంగంలో అభినందించారు. వికసిత్‌భారత్ లక్ష్యసాధన దిశగా నడుస్తున్న భారత్‌కు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా రూపాంతరం చెందేందుకు అన్నివనరులు ఉన్నాయని, అందుకు సమర్థవంతమైన ప్రభుత్వం కృషి తోడవుతున్నదన్నారు.

# పర్యాటకానికి పెద్దపీట

>> ఆహార అలవాట్లను చాటేలా ఆయా టూరిజం సెంటర్లను అభివృద్ధి చేయాలని అన్నారు. ప్రముఖ హోటల్స్ యాజమాన్యాలతో మాట్లాడి హోటల్ నిర్మాణాలు పూర్తి చేసి వసతులు అందుబాటులోకి తేవాలన్నారు. టూరిజం సెంటర్‌కు వచ్చిన పర్యాటకులు ఒకటి రెండు రోజులు అక్కడ ఉండే వాతావరణం కల్పించాలని, అప్పుడు స్థానికులకు ఉపాధితోపాటు ప్రభుత్వానికి ఆదాయం లభిస్తుందని అన్నారు. కేంద్రం టూరిజం అభివృద్ధికి ఇచ్చే నిధులతో రూ.300 కోట్లతో శ్రీశైలం రాజమంత్రి గోదావరి ప్రాంతం సూర్యలంక బీచ్‌ల్లో టూరిజం ప్రాజెక్టులు పూర్తి చేయ్యాలని అన్నారు. అదే విధంగా దేశంలో టాప్ 5 రాష్ట్రాల్లో ఉన్న టూరిజం పాలసీలను పరిశీలించి సాధ్యమైనంత త్వరగా కొత్త టూరిజం పాలసీ తీసుకురావాలని అన్నారు. గండికోట, విశాఖ ఏజెన్సీ, గోదావరి నదీ పరివాహక ప్రాంతాల్లో టూరిజం, ప్రాజెక్టులకు అనుకూల అవకాశాలు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో సీ ప్లేన్ టూరిజం తెచ్చేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు. మన హస్తకళలు, చేనేత, గిరిజన ఉత్పత్తులు, చేతివృత్తుల ఉత్పత్తులను టూరిస్టు సెంటర్లలో ప్రమోట్ చేయడం ద్వారా వారికి ఆదాయ మార్గం లభిస్తుందని అన్నారు. రుషికొండపై గత ప్రభుత్వం ముఖ్యమంత్రి నివాసం కోసం రూ.500 కోట్లతో నిర్మించిన రుషికొండ ప్యాలెస్‌ను ఏం చేయాలనే అంశంపైనా సమీక్షలో చర్చ జరిగింది. దీనిపై వివిధ వార్గల ఆలోచనలు తీసుకుని నిర్ణయం తీసుకుందామని సిఎం అన్నారు. రుషికిండ ప్యాలెస్ కోసం పెట్టిన ఖర్చులో సగం కూడా గత ప్రభుత్వం పర్యాటక రంగంపై పెట్టకపోవడం విచారకరమని ముఖ్య మంత్రి అన్నారు. టూరిజం అభివృద్ధి అనేది సామాన్య ప్రజలకు ఉపాధి కల్పనలో అత్యంత కీలకమైనదని అలాంటి రంగాన్ని కూడా నిర్వీర్యం చేశారని సీఎం అన్నారు. రానున్న రోజుల్లో టూరిజం అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై నిర్ధిష్టమైన ప్రణాళికతో రావాలని అధికారులకు సిఎం సూచించారు.

**ఐటి, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యునికేషన్, ఆర్టిజిఎస్ లపై సిఎం సమీక్ష**

రాష్ట్రంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యునికేషన్స్ ఆర్టీజిఎస్ విభాగాలపై బుదవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సమీక్షి నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ రంగాల్లో ఏపీ కమ్యూనికేషన్ రంగంలో ముందంజన ఉంచుతామన్నారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్‌రంగంలో రాష్ట్రాన్ని అన్ని దిశలో అభివృద్ధి చేస్తామన్నారు. ఈ రంగాల్లో యువత నిపుణత, సృజనాత్మకతను పెంచే దిశలో కార్యచరణ చేపడతామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మానవవనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యునికేషన్స్, ఆర్టీజిఎస్ శాఖల మంత్రిగా నారా లోకేశ్, ఐటి శాఖ కార్యదర్శి సౌరవ్ గౌర్, సియం అదనపు కార్యదర్శి కార్తికేయ మిశ్రా, ఎపి, ఫైబర్ నెట్ ఎండి దినేశ్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబు ప్రజాదర్బార్ షెడ్యూల్‌లో స్వల్ప మార్పు

**విజయువాడ, ఆగస్టు 14, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి రాష్ట్ర కార్యాలయంలో ఈనెల 16 న ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా దర్బార్ నిర్వహించనున్నారు. పార్టీకేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ప్రజల నుంచి సిఎం స్వయంగా వినతుల తీసుకోనున్నారు. 17వ తేదీ శనివారం షెడ్యూల్‌మార్పు కారణంగా శుక్రవారమే పార్టీ కార్యాలయానికి చంద్రబాబు రానున్నారు. శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నందున శనివారం సిఎం అందుబాటులో ఉండరని పార్టీ కార్యాలయ కార్యదర్శి అశోక్‌బాబు తెలిపారు.

# ఆత్మాహుతి దాడికి కుట్ర

## ఢిల్లీలో హైఅలర్ట్

**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** ఢిల్లీలో స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంపై ఉగ్ర ముప్పు పొంచి ఉన్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు వెల్లడించాయి. ఇప్పటికే జమ్మూలోని ఓ ఉగ్ర సంస్థ నుంచి దాదాపు ఇద్దరు ఉగ్రవాదులు ఆత్మాహుతి దాడికి పాల్పడవచ్చుని నిఘా వర్గాలకు సమాచారం అందింది. కేవలం ఆగస్టు 15నే ఈ దాడి జరుగుతుందని తాము చెప్పలేని పరిస్థితి. ఎందుకంటే పంద్రాగస్టు వేడుకలసందర్భంగా భద్రతా చర్యలు భారీగా ఉండటంతో రెండ్రోజుల తర్వాత కూడా దాడి జరిగే ప్రమాదం ఉందని అధికారులు చెబుతున్నారు. ఉగ్ర సంభాషణను నిఘా వర్గాలు వినడంతో ఈ విషయం బట్టబయలైంది. ఇటీవల కథువు వద్ద సంచరించిన ఇద్దరు సాయుధ ఉగ్రవాదులు పఠాన్ కోట్‌లోకి చొరబడి నక్కే అవకాశాలను కొట్టిపారేయలేమని అధికారులు పేర్కొంటున్నారు.

ఇప్పటికే పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ పంజాబ్‌లోని గ్యాంగ్‌స్టర్లు, అతి వాదులు, ఉగ్రవాదులతో స్థానికంగా జరిగే స్వాతంత్ర్య వేడుకలు, అమర్‌నాథ్ యాత్రకు ఆటంకం కలిగించేలా పథకాన్ని రచిస్తున్నట్లు భద్రతా వర్గాలు చెబుతున్నాయి. ఇటీవల పరిణామాలను చూస్తే కథువా, దోడా, ఉధంపుర్, రాజౌరీ, పూంఛ్ జిల్లాల్లో ఉగ్ర కదలికలున్నట్లు చెబుతున్నాయి. జమ్మూలోని దోడా జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో భద్రతా దళాలు ఒక ఉగ్రవాదిని మట్టుబెట్టాయి. అత్యాధునిక ఎం4 రైఫిల్‌ను స్వాధీనం చేసుకొన్నాయి. ఇక్కడి అక్రా అడవి ప్రాంతంలోని నదీ పరివాహక ప్రాంతంలో ఉగ్రవాదులు, భద్రతా దళాలకు మధ్య ఎన్‌కౌంటర్ మొదలైంది.



అన్న క్యాంటీన్లు కోసం రూ.కోటి విరాళాన్ని పురపాలకశాఖా మంత్రికి అందిస్తున్న నారా భువనేశ్వరి

# నేటినుంచి అన్న క్యాంటీన్లు

>> కక్కడ కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామన్నారు. అన్న క్యాంటీన్లకు విరివిగా దాతలు విరాళాలు ఇవ్వాలంటే, అవి వారికి స్ఫూర్తి కలిగించే రీతిలో క్యాంటీన్లు నిర్వహణ ఉండాలన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో నిత్యాన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. దీనికి రూ.1000 కోట్లుతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసారన్నారు. అదే రీతిలో అన్న క్యాంటీన్లు భారీ నిధిని ప్రజల విరాళాలతో ఏర్పాటు చేయాలన్నారు. పట్టణ ప్రాంత పేదల ఆకలి ఇబ్బందులు తీర్చేందుకు ముందుగా 100 క్యాంటీన్లు ప్రారంభించాలన్నారు.

# స్వాతంత్ర్య వేడుకలకు రెడీ

>> డ్రస్ రిహార్సల్స్‌ను ఉన్నతాధికారులు పరిశీలించారు. ఇందిరా గాంధీ క్రీడా మైదానాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. వర్షం కారణంగా వాతావరణ పరిస్థితులను సమర్ధవంతంగా ఎదుర్కోనే విధంగా యంత్రాంగం ఏర్పాట్లును పూర్తి చేసింది. కచ్చితంగా ఉదయం 9గంటలకు ఈ ఉత్సవాలు ఆరంభమయ్యే విధంగా ఏర్పాట్లు చేసారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉదయం జాతీయ పతాకాన్ని సిఎం చంద్రబాబునాయుడు ఆవిష్కరించనున్నారు. అనంతరం సాయుధ దళాలనుంచి గౌరవ వందనం స్వీకరిస్తారు. తరువాత రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు సందేశాన్నిస్తారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ముందస్తు సన్నాహక చర్యలను ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో ప్రభుత్వ సంక్షేమాభివృద్ధి పథకాలకు సంబంధించి శకటాల ప్రదర్శన ఉంటుంది. వివిధ పోలీసు దళాలకు జ్ఞాపికలను అందచేస్తారు.

ప్రస్తుతం ఇందిరాగాంధీ స్టేడియంలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జరిగే కార్యక్రమాలకు సంబంధించి రిహార్సల్స్ పూర్తి చేసారు. వీవీఐపీలకు, ప్రజాప్రతినిధులకు, ప్రజలకు గ్యాలరీలు ఏర్పాటు చేసారు. మంగళవారం ఇండిపెండెంట్స్ డే వేడుకల్లో ఎన్‌సీసీ, ఏపీఎస్పీ, బెటాలియన్లు ట్రైబల్ వెల్ఫేర్ కంటెంజెంట్స్ కవాతు చేస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కాకినాడలో జరిగే స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొంటారు. అసెంబ్లీ ఆవరణలో శాసనసభ ఎదుట స్పీకరు అయ్యన్న పాత్రుడు, శాసనమండలి ఎదుట మండలి చైర్మన్ మోషేన్‌రాజు జెండాను ఎగురవేస్తారు.

# పోస్టులు

>> యాక్ట్‌ను రద్దు చేసామన్నారు. 16,347 పోస్టులతో డీఎస్సీ నిర్వహణకు ముందుడుగు వేసామన్నారు. దేశంలోని మొదటిసారి నైపుణ్య గణనకు శ్రీకారం చుట్టాం, ప్రజలకు ఉచిత ఇసుకను అందిస్తున్నాం, ఇప్పటికే 60 రోజుల పాలన పూర్తయ్యింది.

రాష్ట్రం అన్ని రకాల సమస్యలు, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నందున, వాటి పరిష్కారంపై ఎక్కువ దృష్టి పెట్టామన్నారు. పార్టీ కోసం త్యాగాలు చేసిన వారందరిని ఆదుకునేందుకు నిర్దిష్టమైన ప్రణాళిక ముందుకెళ్తామని చంద్రబాబు స్పష్టం చేసారు.

# వైసిపిదే విజయం

>> ఒక్క పైసా ఇవ్వడం లేదు. ఇప్పటికే రూ.1600 కోట్లు బకాయిలు ఉన్నాయి. మార్చిలో ఎన్నికల కోడ్ రావడం వల్ల బిల్లులు ఆపాల్సి వచ్చింది. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతోంది. కక్షలు తీర్చుకునే వారిని ప్రోత్సహించేలా చంద్రబాబు తీరు ఉంది. ఈ ఐదేళ్లు వేధింపులకు గురిచేస్తారు. అవన్నీ దీటుగా ఎదుర్కోవాలి అని జగన్ అన్నారు.

# ఐపిఎస్‌లకు మెమోలు



సంజయ్ | ఆంజనేయులు | రఘురామిరెడ్డి | రఘువీరారెడ్డి | జాషువా

>> 16 మంది ఐపిఎస్ అధికారులకు మెమో జారీ అయ్యాయి. వెయిటింగ్‌లో సిఐడి మాజీ చీఫ్ సంజయ్, విజయవాడ మాజీ సిపి కాంతి రాణా టాటా, కొల్లి రఘురామిరెడ్డి, అమ్మిరెడ్డి, విజయరావు, విశాల్ గున్ని, రవిశంకర్ రెడ్డి, రిషాంత్ రెడ్డి రఘువీరా రెడ్డి పరమేశ్వర్ రెడ్డి, జాషువా, కృష్ణ కాంత్ పటేల్, పాలరాజులకు డిజిపి మెమో జారీ చేశారు. ఉదయం 10 నుంచి సాయంత్రం వరకు డిజిపి ఆఫీసులోనే ఉండాలని ఆదేశించారు. విధులు ముగిశాక అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకం చేసి వెళ్లాలని డిజిపి స్పష్టం చేశారు.

# శరవేగంగా 'భద్ర' పునరుద్ధరణ

>> కోవడానికి వీలుగా అక్కడ పారే నీటిలో కింద ఎటువంటి ఆధారం లేకుండా పనులు పూర్తి చేయాల్సిన అవసరం ఉన్నందున, ఈ పనులు చేయటానికి జిందాల్ కంపెనీ వారిని ఆశ్రయించగా వారి వద్ద నుంచి రెండు క్రేన్లను పంపుటకు ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. ఈ క్రేన్ల ద్వారా కిందకు దిగి, వెల్డింగ్ పనులు పూర్తి చేసేవిధంగా చూస్తున్నామని, భారతదేశంలోని మన ఇంజినీర్లు సాహసోపేతమైన చర్యని చేపడుతున్నారని, ఇది తుంగభద్ర బోర్డు, అధికారులు నిర్ణయమన్నారు. ఒకవైపు 30 వేల క్యూసెక్కుల నీరు పారుతున్న తరుణంలో ఎటువంటి ఆధారంగా లేకుండా నీటిపై పనులు పూర్తి చేయడం జరుగుతుందని, ఈ రోజు సాయంత్రం గేట్లు, క్రేన్లు అందుబాటులో వచ్చే అవకాశం ఉందన్నారు.

బుధవారం ఉదయం అధికారులు పూజలు చేసి పనులు ప్రారంభించి ఈ కార్యక్రమాలన్నింటికీకూడా శ్రీకారం చుట్టడం జరి గిందని తెలిపారు. ఈ పనులన్నీ తప్పకుండా ఫలితాన్ని ఇస్తుందని, తద్వారా మన ప్రాంతాన్ని నీటి కొరత రాకుండాచూసుకోవడానికి అవకాశం ఉంటుం దని, ఎప్పటికప్పుడు అక్కడ జరుగుతున్నటువంటి డెవలప్‌మెంట్ మీతో పంచుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

# టిడిపిలో చేరిక

>> ఏర్పాటు చేసి అందులో సమస్యలు ఉంటే పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్పొరేటర్లందరూ సమన్వయంతో ఉండి నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. అందరూ ఐక్యమత్యంగా పార్టీలకు అతీతంగా కృషి చేసి నగరాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్ నిలపాలన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ శాశ్వత మంచినీటి పథకం, డ్రైన్లు వంటి పనులు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ అభివృద్ధి పథంలో నడిపిస్తారన్న ఆకాంక్షతోనే తామంతా టిడిపిలో చేరినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే వైఎస్సార్సీ కార్పొరేటర్లు టిడిపిలో చేరేందుకు పెద్ద ఎత్తున ఆసక్తి చూపుతున్నారని ఆమె పేర్కొన్నారు. కార్పొరేటర్లు తెలుగుదేశం కండువా కప్పుకున్న వారిలో డిప్యూటీ మేయర్ వేమూరి బుజ్జి, కార్పొరేటర్లు శాండిలియా, పెద్దిరెడ్డి నియంత, వేమూరి భవాని, కమలమ్మ, అంబటి ప్రసాద్, కండే స్వాతి, ధనలక్ష్మీ, శేషయ్య, పలువురు కార్పొరేటర్లు ఉన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు, మండవ మురళీకృష్ణ, జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, మాజీ ఏఎంసీ చైర్మన్ సింగరాజు రాంబాబు, తెలుగుదేశం నాయకులు షేక్ బాబి, పెద్దిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, వేమూరి మాల్యాద్రి, పలువురు దేశం నాయకులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 15-08-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్ష ఋతువు, శుక్లపక్షం,
దశమి ఉ.10.27,
జ్యేష్ఠ మ.12.52,
వర్జ్యం రా.8.49-10.24,
దు.ఉ.10.13-11.04, 2) మ.3.18-4.09
శుభసమయం : ఉ.7.40-8.30,
సా.4.30-5.15
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** తండ్రి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు.

**వృషభం :** పనులలో ఆటంకాలు ఎదురైన చికాకులు పెడతాయి. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

**మిథునం:** దూరప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుకుంది. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**కర్కాటకం:** ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు.

**సింహం:** అసంపూర్తిగా మిగిలిన పనులన్నింటిని పూర్తి చేస్తారు. సంఘంలో గౌరవ ప్రతిష్ఠలు పెరుగుతాయి.

**కన్య :** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుండును. విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**తుల :** శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. మిత్రులతో అకారణంగా విరోధాలు ఏర్పడతాయి.

**వృశ్చికం:** దీర్ఘకాలిక సమస్యలు వచ్చి మీద పడతాయి. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**ధనుస్సు:** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి కొంత అనుకూలంగా వుండును. శుభవార్తలు.

**మకరం:** చేపట్టిన పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. సోదరుల కలయిక.

**కుంభం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించు కొంటారు.

**మీనం :** సోదరులను కలిసి కష్ట సుఖాలను పంచుకొంటారు. పనులు నిదానంగా సాగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


THE GOVERNMENT OF BODOLAND
Results of 14/08/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:7
1st Prize Rs.100000/- 967558
2nd Prize Rs.7000/- 15535
3rd Prize Rs.3500/-
05141 06961 14835 25731 31184
62197 70222 80431 91176 93777
4th Prize Rs.200/-
1497 2464 4955 5698 6575
6620 7328 8096 8471 9923
5th Prize Rs.100/-
0659 1172 2686 3400 3548
5241 5909 6583 6705 9212
6th Prize Rs.50/-
0010 1268 3057 4838 6679 8194
0125 1411 3237 4840 6702 8225
0127 1504 3300 5144 6778 8262
0133 1622 3322 5154 6813 8374
0190 1777 3346 5175 6892 8634
0353 1841 3476 5399 7233 8741
0713 1901 3698 5413 7257 8819
0714 1908 3739 5417 7378 8951
0771 1918 3987 5532 7419 8959
0810 1949 4213 5604 7430 9003
0865 2016 4225 5727 7465 9377
0902 2128 4342 5808 7485 9455
0951 2189 4350 6100 7550 9530
0992 2332 4362 6153 7551 9837
1085 2352 4486 6350 7770 9987
1089 2554 4499 6403 7848
1092 2744 4737 6640 7911

SINGAM SERIES Dr No:7
1st Prize Rs.100000/- 514612
2nd Prize Rs.7000/- 32514
3rd Prize Rs.3500/-
08993 15114 21991 26294 44948
49345 53109 54461 55063 67522
4th Prize Rs.200/-
0771 2136 2851 4221 5702
6076 7079 7657 8626 9608
5th Prize Rs.100/-
0319 0392 2048 3924 4478
5210 6051 7704 7879 9411
6th Prize Rs.50/-
0020 2054 3950 5739 7614 8809
0065 2301 3984 5854 7630 8855
0185 2357 4006 6008 7647 8976
0271 2375 4050 6030 7651 9071
0422 2392 4240 6094 7708 9130
0545 2734 4343 6097 7714 9169
0593 2974 4358 6141 7725 9175
0751 3153 4631 6228 7958 9177
1009 3188 4732 6507 8039 9385
1028 3209 4768 6579 8138 9409
1078 3210 4831 6591 8268 9565
1201 3217 4867 6944 8284 9700
1238 3253 5082 6971 8321 9718
1547 3321 5122 7044 8334 9767
1734 3512 5132 7136 8518 9850
1829 3564 5710 7196 8527
1944 3918 5730 7526 8548

KUIL SERIES Dr No:7
1st Prize Rs.100000/- 942205
2nd Prize Rs.7000/- 96195
3rd Prize Rs.3500/-
09474 20211 23717 26884 37797
44056 54864 55123 79974 97219
4th Prize Rs.200/-
0260 0662 3806 5576 6004
7374 7823 7922 8709 8781
5th Prize Rs.100/-
0698 1851 2064 2771 5624
5797 6453 6804 7504 8358
6th Prize Rs.50/-
0051 1733 3266 4523 6417 8260
0224 1827 3301 4642 6427 8320
0259 1840 3304 4907 6622 8344
0296 1945 3508 4912 6780 8357
0442 1967 3721 4950 6823 8530
0794 2011 3726 4977 6835 8586
0854 2406 3917 5133 6867 8652
1015 2425 4013 5150 7023 8742
1125 2480 4045 5297 7047 8786
1217 2574 4202 5359 7461 8881
1301 2624 4216 5605 7483 8896
1305 2718 4276 5721 7573 8997
1349 3056 4303 5859 7654 9062
1406 3068 4314 5965 7827 9103
1660 3138 4411 6152 8019 9780
1680 3176 4443 6247 8143
1688 3239 4501 6343 8248

ROSA SERIES Dr No:7
1st Prize Rs.100000/- 843440
2nd Prize Rs.7000/- 85439
3rd Prize Rs.3500/-
00218 08368 25197 43312 44617
53307 55056 63790 77099 86496
4th Prize Rs.200/-
0678 2254 2503 3247 4093
4768 6424 6627 8632 9676
5th Prize Rs.100/-
1530 3416 3605 4563 6822
7982 7998 8855 8860 9642
6th Prize Rs.50/-
0104 1818 4029 5682 7265 8623
0325 2142 4124 5727 7274 8653
0446 2300 4183 5730 7378 8670
0577 2459 4196 5759 7413 8912
0581 2531 4387 5861 7521 9129
0723 2597 4503 5867 7923 9153
0786 2730 4574 6023 7951 9161
0824 2745 4690 6039 7983 9404
0897 2748 4715 6227 7992 9551
0934 2762 4819 6433 8025 9561
1086 3115 4897 6568 8106 9698
1236 3461 4940 6859 8354 9773
1313 3499 4980 6910 8366 9899
1335 3504 5372 6936 8372 9909
1495 3647 5375 6963 8474 9918
1502 3658 5620 7180 8493
1533 3866 5674 7240 8572

DEAR SERIES Dr No:7
1st Prize Rs.100000/- 615525
2nd Prize Rs.7000/- 50780
3rd Prize Rs.3500/-
12276 16700 21677 23760 35252
54579 63601 75752 89874 94305
4th Prize Rs.200/-
1446 3076 3369 5372 5509
6151 7230 7288 8290 9370
5th Prize Rs.100/-
0706 2132 2777 3132 3994
4148 4331 4510 8460 8981
6th Prize Rs.50/-
0006 1716 3067 5347 6995 8698
0203 1769 3242 5451 7253 8849
0243 1810 3338 5833 7322 8857
0278 1899 3442 5858 7371 8879
0476 1906 3689 5927 7539 9046
0599 1907 3758 5970 7604 9083
0610 1909 3896 6121 7739 9085
0665 1918 3928 6286 7968 9144
0693 1966 4060 6343 8004 9176
0735 2034 4068 6474 8064 9222
0894 2069 4203 6629 8090 9471
0992 2230 4348 6644 8241 9657
1381 2291 4424 6655 8390 9746
1445 2388 4871 6758 8429 9802
1537 2519 4927 6780 8545 9930
1611 2521 5007 6968 8599
1622 2717 5222 6970 8623

THANGAM SERIES Dr No:7
1st Prize Rs.100000/- 758288
2nd Prize Rs.7000/- 77154
3rd Prize Rs.3500/-
17886 26397 40783 48736 51070
54106 88701 88824 90463 95232
4th Prize Rs.200/-
1490 1592 2048 3380 4454
5616 5751 7250 7405 9914
5th Prize Rs.100/-
0681 1224 1924 1949 2375
4173 6573 7732 9503 9942
6th Prize Rs.50/-
0050 1629 3687 5571 6678 7935
0136 2137 4165 5590 6799 7967
0327 2299 4203 5598 6959 8098
0515 2356 4228 5635 7016 8125
0600 2567 4247 5639 7037 8289
0797 2716 4433 5735 7232 8328
0800 2849 4465 5870 7261 8349
0832 2883 4483 5962 7302 8549
0887 2911 4491 5991 7321 8890
0931 2955 4699 6198 7400 9141
0955 3012 4821 6216 7455 9330
0956 3093 5003 6282 7478 9368
1086 3138 5356 6296 7511 9594
1177 3216 5377 6381 7535 9772
1211 3402 5387 6395 7568 9879
1230 3504 5395 6418 7622
1552 3611 5433 6427 7894


THE GOVERNMENT OF BODOLAND
Results of 14/08/2024
M.R.P. ₹.2/-


NALLANERAM SERIES Dr No:7
1st Prize Rs.100000/- 375132
2nd Prize Rs.7000/- 38268
3rd Prize Rs.3500/-
01986 02310 20447 29777 30213
35435 44479 54832 60024 61023
4th Prize Rs.200/-
2377 2585 2621 3430 3454
3815 4834 6007 9605 9654
5th Prize Rs.100/-
1227 1358 1359 1388 1894
2609 2731 3969 6684 9990
6th Prize Rs.50/-
0048 0936 2894 4205 6441 8052
0050 1009 2950 4515 6749 8178
0092 1060 3059 4651 6811 8182
0216 1079 3074 4875 6969 8610
0243 1094 3083 4931 7047 8639
0348 1252 3132 5112 7139 8750
0382 1742 3163 5130 7308 9077
0396 1796 3405 5203 7397 9202
0516 1968 3413 5265 7462 9352
0613 2150 3439 5278 7477 9449
0615 2262 3493 5434 7547 9621
0644 2390 3506 5470 7572 9700
0652 2497 3549 5580 7721 9781
0747 2600 3687 5585 7821 9915
0819 2749 3783 5631 7898 9992
0873 2804 3970 5838 7973
0915 2856 3985 6369 8046

KUMARAN SERIES Dr No:7
1st Prize Rs.100000/- 764481
2nd Prize Rs.7000/- 02573
3rd Prize Rs.3500/-
01353 11628 12669 14468 62483
63959 72100 72359 85014 97450
4th Prize Rs.200/-
0093 0777 1772 2592 2634
4066 6465 7132 9398 9888
5th Prize Rs.100/-
0352 0449 0496 0997 1890
2251 2465 3185 6247 7573
6th Prize Rs.50/-
0091 1823 3618 5469 7544 8989
0178 2254 3817 5608 7546 9137
0196 2394 4014 5730 7583 9359
0397 2522 4193 5980 7644 9412
0503 2630 4317 6177 7722 9420
0532 2756 4349 6198 7723 9474
0628 2781 4397 6211 7743 9550
0641 2833 4435 6289 7814 9605
0654 2945 4524 6331 7859 9642
0659 2987 4624 6334 8109 9766
0880 3002 4724 6339 8255 9836
0909 3160 4809 6539 8332 9898
1150 3349 4939 6633 8509 9989
1326 3369 5086 6649 8523 9991
1545 3422 5159 6954 8614 9994
1588 3436 5231 7461 8617
1597 3558 5337 7508 8793

VISHNU SERIES Dr No:7
1st Prize Rs.100000/- 843878
2nd Prize Rs.7000/- 42694
3rd Prize Rs.3500/-
18558 20700 27927 29381 33616
58226 61652 63430 77494 92485
4th Prize Rs.200/-
0930 3791 4309 4959 5570
5703 7896 8120 8673 9372
5th Prize Rs.100/-
1041 3995 4646 5369 5739
6006 7029 8682 8756 9228
6th Prize Rs.50/-
0058 1662 3570 5136 7117 8642
0071 1666 3647 5225 7439 8771
0180 1722 3676 5657 7476 8816
0234 1783 3782 5717 7497 8938
0345 1804 3802 5836 7558 9115
0407 1928 3905 6234 7830 9123
0697 1961 4056 6238 7849 9419
0827 2095 4166 6262 7887 9499
0841 2327 4422 6364 7918 9631
1121 2426 4444 6371 7971 9670
1212 2466 4496 6460 8015 9687
1300 2942 4732 6495 8058 9712
1352 3154 4852 6581 8067 9801
1368 3266 4882 6732 8126 9953
1475 3313 4886 6894 8142 9954
1527 3445 4962 6952 8423
1559 3480 5029 6962 8486

SWARNALAXMI SERIES Dr No:7
1st Prize Rs.100000/- 386140
2nd Prize Rs.7000/- 97810
3rd Prize Rs.3500/-
18383 18919 29499 31856 42629
53583 64716 75529 86512 97623
4th Prize Rs.200/-
0167 0421 1238 1718 2185
2440 8198 8504 9214 9651
5th Prize Rs.100/-
1642 1917 2437 2877 2903
4832 5803 6399 7324 8534
6th Prize Rs.50/-
0058 1580 3215 4519 6477 8011
0197 1651 3330 5011 6727 8223
0211 1663 3337 5013 6850 8389
0262 1685 3370 5022 6954 8459
0372 1878 3486 5158 7104 8611
0832 2110 3495 5284 7167 8787
0854 2358 3719 5325 7262 8831
0914 2394 3736 5759 7297 9060
0988 2517 3863 5826 7307 9185
1041 2597 3891 5931 7327 9228
1129 2617 3931 6045 7381 9831
1152 2704 4058 6134 7416 9840
1240 2835 4252 6202 7492 9935
1265 2849 4295 6255 7850 9942
1397 3064 4327 6380 7900 9989
1424 3149 4355 6387 7934
1554 3169 4473 6430 7944

LION SERIES Dr No:7
1st Prize Rs.100000/- 241753
2nd Prize Rs.7000/- 74733
3rd Prize Rs.3500/-
17789 28587 39405 41421 52303
52845 63122 74237 85576 96554
4th Prize Rs.200/-
1157 1622 2025 3684 4052
4500 6164 7105 7355 9253
5th Prize Rs.100/-
2915 3269 4986 5962 6457
6963 8175 8243 8961 9835
6th Prize Rs.50/-
0069 1827 3077 4803 6801 8858
0090 2020 3078 4866 6812 8888
0167 2172 3083 5033 6891 8989
0180 2188 3107 5105 6920 9025
0191 2253 3150 5185 7048 9221
0393 2269 3187 5286 7313 9264
0414 2356 3318 5561 7369 9285
0561 2423 3472 5679 7450 9300
0620 2452 3484 5691 7498 9657
0763 2512 3633 5702 7510 9660
0945 2778 3652 5722 7674 9748
1095 2867 3792 5823 7726 9767
1199 2872 4213 5912 8287 9804
1265 2908 4289 6127 8482 9819
1426 2959 4292 6132 8603 9867
1444 2985 4301 6547 8644
1509 3027 4668 6655 8811

ABBLE SERIES Dr No:7
1st Prize Rs.100000/- 429839
2nd Prize Rs.7000/- 12998
3rd Prize Rs.3500/-
02377 12650 13086 14130 34154
59494 70976 77959 88339 96166
4th Prize Rs.200/-
0710 1222 2837 5159 5893
5997 8825 8874 9282 9798
5th Prize Rs.100/-
1986 3253 5366 6256 6785
6901 7351 8033 8739 9201
6th Prize Rs.50/-
0232 1858 3033 5569 6938 8518
0381 1873 3082 5594 6969 8625
0555 1971 3087 5724 6997 8673
0586 2006 3257 5821 6999 8999
0734 2096 3347 5845 7109 9143
0847 2218 3394 5872 7135 9265
0850 2236 3495 6036 7192 9479
0994 2406 3773 6254 7200 9621
1081 2488 3918 6354 7239 9682
1243 2502 4070 6402 7418 9685
1281 2532 4529 6436 7559 9692
1295 2642 4584 6501 7588 9860
1410 2794 4680 6502 7736 9912
1486 2802 4748 6661 8290 9947
1756 2932 4855 6668 8338 9967
1784 2942 5361 6836 8375
1856 2964 5500 6925 8385

15-8Pg3exHMNWJQEV.qxd:15-8Pg3exHMNWJQEV.qxd 01/01/01 9:35 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ f: fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

15-8-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 197 పేజీలు: 12 వెల: 6.50

## డాక్టర్ హత్య కేసుపై దర్యాప్తు ముమ్మరం

## వయనాడ్ బాధితులకు రూ. 6వేల అద్దె సాయం

కొత్త సంస్కరణలతో

# కొంగ్రొత్త భారతం

శరవేగంతో సమ్మిళిత అభివృద్ధి వైపు..



బుధవారం సాయంత్రం జాతినుద్దేశించి ప్రసంగిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

## స్వాతంత్ర్యదినోత్సవ ప్రసంగంలో రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** అభివృద్ధిలో శరవేగంగా దూసుకువెళుతున్న భారత్ కొత్తసంస్కరణలతో నవీనశకానికి పునాదులు వేసుకుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. పారిశ్రామిక అభివృద్ధి తోనే ఉపాధిరంగం మరింత మెరుగవుతుందన్న లక్ష్యంతో కృత్రిమ మేధ, సెమికండక్టర్స్ వంటి అనేక కొత్తరంగాలనుప్రోత్సహిస్తున్న ప్రభుత్వం మౌలికవసరుల అభివృద్ధికి కూడా అత్యంతప్రాధా న్యత ఇవ్వడంవల్లనే అభివృద్ధిచెందిన దేశంగా రూపాంతరం చెందేందుకు శరవేగంగా అడుగులు వేస్తోందన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు ఆమె శుభాకాంక్షలు తెలిపి తన సందేశం ఇచ్చారు.
ఆర్థికరంగాన్ని మరింత బలోపేతంచేయడం, పెట్టుబడులకు ఆకర్షణీయ గమ్యస్థానంగా భారత్‌ను తీర్చిదిద్దడం వంటి అంశాలు భారత్‌ను మరింతగా అభివృద్ధివైపు నడిపిస్తాయన్నారు. సమ్మిళిత కృషి సాధనతో ధృఢమైన లక్ష్యాలను సాధించేందుకు భారత్ వడివడిగా అడుగులువేస్తోందని ప్రపంచం లోనే ఐదో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా భారత్ నిలుస్తోందన్నారు. న్యాయం సమానత్వం, స్వేచ్ఛ సౌభ్రాతృత్వంఅంశాల ఆధా >>2

## విజయవాడ స్టేడియం

# స్వాతంత్ర్య వేడుకలకు రెడీ

### పతాకావిష్కరణ చేయనున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో భారత స్వాతంత్ర్య దినోత్సవవేడుకలను గురువారం ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందుకు అనుగుణంగా రాజధాని నగరం విజయవాడ(అమరావతి) నడిబొడ్డునున్న ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంను సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దారు. రాష్ట్ర స్థాయి స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఫుల్ >>2



స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా రంగురంగుల విద్యుత్ దీపాలతో సచివాలయ భవనాలను అలంకరించిన దృశ్యం



78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు
-డా. గిరీష్ కుమార్ సంఘీ
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

## ఆత్మాహుతి దాడికి కుట్ర! 2లో

ఢిల్లీలో హై అలర్ట్

ప్రతిభ ఆధారంగానే

# నామినేటెడ్ పోస్టులు

-సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని సచివాలయాల్లో ఇసుక బుక్ చేసుకునే అవకాశం కల్పిస్తామని సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. ఆన్‌లైన్‌తో పాటు ఈ సదుపాయాన్ని త్వరలో అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. అభివృద్ధి అజెండగా అధికారాన్ని కొనసాగించుకుంటూ రాష్ట్రాన్ని దేశంలోనే అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలబెట్టుకోవచ్చునని సూచించారు. మళ్లీ గెలవాలంటే నిత్యం ప్రజల్లో ఉండాల్సిందేనని తెల్చి చెప్పారు.
గ్రామ స్థాయి కార్యకర్తలతో బుధవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. హర్ ఘర్ తిరంగాల్లో భాగంగా ఇంటింటా జాతీయ జెండా ఎగరాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. 2019లో 151 సీట్లు గెలిచిన వాళ్లు 11 సీట్లుకు పరిమితమయ్యారంటే ఏ విధంగా పరిపాలించారో అర్థం చేసుకోవచ్చు, అందుకే అంతా 1995 మోడల్ పరిపాలన గుర్తు చేసుకోవాలన్నారు. ప్రతిభ ఆధారంగానే నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తామన్నారు. ఇప్పటికే ఆ ప్రక్రియ కొనసాగుతోంది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం అన్న క్యాంటీన్లు ప్రారంభించబోతున్నాం, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ల్యాండ్ టైటిలింగ్ >>2



# నేటినుంచి అన్న క్యాంటీన్లు

## తొలిదశలో 100 ప్రారంభం

### కోటి రూపాయల విరాళం ఇచ్చిన నారా భువనేశ్వరి

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అన్న క్యాంటీన్లు నేటి నుంచి పునః ప్రారంభమవుతున్నాయి. మొదటి దశలో 100 క్యాంటీన్లను ప్రారంభిస్తారు. తదుపరి దశలో మరో 100కిపైగా క్యాంటీన్లు ప్రారంభిస్తారు. రూ.5లకే అల్పాహారం, భోజనం ఇక్కడ అందిస్తారు. ఈ క్యాంటీన్లు లాంఛనంగా గుడివాడలో గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభిస్తారు. ఈ క్యాంటీన్ల నిర్వహణ కోసం సిఎం చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి రూ.కోటి విరాళాన్ని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ తరపున అందజేసారు. ఇందుకు సంబంధించి చెక్కును పురపాలక శాఖామంత్రి నారాయణకు ఆమె అందజేసారు. పేదల కడుపు నింపేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న అన్న క్యాంటీన్లు ఎంతో గొప్ప కార్యక్రమం అన్నారు. పేదవాడికి కూడు, గూడు, గుడ్డ అనేది ఎన్టీఆర్ నినాదమన్నారు. ఆయన స్ఫూర్తితోనే పేదల కడుపు నింపే కార్యక్రమానికి తాను ఈ విరాళం అందించామన్నారు.
ఎదల సంక్షేమానికి పలు కార్యక్రమాలను అమలు చేస్తున్న ప్రభుత్వానికి భువనేశ్వరి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో అన్నా క్యాంటీన్లను స్వయం సమృద్ధితో నిర్వహించే దిశలో కార్యచరణ చేపట్టామన్నారు. సిఎం నారా చంద్రబాబునాయుడు ఎక్స్‌వేదికగా రాష్ట్రంలో గురువారం నుంచి 100 వరకు అన్నా క్యాంటీన్లను ప్రారంభిస్తున్నామన్నామన్నారు.. అన్న క్యాంటీన్లు నిర్వహణకు దాతల నుంచి విరాళాలు సేకరించేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. అన్నా క్యాంటీన్లు ప్రారంభం, నిర్వాహణ ఏర్పాట్లుపై ఎక్కడి >>2

# పర్యాటకానికి పెద్దపీట

### గత ప్రభుత్వహయాంలో అడుగంటిన అభివృద్ధి

### ఒప్పందాల అమలులో గత ప్రభుత్వం విఫలం

### రాష్ట్రంలో ఎకో, టెంపుల్, బీచ్ టూరిజం అభివృద్ధికి అవకాశాలు పుష్కలం

### త్వరలో కొత్త టూరిజం పాలసీ: సమీక్షలో సిఎం చంద్రబాబు



**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** టెర్రరిజం, నిర్లక్ష్య వైఖరి కారణంగా 2019-24 మధ్య నాటి పాలకులు అనుసరించినే రాష్ట్రంలో పర్యాటకరంగం పూర్తిగా దెబ్బతిన్నదని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయడు అన్నారు. కరోనా కంటే కూడా నాటి ప్రభుత్వ అసమర్థత వల్లనే టూరిజం రంగానికి ఎక్కువ నష్టం జరిగిందని ముఖ్యమంత్రి అన్నారు. గత ప్రభుత్వ వైఖరి కారణంగా తెలుగుదేశం హయాంలో ఒప్పందం చేసుకున్న సంస్థలు గత 5 ఏళ్లలో వెనక్కి పోయాయని అన్నారు. టూరిజంలో ఆశించిన స్థాయిలో కొత్తగా పెట్టుబడులు రాలేదని సీఎం అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధిపై మంత్రి కందుల దుర్గేష్, అధికారులతో సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ నాడు కాంపౌండ్ యాన్యువల్ గ్రోత్ రేట్ 20.6 శాతం వృద్ధి ఉంటే 2019-24 మధ్య 3.3 శాతానికి పడిపోయిందని అన్నారు. నాటి తెలుగుదేశం హయాంలో టూరిజం శాఖపై రూ.880 కోట్లు ఖర్చు చేయగా గత ప్రభుత్వం కేవలం రూ.213 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని అన్నారు. నాడు పెట్టుబడుల కోసం 190 సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుని రూ.1,939 కోట్ల పెట్టుబడులు సాధించామన్నారు. దీని ద్వారా 10,573 మందికి ఉద్యోగాలు వచ్చాయని గుర్తు చేశారు. గత ప్రభుత్వం 117 ఒప్పందాలు చేసుకుంటే కేవలం 3 ప్రాజెక్టులు మాత్రమే కార్యరూపం దాల్చాయన్నారు.
నాడు టూరిజాన్ని ప్రమోట్ చేయడం కోసం 105 ఈవెంట్స్ చేపడితే గత ప్రభుత్వం కేవలం 44 ఈవెంట్స్‌ను మాత్రమే నిర్వహించిందని అన్నారు. రాష్ట్రంలో ఎకో, టెంపుల్, బీచ్ టూరిజం అభివృద్ధికి పుష్కలమైన అవకాశాలు ఉన్నాయని నాడు ఒప్పందం చేసుకున్న ప్రాజెక్టులను మళ్లీ పట్టాలు ఎక్కించడంతో పాటు పెట్టుబడుదారులతో మాట్లాడి కొత్త ప్రాజెక్టులు తీసుకురావలని సిఎం అధికారులకు సూచించారు. టెంపుల్ టూరిజంకు రాష్ట్రంలో విస్తృత అవకాశాలు ఉన్నాయన్న సిఎం ఎకో టూరిజం అభివృద్ధికి అటవీ శాఖతో కలిసి పని చేయాలని అన్నారు. శ్రీశైలంలో టెంపుల్, వాటర్, అటవీటూరిజం డెవలప్‌చేయాలని సూచించారు. మన సంస్కృతి సాంప్రదాయాలు, >>2



బుధవారం ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్జన్ సమక్షంలో టిడిపిలో చేరిన మేయర్, కార్పొరేటర్లు

### ఒంగోలులో వైఎస్సార్సీకి బిగ్ షాక్

### నగర మేయర్ సహా 12మంది కార్పొరేటర్లు

# టిడిపిలో చేరిక

### ఒంగోలు కార్పొరేషన్ తెలుగుదేశం వశం

**ఒంగోలు, ఆగస్టు 14, ప్రభాతవార్త:** ప్రకాశం జిల్లా ఒంగోలులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాతతో పాటు 12 మంది కార్పొరేటర్లు ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. బుధవారం ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్జన్ స్వగ్రామం అయిన నాయుడుపాలెంలో దామచర్ల జనార్ధన్ సమక్షంలో టిడిపిలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలను కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు. ఇటీవలే కొంత మంది కార్పొరేటర్లు టిడిపిలో చేరగా తాజాగా మరో 12 మందితో సైకిల్ ఎక్కడంతో ఒంగోలు కార్పొరేషన్ టిడిపి వశమైంది. సార్వత్రిక ఎన్నికలకు ముందు జరిగిన ఒంగోలు కార్పొరేషన్ ఎన్నికల్లో వైఎస్సార్సీ ఘన విజయం సాధించింది. కాగా మొన్నటి ఎన్నికల్లో రాష్ట్రంలో కూటమి అధికారంలోకి రావడం, ఒంగోలు ఎమ్మెల్యేగా టిడిపి అభ్యర్థి దామచర్ల జనార్ధన్ గెలుపొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్ వేమూరి బుజ్జి, కార్పొరేటర్లు అందరూ పార్టీలో వచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు. వారందరిని సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.
తనను మంచి మెజార్టీతో గెలిపించినందుకు వారికి ఎల్లవేళలా రుణపడి ఉంటానని అన్నారు. నగర ప్రజలకు నీటి ఎద్దడి, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అభివృద్ధి కోసం అందరిని కలుపుకుని పోయి నగరాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. కార్పొరేటర్లందరూ తెలుగుదేశంలో చేరడంతో పనులు త్వరితగతిన పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధికి ఆటంకం ఉందన్నారు. ప్రతి మూడు నెలలకు ఒక సారి నగర అభివృద్ధిపై సమావేశాలు >>2

హర్ ఘర్ తిరంగా..

## దేశభక్తిని నింపే కార్యక్రమం

- సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** పజలందరికీ సిఎం చంద్రబాబు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. మహోజ్వల చరిత గల మన దేశ సమగ్రతను కాపాడటం అందరి కర్తవ్యమన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు వరుసగా మూడో సంవత్సరం హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నట్లు చెప్పారు. ఇంటింటా జాతీయ జెండా అనే ఈ కార్యక్రమం విస్తృత కార్యక్రమంగా మారడం ఆనందకర విషయమని తెలిపారు. తెలుగు వారైన పింగళి వెంకయ్య రూపొందించిన మువ్వన్నెల జెండా ప్రతి ఇంటిపై రెపరెప లాడటం మనకు మరింత ప్రత్యేకం, గర్వకారణ మని కొనియాడారు. ప్రతి ఇల్లు కార్యాలయంపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని కోరారు. జాతీయ జెండాను సోషల్ మీడియా పేజీల్లో ప్రొఫైల్ పిక్‌గా పెట్టుకోవాలన్నారు.

వచ్చే ఎన్నికల్లో

# వైసిపిదే విజయం

### ఎన్నికల హామీలు అమలు చేయని చంద్రబాబు

### నీరుగారుతున్న శాంతిభద్రతలు: జగన్

**విజయవాడ.ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల ముందు ఎన్నో హామీలిచ్చిన సీఎం చంద్రబాబు అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా ప్రజల్ని మోసం చేస్తున్నారని వైఎస్సార్సీ అధ్యక్షుడు జగన్ అన్నారు. ఈ మోసాలే జనాగ్రహానికి దారితీస్తాయని జోస్యం చెప్పారు. వచ్చే ఎన్నికల్లో మనదే విజయం. ఎందుకంటే మనం ఎవరినీ మోసం చేయలేదు. అబద్దాలు చెప్పలేదు అని పేర్కొన్నారు. ఉమ్మడి శాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నేపథ్యంలో మాడుగుల, అనకాపల్లి, చోడవరం నియోజకవర్గాలకు చెందిన జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులతో తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం జగన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు నీరుగారిపోయాయి. గ్రామాల్లో కక్షలు పెంచుతున్నారు. ప్రభుత్వ బడుల్లో టోఫెల్ విధానం తీసేశారు. నేను అధికారంలో ఉండి ఉంటే రైతు భరోసా ఉండేది. పాఠశాలలకు వెళ్తున్న పిల్లల తల్లులకు అమ్మఒడి వచ్చేది. వసతి దీవెన ఇచ్చేవాళ్లం. మత్స్యకార భరోసా, వాహన మిత్ర కూడా ఇచ్చేవాళ్లం. మన ప్రభుత్వ హయాంలో ఆర్థిక సంక్షోభం ఉన్నా సాకులు చూపలేదు.
మాట తప్పకుండా మ్యానిఫెస్టో అమలు చేశాం. కోవిడ్ మహమ్మారి పీడించినా పథకాలు దాటేయాలని ఆలోచించలేదు అని పేర్కొన్నారు. ఎన్డీయేప్రభుత్వం ఆరోగ్యశ్రీ కింద >>2

## పలు ఆస్పత్రుల వద్ద 'జూడా'ల ఆందోళన

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** కోల్‌కతాలో వైద్యురాలిపై హత్యాచార ఘటనను నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్‌లోని పలు ఆసుపత్రుల్లో ఒపి సేవలను జూనియర్ డాక్టర్లు నిలిపివేశారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని ప్లకార్డులను ప్రదర్శించారు. మంగళగిరి ఎయిమ్స్‌లో జూనియర్ వైద్యులు ఆందోళన చేపట్టారు. బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలని ఒపి సేవలను బహిష్కరించారు. విజయవాడలో సిద్ధార్థ మెడికల్ కళాశాల వైద్య విద్యార్థులు, జూనియర్ డాక్టర్లు నిరసన ర్యాలీ నిర్వహించారు. విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణం నుంచి రామవరప్పాడు కూడలి మీదుగా ఈఎస్ఐ ఆసుపత్రి వరకు ఇది కొనసాగింది. ఈసందర్భంగా జూనియర్ డాక్టర్లు మాట్లాడుతూ తమన వృత్తి పరంగా కాపాడే రక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలుచేయాలని కోరారు. కోల్‌కతాలో జరిగినఘటనలో నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేదంటే దశల వారీ ఉద్యమం చేస్తామన్నారు.

16 మంది వెయిటింగ్

## ఐపిఎస్‌లకు మెమోలు

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వెయిటింగ్ ఉన్న ఐపిఎస్ అధికారులు రోజూ హెడ్ క్వార్టర్లలో రిపోర్టు చేయాలని డిజిపి ఆదేశించారు. వెయిటింగ్‌లో ఉంటూ అందుబాటులో ఉండని సీనియర్ ఐపిఎస్‌లకు డిజిపి ద్వారకా తిరమలరావు మెమోలు జారీ చేశారు. వెయిటింగ్‌లో ఉండి హెడ్‌క్వార్టర్స్‌లో అందుబాటులో లేనివారికి మెమోలు ఇచ్చారు. ప్రస్తుతం వెయిటింగ్ ఉన్న డిజి ర్యాంకు అధికారులు పీఎస్సార్ ఆంజనేయులు, సునీల్ కుమార్ సహా >>2

# శరవేగంగా 'భద్ర' పునరుద్ధరణ

### మూడు గేట్లు తయారు చేస్తున్నాం: మంత్రి పయ్యావుల కేశవ్



బుధవారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్

**అనంతపురం, ఆగస్టు 14 ప్రభాతవార్త బ్యూరో:** శరవేగంగా తుంగభద్ర డ్యాం గేటు పునరుద్దరణ పనులు జరుగుతున్నాయని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో మంత్రి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. తుంగభద్ర డ్యాం 19 గేటు కొట్టుకొని పోయిన తర్వాత మంగళవారం నుంచి పనులు వేగవంతం చేయడమైందన్నారు. ఈ గేటు ప్రత్యామ్నాయ పనులలో భాగంగా చిన్న చిన్న గేట్లను తయారు చేయడం జరుగుతోందని, ఇందుకు మూడు గేట్లను తయారు చేసేందుకు మూడు కంపెనీలను కోరడమైందని, పనులను శరవేగంగా మూడు కంపెనీలు పూర్తి చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ రోజు సాయంత్రానికి లేదా రేపు ఉదయం కల్లా మొదటి గేటు డెలివరీ చేయబడుతుందని, అయితే అంత లోపల చేయాల్సినటువంటి పనులన్నీ చేపడుతున్నారన్నారు. డ్యాం వద్ద దిగి పని చేసు >>2

వార్త

తొందరపడి నిర్ణయాలకు రావడం అనే వ్యాయామాన్ని మాత్రమే మూర్ఖులు చేస్తుంటారు.

-విలియం కాంటన్

# రైతు బతుకుతో రాజకీయాలొద్దు!

'ఉత్తమ్ ఖేతీ, మధ్యం వ్యాపారి, అధమ్ ఉద్యోగి' అన్నారు వెనుకటికి పెద్దలు. ఏ కుటుంబంలో ముగ్గురు పిల్లలు ఉంటే అందులో తెలివిగల ఉత్తముడైన వాడిని వ్యవసాయంలోకి, మధ్యమంగా ఉన్నవాడిని వ్యాపారంలోకి, అధమంగా ఈ రెండు పనులు చేతకాని వాడిని ఉద్యోగంలోకి పంపాలని పాతకాలంలో పెద్దలు భావించేవారు. అలాగే చేసేవారు. కానీ ఈనాటి పరిస్థితులు అందుకు విరుద్ధంగా మారిపోయాయి. ఏ అవకాశం లేక, జీవనోపాధికి మరో దారిలేక విధిలేని పరిస్థితుల్లోనే వ్యవసాయంలో మిగిలిపోతున్నారు. స్వాతంత్ర్యం సాధించి 77 సంవత్సరాలు పూర్తయినా సాంకేతికంగా ఎంతో అభివృద్ధి సాధించామని చెప్పుకుంటున్నా మరొకపక్క రైతుల సంక్షేమం, అభ్యున్నతే తమ ధ్యేయమని పాలకులు పదేపదే చెబుతున్నా రైతుల జీవనం మాత్రం రోజురోజుకు దినదిన గండంగా మారిపోతున్నది. వ్యవసాయం దైవాధీనంగా కొనసాగుతున్నది. వరుణదేవుడి దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన పరిస్థితుల నుంచి అధికశాతం రైతులు నేటికీ బయటపడలేకపోతున్నారు. ఈ సమస్య, ఆ సమస్య అని కాదు. విత్తే దగ్గర నుంచి విక్రయించే వరకు అన్నీ సమస్యలే. ఈ సమస్యల సంక్షోభంలో వ్యవసాయరంగం రోజురోజుకు కూరుకుపోతున్నది. దేశవ్యాప్తంగా ఎందరో రైతులు ఆత్మహత్యల బాటపడుతున్నారు. అధికారంలో ఉన్నవారు మాత్రం పైకి ఏమనలేకపోయినా ఇందుకు తాము బాధ్యులం కాదన్నట్లుగా వ్యవహరించడం ఆనవాయితీగా మారిపోయింది. ప్రతిపక్షంలో ఉన్నవారు ఇది ప్రభుత్వం చేస్తున్న హత్యలే అంటూ విమర్శలు కురిపించడం, రైతు కుటుంబాలను పరామర్శించడం పరిపాటి అయింది. ప్రతిపక్షంలో ఉన్నవారు అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సమస్యలవైపు దృష్టి సారిస్తారనుకోవడం భ్రమే అవుతుంది. ఎందరో నాయకులు పాదయాత్రలు చేసి రైతుల వద్దకు వెళ్లి కన్నీరు కార్చినవారే. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రైతులపై వలకబోసిన ప్రేమ,వాత్సల్యాలు, అధికారంలోకి రాగానే మరిచిపోతున్నారు, లేక మరిచిపోయినట్టు నటిస్తున్నారో. యాత్రలు, ఓదార్పులన్నీ అధికారంలో ఉన్నవారిని ఇరకాటంలో పెట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు చేస్తున్నారనే వాదనలకు రోజురోజుకు బలం చేకూరుతున్నది. వాస్తవంగా నాయకులకు రైతుల సమస్యలు తెలియవా? ఈ సమస్యలు ఇప్పటికిప్పుడు కొత్తగా పుట్టుకువచ్చినవా? అధికారంలో ఉన్నప్పుడు వారు ఏం చేశారు? దశాబ్దాల తరబడి ఉన్న ఈ సమస్యను పరిష్కరించకపోగా అంతకంతకు పెంచడంలో నాయకుల పాత్ర లేదా?అన్నీ ప్రశ్నలే. అసలు వ్యవసాయ ప్రణాళిక ప్రారంభం నుంచే లోపాలతోనే మొదలవుతున్నది. వ్యవసాయం, బ్యాంకు తదితర సంబంధిత శాఖలకు చెందిన అధికారులు అందరూ కలిసి వ్యవసాయ ప్రణాళిక తయారు చేస్తారు. ఎరువులు ఎంత కావాలి? విత్తనాలు ఎన్ని కావాలి? బ్యాంకులు ఇచ్చే రుణాలు ఎంత ఇవ్వాలి? తదితర అంశాలన్నీ సుదీర్ఘంగా చర్చించి పక్కాప్రణాళిక తయారు చేసి ఆమోద ముద్ర వేస్తారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ప్రతి సంవత్సరం జరిగే తంతే ఇది. అయితే ఈ ప్రణాళిక ఎవరి కోసం ఉద్దేశించబడిందో, ఎవరు ఆచరించాలో రైతులకే తెలియదు. వారిని సంప్రదించే పద్ధతి కూడా లేదు. కనీసం రైతు సంఘాల ప్రతినిధులకు కూడా అందులో ప్రవేశం లేదు. అధికారులు రాత్రింబవళ్లు కష్టపడి తయారు చేసే ప్రణాళిక వాస్తవంగా క్షేత్రస్థాయిలో రైతుల సాగుకు చాలా సందర్భాల్లోపొంతన ఉండడం లేదు. వర్షాలు, నీటి ఆధారాన్ని బట్టి ఏయే రకం పంటల విత్తనాలు వేయాలి? ఏ విత్తనం వాడాలి? తదితర అంశాలు రైతులు ఆయా ప్రాంతాల పరిస్థితులను బట్టి నిర్ణయించుకుంటారు. అందరూ ఊహించినట్టుగా రోహిణికార్తెలో వర్షాలు ఆరంభమై సకాలంలో చెరువుల్లోకి, కుంటల్లోకి నీరువస్తే విత్తే వంగడాలు వేరు.వర్షాలు ఆలస్యమై నీరు సమృద్ధిగా లేకపోతే వేసే విత్తనాలువేరు. ఇలా వర్షాల పరిస్థితులను బట్టి సాగు చేసుకుంటారు. ఇవన్నీ అధికారులకు తెలియంది కాదు.ఇక ఎన్ని ప్రోత్సాహకాలు ఇచ్చినా, సబ్సిడీ మీద విత్తనాలు అందిస్తామని చెప్పినా పప్పుదినుసుల సాగు తగ్గిపోతున్నది. అలాగే పత్తి పంట పెట్టొద్దు ప్రాణం మీదకు తెచ్చుకోవద్దని ఎందరు ఎన్ని విధాలుగా చెప్తున్నా కూడా చావో బతుకో పత్తిలోనే తేల్చుకోవాలనే ధ్యేయంతో ఎక్కువ పత్తిసాగుకే మొగ్గుచూపుతున్నారు. ఇతర పంటల కంటే పత్తి సాగు పెరిగిపోతున్నది. ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతులు పత్తి, మిర్చి తదితర వాణిజ్యపంటల రైతులే ఎక్కువ శాతం మంది ఉన్నారనే విషయం అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఇక వ్యవసాయానికి మూలం విత్తనాలు. ఆ విత్తనాలే నకిలీ, నాసిరకమై రైతుల ప్రాణాలు తీస్తున్నాయి. విత్తనాల తయారీ, అమ్మకాలు అన్ని ఒక మిథ్యగా తయారైనాయి. విత్తన చట్టంఉన్నా అది రైతుల కంటే దళారులకే ఉపయోగపడేలా ఉందని, దాన్ని మార్చాలని రైతులు ఏనాటి నుంచో విజ్ఞప్తుల మీద విజ్ఞప్తులుచేస్తున్నా ఇప్పటివరకు పట్టించుకోవడం లేదు. ఇలాంటి ఎన్నో సమస్యలతో అతలాకుతలం అవుతున్న రైతాంగంపై ఇటీవల కాలంలో కూలీలకొరత మోయలేని భారంగా తయారైంది. ఉపాధి హామీ పథకం ఏమేరకు ఎంతమందికి ఉపయోగపడిందేమోకానీ వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. ఇలా విత్తే దగ్గర నుంచి పంటలు విక్రయించేవరకు అన్నీ సమస్యలే. రైతుల బతుకులతో సాగుతున్న రాజకీయ క్రీడ కొనసాగినంత కాలం వారి సమస్యలకు పరిష్కారం దొరకదేమో.



ఓరిమికి అపారమైన శక్తి ఉంది. దండించే అధికారం ఉన్నా దండించకపోవడం నిజమైన ఓర్మి.

మహాత్మాగాంధీ



ఏ పని అయినా తరచూ చేస్తూంటేనే ఒక అలవాటుగా మారుతుంది. ఆ అలవాటును కొనసాగిస్తే మనసులో పాతుకుపోతుంది.

ఎడ్వర్డ్స్

# ప్రజావాక్కు



### పతాకాన్ని భద్రపరచాలి

రాబోయే స్వతంత్ర దినోత్సవం కోసం ప్రధాని హర్‌ఘర్‌కి తిరంగా అనే నినాదాన్ని ఇచ్చారు. ఇది శుభదాయకం. దేశ ఉన్నతిని పెంపొందించే విధంగా ఇంటింటా జాతీయ పతాకాన్ని ఎగరవేయడం మనకు ఎంతో ఆనందకరం. కానీ ఈ పతాకాన్ని చాలా మంది ఇళ్లపై అలాగే రోజులు, నెలల పాటు వదిలేస్తున్నారు. దానివల్ల జాతీయ పతాకం ఎండకు ఎండి వానకు తడిసిరంగు వెలిసిపోవడం మాసిపోవడం జరుగుతుంది. అందువల్ల ప్రజలు పంద్రాగస్టు సాయంకాలం కచ్చితంగా పతాకాన్ని జాగ్రత్తగా తొలగించి ఇంట్లో భద్రపరచాలి. ఇలా చేయడం వల్ల జాతీయ పతాకాన్ని దేశాన్నిగౌరవించిన ఉత్తమపౌరులుగా మిగులుతాం.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై దృష్టిపెట్టాలి

భారత గ్రామీణ ఆర్థికవ్యవస్థవైపు నుండి భారత్ ప్రయాణం చేయాల్సిన అవసరం ఉంది. దానికి అనుసంధానం చేస్తూ ప్రభుత్వం ఇప్పుడు బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇచ్చిన ప్రధానమంత్రి పట్టణ ఆవాస్ యోజన ఒక మెలి మలుపుగా పరిగణించవచ్చు.ఎలాగైతే బ్రిటిష్ కాలంలో మధ్యతరగతి వర్గం వచ్చిందో అలాగే ఆహార భద్రత చట్టం తరువాత, ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన లాంటి పథకాల తరువాత చాలా మంది ప్రజలు ఆహారం కోసం తండ్లాట ముగిసి నిజ ఆదాయం కోసం ఉరుకులాట మొదలైంది. ఆ నిజ ఆదాయం సముపార్జించడంలో అందుకు తగినఆదాయ వనరులను కల్పించడంలో విఫలంఅయినట్టుకనపడుతుంది.

-భారత అవినాష్, జనగామ

### విజ్ఞాన సముపార్జన అవసరం

బ్రిటిష్ వారి నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం తేవడానికిదాదాపు మూడువందల సంవత్సరాలు పట్టింది. కానీ బ్రాహ్మణ భావజాలంనుండి బయటపడడానికి ఎన్ని వేల సంవత్సరాలు పడుతుందో అర్థంకావడం లేదు. ప్రపంచంలోఅన్నిచోట్ల వ్యాపారస్తుడే ధనార్జన చేస్తూ ఉన్నాడు. ఉపాధి కల్పిస్తూ ఉన్నాడు. సామాన్యులకే ఊడిగం చేయిస్తున్నాడు. రాచరిక పరిపాలన ప్రపంచంలో నేడు లేనే లేదు. ప్రజాస్వామ్యం,చదువులేని,తప్పుడు మాటలు వినే వాళ్ల చేతుల్లో చాలా ప్రమాదాకరమైన పరిస్థితుల లోనికి తీసుకువెళుతుంది. విజ్ఞాన సముపార్జన అవసరం.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

### తప్పల్లేకుండా ఓటరు జాబితా చేయాలి

స్థానిక ఎన్నికల నిర్వహణపై పంచాయతీ ఎన్నికలకు సంబంధించి కసరత్తుసైతం ప్రారంభంచేయాలి. ఎన్నికల నిర్వహణలో ప్రధానమైన వార్డుల విభజనపై ప్రభుత్వం మొదటగా దృష్టి సారించాలి.ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని గ్రామ పంచాయతీల్లో వార్డుల వారీగా ఓటరు జాబితాను తయారు చేయాలని అధికారులు ఇందుకు సంబంధించి ఇటీవల జిల్లాలో ప్రజాపాలనలో కంప్యూటర్ ఆపరేటర్లు జిల్లాలోని ఎంపిడీవో, ఎంపివోలు, పంచాయతీ కార్యదర్శులకు గతంలో తప్పులుగా ఎంటర్ చేశారు.ఎన్నికల సంఘం నుంచి నియోజకవర్గం, మండలాలు, గ్రామాలవారీగా ఓటరు జాబితా రాగానే వార్డుల వారీగా విభజన చేయాలి. ఒకే కుటుంబం అంతా ఒకే దగ్గర ఓటు వేసేలా సౌకర్యాలు కల్పించాలి.

-సింగు. లక్ష్మీనారాయణ, కొత్తపల్లి, కరీంనగర్

### యువతలో మార్పు రావాలి

నేటి సమాజంలో యువత ఎక్కువగా మత్తుపదార్థాలు, మద్యానికి బానిసలుగా మారుతూ భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారు.మత్తు పదార్థాలకు బానిసలుగా మారి నేర ప్రవృత్తివైపు ఆలోచనలు చేస్తూ అనేక నేరాలకు పాలుపడుతున్నారు. ఇటు కుటుంబం చిన్నాభిన్నం అవుతుంది. అటు వ్యవస్థను కలుషితం చేస్తున్నారు. చట్టాలు, వ్యవస్థలు యువతలో మంచి మార్పులు తీసుకురాలేకపోతున్నాయి. నేటి యువత ఆలోచనలకూఅనుగుణంగా చట్టాలలో మార్పులు చేయకపోవడం కూడా ఒక ప్రధానకారణం.మార్పులను స్వీకరించి అమలు చేయకపోతే విద్యావ్యవస్థ పతనానికి దారితీస్తుంది. ప్రతి కాలేజీలో నెలకు ఒక్కసారి చెడు అలవాట్ల మీద, భవిష్యత్తు పట్ల ఉండాల్సిన బాధ్యతల పట్ల అవగాహనా సదస్సులు నిర్వహించాలి.

-డాక్టర్ వై.సంజీవ కుమార్, హైదరాబాద్

### జాగ్రత్త వహించాలి

కేన్సర్ల విజృంభణకు కారణమైన 34 కారణాల్లో ధూమపానం, మద్యపానం, వాయుకాలుష్యం ముందు వరసలో నిలుస్తాయి. కాబట్టి ధూమపానం, మద్యపానం జోలికి ఎవరూ వెళ్లకూడదు. ఒకవేళ ఎవరికైనా ఈ అలవాటు ఉన్నా ఈ కాలుష్యానికి దూరంగా ఉండాలి. వాయుకాలుష్యం జరగకుండా జాగ్రత్త వహించాలి. ధూమపానం,మద్యపానం వల్ల ఆరోగ్యాలపై ప్రభావం పడుతుంది. కేవలం తాగేవారికే కాకుండా వారి పక్కనున్నవారిపై కూడా ప్రభావం చూపుతుంది.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# స్వతంత్ర భారతం -త్యాగాలకు ప్రతిరూపం

**నేటికీ దేశంలో అనేక సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయి. ఆర్థిక అంతరాలు తారాస్థాయిలో ఉన్నాయి. అవినీతిజాఢ్యం అలాగే ఉంది. చాలామందికి సరైన విద్యావకాశాలు, ఉపాధి అవకాశాలు అందని ద్రాక్షలా ఊరిస్తున్నాయి. పేదరికం సమసిపోలేదు. భారత్‌కు పొరుగు పోరుతప్పడం లేదు. శత్రుదేశాలు పొంచిచూస్తున్నాయి. భారత వలన ప్రయోజనం పొందిన దేశాలు కూడా భారత్‌పట్ల సరైన దృక్పథంతో మెలగడంలేదు. ఇటీవల బంగ్లాదేశ్‌లో జరిగిన పరిణామాల పట్ల భారత్ జాగరూకత వహించాలి. పాక్, చైనా దేశాలను కట్టడి చేయ డంలో భారత్‌కు ప్రపంచ దేశాలతో మరింత సాన్నిహిత్యం అవసరం. భారత్ తన ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచుకుని, ప్రజాస్వామ్యస్ఫూర్తితో ప్రపంచ దేశాలకు ఆదర్శప్రాయం కావాలి.**



సుంకవల్లి సత్తిరాజు

స్వతంత్ర భారతదేశం 77 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకుని 78వ వసంతంలోకి అడుగు పెడుతున్న శుభసందర్భంలో ఈ నేలపై స్వేచ్ఛావాయువులు ప్రసరించడానికి ప్రాణత్యాగాలు చేసిన అకుంఠిత దేశభక్తుల స్మృతికి ఘనంగా నివాళులు అర్పించడం మన కనీస ధర్మం. నాటి మన నాయకుల నిస్వార్థమైన దేశభక్తిని పార్టీల పేరుతోనో, వారు అనుసరించిన మార్గాలు, సిద్ధాంతాల పేరుతోనో కించపరచడం సబబుకాదు. స్వాతంత్ర్య సాధనంలో భిన్నమైన సిద్ధాంతాలు, విభిన్నమైన ఆలోచనలు కలిగి ఉన్నప్పటికీ, వారిలోని భావవైరుధ్యాలు దేశ స్వాతంత్ర్యానికి అడ్డురాలేదు. ఒక్కో వీరుడు ఒక్కొక్క మార్గాన్ని అనుసరించినా, వారి గమ్యం మాత్రం ఒక్కటే. అదే స్వాతంత్ర్య భారతం. స్వాతంత్ర్యోద్యమ సమయంలో భారతదేశంలో అనేక మంది మహనీయులు నాటికాలంలో నాటుకుపోయిన అనేక సాంఘిక రుగ్మతలను రూపుమాపడానికి తమ రచనల ద్వారా ప్రసంగాల ద్వారా, ప్రజలను చైతన్యపరచడం ద్వారా దేశ పునర్నిర్మాణంలో, సాంఘిక దురాచారాలను పారద్రోలడంలో విశేష కృషి చేశారు. ఒకవైపు ఆంగ్ల వలస పాలకుల అరాచకాలపై పోరాడుతూనే,మరోవైపు దేశ ప్రజల మధ్య నెలకొన్న అనైక్యతను పోగొట్టడానికి ప్రయత్నించారు. అజ్ఞానంలో మగ్గిపోతున్న దేశ ప్రజలను విద్యావంతులను చేయడానికి విద్యాలయాలను ఏర్పాటు చేసి అక్షరాస్యత కోసం శ్రమించారు. బాల్యవివాహాలను నిషేధించి, వితంతు వివాహాలను ప్రోత్సహించడానికి, కన్యాశుల్కం, సతీసహగమనం వంటి అసాంఘికమైన చర్యలను రూపుమాపడానికి, స్త్రీ విద్య కోసం స్వాతంత్ర్యోద్యమ కాలంలోనే బీజంపడింది. రాజారామ్మోహన్ రాయ్, స్వామి వివేకానంద, ఈశ్వరచంద్ర విద్యాసాగర్, అంబేద్కర్, సావిత్రిబాయి పూలే వంటి సంఘ సంస్కర్తలు స్వాతంత్ర్యోద్యమానికి తమ సహకారం కొనసాగిస్తూనే దేశంలో పేరుకుపోయిన అనేక దురాచారాలను,రుగ్మతలను, మూఢవిశ్వాసాలను పారద్రోలడంలో చాలా వరకు కృతకృత్యులైనారు. కందుకూరి వీరేశలింగం,గురజాడ అప్పారావు వంటి సంఘసంస్కర్తలు, సాహితీ స్రష్టలు తమ రచనల ద్వారా ప్రజలను చైతన్యవంతం చేయడంలోఎంతగానో సఫలీకృతులైనారు. భారత స్వాతంత్ర్య సమరంలో పలు ఉద్యమాలు కీలక భూమిక పోషించాయి. స్వాతంత్ర్య కాంక్ష రగిలించాయి. 1920 ఆగస్టులో ప్రారంభించిన సహాయ నిరాకరణోద్యమం సుమారు 17 నెలల పాటు కొనసాగింది. ఈ ప్రధాన ఉద్యమం ద్వారా ప్రజల తీవ్రమైన స్వరాజ్య కాంక్షను తెల్లదొరలకు తెలియచెప్పడం జరిగింది. విదేశీ వస్తువుల బహిష్కరించాలన్న మహాత్మాగాంధీ పిలుపుకు విశేషమైన స్పందన వచ్చింది. ప్రజాఉద్యమాలను కఠినంగా అణచివేయడానికి బ్రిటిషు వలస ప్రభుత్వం అత్యంత క్రూరమైన రౌలత్ చట్టాన్ని తీసుకురావడం జరిగింది. ఎలాంటి విచారణ లేకుండా ఉద్యమకారులను రెండు సంవత్సరాలు కఠినంగా నిర్బంధించే హక్కు రౌలత్ చట్టం ద్వారా తెల్లదొరలకు సంక్రమించింది. ఈచట్టం 1919 మార్చి 21న అమల్లోకి వచ్చింది. ఈ ఉద్యమాల్లో అరెస్టు కాబడి, విడుదలయ్యే వ్యక్తులు ఎలాంటి ప్రజాకార్యకలాపాలు చేపట్టకుండా నిషేధం విధించబడింది. ఇది నాటి కాలంలో నల్లచట్టంగా పేర్కొనబడింది. ప్రజా ఉద్యమాలు తీవ్రం కావడంతో ఈ చట్టం రద్దుచేయబడింది. 24 రోజులపాటు సాగిన గాంధీజీ ఉప్పు సత్యాగ్రహం కోట్లాదిమంది భారతీయుల్లోస్వాతంత్ర్యం సాధించాలన్న స్ఫూర్తిని కలిగించింది. దండిలో ముగిసిన ఉప్పు సత్యాగ్రహం దండి సత్యాగ్రహంగా పిలవడింది. గాంధీజీ ప్రారంభించిన శాసనోల్లంఘన ఉద్యమం సుమారు నాలుగు సంవత్సరాలు కొనసాగింది. ఆశించిన ఫలితాలు లేక ఉద్యమానికి ముగింపు పలకవలసి వచ్చింది.ముల్లును ముల్లుతోనే తీయాలని, భారతీయుల సహనాన్ని ఆంగ్ల



పాలకులు అసమర్థతగా భావించి, అరాచకం సృష్టిస్తున్న నేపథ్యంలో తనకంటూ ఒక సైన్యం తయారు చేసుకుని ఆంగ్లేయుల గుండెలదిరేలా తెల్లదొరలపై విప్లవ శంఖారావాన్ని దిక్కులు పిక్కటిల్లేలా ప్రతిధ్వనింప చేసి, కోట్లాదిమంది భారతీయుల హృదయాల్లో ఈనాటికీ ఒక అరుదైన యోధుడిగా నేతాజీ గుర్తింపబడడం విశేషం. బోస్ మరణం నేటికీ ఒక మిస్టరీగానే మిగిలింది. 'ఆజాద్ హింద్ ఫౌజ్'ను స్థాపించి, భయమంటే తెలియని వీరునిగా ఆంగ్ల మర ఫిరంగులను తునాతునకలు చేసిన నేతాజీ నిజంగానే మరణం లేని మహావీరుడిగా ప్రజల హృదయాల్లో సజీవంగా మిగిలే ఉన్నాడు. ఇలా ఎంతో మంది నాయకులు తమదైన శైలిలో దేశ స్వాతంత్ర్యం కోసం అహర్నిశలు పాటుపడ్డారు. భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్, ఖుదీరాం బోస్ వంటి వారు కోట్లాది మంది భారతీయుల ఊపిరి నిలబెట్టడానికి తమ ఊపిరిని ఉరికంబమెక్కించిన ధీరులుగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారు. భారతీయుల స్వరాజ్యకాంక్షను పాశవిక చట్టాలతో అణచివేయాలని భావించి జలియన్ వాలాబాగ్‌లో నరమేథం సాగించిన తెల్లదొరలు రెండవ ప్రపంచ యుద్ధం నాటికి భారతీయుల చెప్పుచేతుల్లోకి వచ్చారు. రెండవ ప్రపంచ యుద్ధంలో భారతీయుల సహకారం అర్థించారు. ప్రపంచ యుద్ధాలతో హడలెత్తిపోయి, భారతీయుల స్వాతంత్ర్య సమరాగ్ని జ్వాలల్లో శలభాల్లా మాడిపోయి, రవి అస్తమించని బ్రిటిషు సామ్రాజ్య పునాదులు కదిలిపోతున్న తరుణంలో చేసేదిలేక భారత్‌కు స్వాతంత్ర్యం ప్రకటించి పలాయనం చిత్తగించారు. దేశం విడిచిపోతూ భారత జాతి ఐక్యతను దెబ్బతీశారు. కుల, మతాల మధ్య చిచ్చుపెట్టారు. పాకిస్థాన్ భారతదేశం నుండి విడిపోవడానికి మహ్మద్ అలీ జిన్నాతోపాటు ఆంగ్ల పాలకుల విభజన సిద్ధాంతం కూడా ప్రధానపాత్ర వహించింది. ఏదిఏమైనప్పటికీ సుదీర్ఘ పోరాటాల ఫలితంగా, వీరుల త్యాగాలకు ప్రతిఫలంగా భారత దేశం స్వేచ్ఛావాయువులు పీల్చుకున్నది. స్వాతంత్ర్యోద్యమం నాటితరం సాగించిన అసమాన పోరాటం ఇది నేటి తరానికి చరిత్రగా మిగిలింది. చరిత్రను మరువడం ద్రోహం.గత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో నిక్షిప్తం చేయాలి. దేశం పట్ల భక్తి భావం ప్రతి ఒక్కరిలో జ్వలింప చేయాలి. ప్రతి ఒక్కరూ స్వార్థచింతన పక్కనబెట్టి దేశ క్షేమం పట్ల ఆసక్తి చూపాలి. దేశం బాగుంటేనే ప్రజలంతా బాగుంటారు. నాటితరం నాయకులు చేసిన సేవలు గుర్తెరిగి ప్రవర్తించాలి. చరిత్రను మరువడం మనల్ని మనం కించపరుచుకోవడమే. దేశానికి నాటి చరిత్ర అందించిన సందేశాన్ని నేటి యువతకు గుర్తు చేయాలి. అన్యాయం,అధర్మం, ద్రోహం,అరాచకం, అంగబలం, అర్థబలం, ఆయుధబలంతో మదపుటేనుగుల్లా చెలరేగే ఆంగ్ల పాలకులు ఒకవైపు, శాంతి, సహనం, ధర్మం, న్యాయం గుండెధైర్యం, ఆత్మాభిమానంతో భారతీయులు మరొకవైపు. ఇరుపక్షాల మధ్య సమాన స్థాయిలో పోరాటం సాగే పరిస్థితులు లేవు.అయినప్పటికీ ధర్మమే జయిస్తుందనే భారతీయుల విశ్వాసమే గెలిచింది. వీరుల త్యాగాలు ఫలించాయి. శతాబ్దాల భారతీయుల స్వప్నం నెరవేరింది. బోస్, భగత్ వంటి విప్లవ వీరులు ఒకవైపు గాంధీ, నెహ్రూ వంటి నాయకులు అహింసాయుత ఉద్యమాలతో మరొకవైపుభారత దేశం ఉద్యమాలతో హోరెత్తిపోయింది. ఒకటే గమ్యం ఒకటే లక్ష్యం దిశగా సాగిన నాటి స్వాతంత్ర్యవీరుల చరిత్ర చిరస్మరణీయం. ఏఒక్క వీరునిత్యాగాన్ని విస్మరించినా అది మహాపరాధమే అవుతుంది. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత 77 సంవత్సరాల స్వపరిపాలనలో ఎన్నో ఒడిదుడుకులను అధిగమించాం. ఆకలి,దరిద్రం, నిరుద్యోగం, నిరక్షరాస్యత వంటి సమస్యలను చాలా వరకు అధిగమించాం. ఇప్పటికీ పేదరికం, నిరుద్యోగం వంటి సమస్యలున్నప్పటికీ నాటికీ, నేటికీ చాలా వ్యత్యాసముంది. దేశం పలురంగాల్లో స్వయం స్వావలంభన సాధించింది. ఇతర దేశాల మీద ఆధారపడే రోజుల నుండి, ఇతర దేశాల తలరాతలను మార్చే స్థితికి భారత్ చేరుకుంది. అప్పటి ప్రధాని పి.వి నరసింహారావు చేపట్టిన ఆర్థిక సంస్కరణలతో భారత్‌లో విద్య, ఉపాధి అవకాశాలు మెరుగయ్యాయి. అలాగని భారత్‌లో పరిస్థితులన్నీ సజావుగా ఉన్నాయని, సమస్యలన్నీ తీరిపోయాయని చెప్పలేం. నేటికీ దేశంలో అనేక సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయి. ఆర్థిక అంతరాలు తారాస్థాయిలో ఉన్నాయి. అవినీతిజాఢ్యం అలాగే ఉంది. చాలామందికి సరైన విద్యావకాశాలు, ఉపాధి అవకాశాలు అందని ద్రాక్షలా ఊరిస్తున్నాయి. పేదరికం సమసిపోలేదు. భారత్‌కు పొరుగు పోరు తప్పడం లేదు. శత్రుదేశాలు పొంచి చూస్తున్నాయి. భారత వలన ప్రయోజనం పొందిన దేశాలు కూడా భారత్ పట్ల సరైన దృక్పథంతో మెలగడం లేదు. ఇటీవల బంగ్లాదేశ్‌లో జరిగిన పరిణామాల పట్ల భారత్ జాగరూకత వహించాలి. పాక్, చైనా దేశాలను కట్టడి చేయడంలో భారత్‌కు ప్రపంచ దేశాలతో మరింత సాన్నిహిత్యం అవసరం. భారత్ తన ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచుకుని, ప్రజాస్వామ్యస్ఫూర్తితో ప్రపంచ దేశాలకు ఆదర్శప్రాయం కావాలి. •

# అధిక పనిగంటలు 'భార' మేనా!

ఫిరోజ్ ఖాన్

అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలో పోటీ పడాలంటే యువకులు వారానికి 70గంటలు పని చేయాలని ఇటీవల ఓలా సిఇఒ వ్యాఖ్యానించారు. గతంలో కూడా ప్రముఖ సంస్థ అధినేత ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. అయితే ఇక్కడ కేవలం అభివృద్ధి, వ్యాపార ప్రయోజనాలు మాత్రమే కనిపిస్తున్నాయని, వాటి వల్ల కార్మికులు, ఉద్యోగుల ఆరోగ్యాలపై పడే ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకోవడం లేదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. 70గంటలు పనిచేస్తే అనేక తీవ్రమైన వ్యాధులు వస్తాయని, అకాల మరణం ముప్పు కూడా పెరుగుతుందని న్యూరాలజిస్టులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే 55గంటల కంటే ఎక్కువ పనిచేయడం వల్ల ప్రపంచ వ్యాప్తంగా యేడాదికి ఎనిమిది లక్షలమంది మృతి చెందుతున్నట్లు డబ్ల్యుహెచ్ఒ లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. ఇందులో మూడొంతుల మంది మధ్య వయస్కులు లేదా అంతకన్నా పెద్దవారేనని తేలింది. అధికగంటలు పని విధానం ఆసియాలో ఎక్కువగా, ఐరోపాలో తక్కువగా ఉన్నది. ప్రపంచంలో తొమ్మిది శాతం కంటే ఎక్కువగా పిల్లలు, పెద్దలు సాధారణం కంటే అధిక గంటలు పనిచేస్తున్నారు. అంతర్జాతీయ కార్మిక సంస్థ నివేదిక ప్రకారం వారానికి 47.7 గంటలు పనిచేసే కార్మికులు ఉన్న దేశాల జాబితాలో భారత్ ఏడో స్థానంలో ఉన్నది. మరోవైపు కరోనా తర్వాత వర్క్‌ఫ్రమ్ హోమ్ కల్చర్ స్టార్ట్ కాగా, ఇంటి నుంచి చేసే వారు సగటున 3.6 గంటలు ఎక్కువ సేపు విధి నిర్వహణలో ఉంటున్నారని తేలింది. ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కోఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ గణాంకాల ప్రకారం అధిక పనిగంటల విషయంలో మొత్తం 187దేశాల్లో భారతదేశానిది 136వ ర్యాంకు. భారతీయ శ్రామికులు సగటున యేటా 1660 గంటలు పనిచేస్తూ 2,281 డాలర్ల మేర తలసరి జిడిపి అందిస్తున్నారు. వ్యాపార, పారిశ్రామిక వేత్తలు అధిక పని గంటలకే ఓటు వేస్తున్నారు. 'బాగా తినండి దృఢంగా ఉండి. అలాగే రోజుకు 18 గంటలు పనిచేయండి' అంటూ బాంబే షేవింగ్ కంపెనీ సీఇఒ శంతను దేశ్‌పాండే గతంలో లింక్డిన్‌లో పోస్ట్ చేయడం చర్చనీయాంశంగా మారింది. చైనాకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త అలీబాబా వ్యవస్థాపకుడు జాక్‌మా 996 అనే రూల్‌ను ప్రతిపాదించారు. దాని ప్రకారం ఉద్యోగులు వారంలో ఆరురోజుల పాటు ఉదయం 9 గంటల వరకు పనిచేయాలని సూచించారు. ట్విట్టర్‌ను కొనుగోలు చేసిన సమయంలో ఎలాన్‌మస్క్ కూడా సంస్థ మనుగడ కోసం వారానికి వంద గంటలు పనిచేయాలని ఉద్యోగులకు మెయిల్ చేశారనే చర్చ జరిగింది. ఆరు రోజుల పనిదినాల ఉద్యోగాల్లో వారానికి 79 గంటలు పనిచేస్తే రోజుకు 14 గంటలు పనిచేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం ప్రభుత్వ కార్యాలయాల్లో 8 గంటల పనితో ఆరు రోజుల పని నిర్వహణతో వారానికి 48 గంటలు పనిచేస్తున్నారు. అదే ప్రైవేట్ కార్యాలయాల్లో రోజుకు పది గంటల పనితో వారానికి 60 గంటలు పనిచేయిస్తున్నారనే చర్చ ఉన్నది. వారానికి 55 లేదా అంతకంటే ఎక్కువ గంటలు పని చేయడంవల్ల హార్ట్‌స్ట్రోక్ వచ్చే ప్రమాదం 35 శాతం పెరుగుతుందని ఆరోగ్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. 35-40 గంటలు పని చేసేవారితో పోలిస్తే, హార్ట్ డిసీజ్‌తో మరణించే ప్రమాదం 17శాతం ఎక్కువని చెబుతున్నారు. సుదీర్ఘ పనిగంటలు అధిక బరువు, ప్రీ డయాబెటిస్, టైప్2 మధుమేహం వంటి ప్రమాదాన్ని కూడా పెంచుతాయని పేర్కొంటున్నారు. వారానికి 69లేదా అంతకంటే ఎక్కువ గంటలు పనిచేసే వ్యక్తులు వారానికి 40 గంటలు పనిచేసే వారికంటే తీవ్రమైన నిస్పృహ లక్షణాలను కలిగిఉంటారని వివరిస్తున్నారు. అంతేకాకుండా ఐటి, టేబుల్ వర్క్ లాంటి ఉద్యోగాలు చేసే వారు పది గంటల కంటే ఎక్కువగా కూర్చుంటే మెదడుకు రక్త ప్రసరణ తగ్గడం, ఏకాగ్రత కోల్పోవడం, పనులపై దృష్టి పెట్టకపోవడం, డిప్రెషన్, యాంగ్జయిటీ, ఒత్తిడిస్థాయి పెరగడం, హార్ట్ ఎటాక్ వచ్చేప్రమాదం ఉంది. పురుషులతో పోలిస్తేమహిళలు అలా అధిక సమయం పనిచేయడం చాలాకష్టం.ఇంటిపనికి సంబంధించి పురుషుల కంటే మహిళలు రెట్టింపు సమయం వెచ్చిస్తారు. దీంతో పురుషులతో పోలిస్తే వారికి రెస్ట్ తీసుకునే సమయం 24 శాతం తక్కువగా ఉంటుంది. •

# పారిస్ పతకాల పట్టికలో మనమెక్కడ?

గుర్రం రాంమోహన్ రెడ్డి

ప్రపంచ క్రీడ వేదికపై భారత కీర్తి పతాకం ఎగురుతుందని ఆశించాం. ఒలింపిక్స్ క్రీడ సమరంలో బంగారు పతకం లేకుండానే భారత క్రీడాకారులు వెనుదిరిగారు. రెండు అంకెల పతకాలు సాధించి విశ్వవేదిక శిఖర స్థాయిలో క్రీడాకారులు నిలుస్తారని ఆశించాం. టోక్యోలో జరిగిన ఒలింపిక్స్ క్రీడలో భారత్ 71స్థానంలో నిలువగా జులై 26 నుంచి ఆగస్టు 11 వరకు పారిస్‌లో జరిగిన క్రీడలో భారత్ 71వ స్థానంలో నిలిచిందంటే క్రీడ రంగాన్ని ఎలా మన పాలకులు ప్రోత్సహిస్తున్నారో అర్థమవుతుంది. ప్రతిభ కనబరుస్తున్న క్రీడాకారులకు ప్రోత్సహించలేకనా, రాజకీయ క్రీనీడ ఆవరించడం వల్లనా భారత క్రీడలు ఈ స్థాయికి చేరాయన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. ఐర్లాండ్, నెదర్లాండ్, కెన్యా, హంగేరి, నార్వే, ఉజ్బేకిస్థాన్ లాంటి చిన్నచిన్న దేశాలు పతకాలు సాధించి, పతకాల పట్టికలో అగ్ర భాగాన ఉంటే భారత్ మాత్రం ఆరు పతకాలతో 71వ స్థానంలో ఉంది. అంటే తీవ్ర దిగ్భ్రాంతిని కలిగిస్తోంది. గతంలో ఎప్పుడూ లేని విధంగా 117 మంది అథ్లెట్లతో పారిస్‌కు క్రీడాకారులు వెళ్లిన అథ్లెట్లలో ఒక్క బంగారు పతకం సాధించని పరిస్థితి. 2020లో జపాన్ రాజధాని టోక్యోలో జరిగిన 32వ ఒలింపిక్‌లో ఏడు పతకాలు భారత క్రీడాకారులు సాధిస్తే, పారిస్ 33ఒలింపిక్స్‌లో ఒకటి రజతం, 5 కాంస్యం అంటే ఆరు పతకాలతో భారత క్రీడాకారులు భారత గడ్డపై అడుగు పెట్టారు. 19రోజుల పాటు పారిస్‌లో జరిగిన ఒలింపిక్స్‌లో 205దేశాల అథ్లెట్లు, 32 క్రీడాంశాలు, 35 క్రీడా వేదికల్లో క్రీడలు నిర్వహించారు. 91 దేశాలు పతకాలు సాధిస్తే భారత్ స్థానం 71 అంటే క్రీడాభిమానులను తీవ్ర నిరాశపర్చిందని చెప్పక తప్పదు. పతకాల పట్టికలో 126 పతకాలతో అమెరికా అగ్రభాగాన నిలువగా, 91 పతకాలతో చైనా రెండవ స్థానంలో, 45 పతకాలతో జపాన్ మూడవ స్థానం, 50 పతకాలతో ఆస్ట్రేలియా నాల్గవ స్థానం, 64 పతకాలతో ఫ్రాన్స్ ఐదవ స్థానంలో నిలిచాయి. న్యూజిలాండ్ 20, కెనడా 27, ఉజ్బేకిస్థాన్ 13, హంగెరి 19, కెన్యా 11, నార్వే 8, ఐర్లాండ్ 7 పతకాలు సాధించి విశ్వక్రీడ వేదికపై సత్తాచాటాయి.చిన్న చిన్న దేశాల క్రీడల్లో రాణిస్తుండగా 140కోట్ల జనాభా కలిగిన భారత్ క్రీడల్లో అధమ స్థానంలో ఉండటం ఒకింత ఆందోళన కలిగిస్తుంది. ఒక్క స్వర్ణం లేకుండా పారిస్ నుంచి




వెనుతిరగడం అంటే దేశ ప్రజలను తీవ్ర నిరాశ పర్చిందని ఖరాఖండిగా చెప్పాల్సిందే. అథ్లెట్లలో భారత క్రీడాకారులు, నాల్గోవ స్థానంలో నిలువగా 2028లో జరిగే ఒలింపిక్స్‌లో జయభేరి మోగిస్తామన్నా భరోసా ఇవ్వగలరా. జావలిన్‌త్రోలో నీరజ్ చోప్రా రజితం, రెజ్లింగ్‌లో అమన్ సేహ్రావత్ కాంస్యం,షూటింగ్‌లో మనుభాకర్ కాంస్యం,హాకీలోకాంస్యం, షూటింగ్‌లో స్వప్నిలేకుశాల్ కాంస్యం పతకాలుసాధించారు. కేవలం షూటింగ్‌లో మూడు కాంస్య పతకాలు దక్కడం విశేషం. రియో, టోక్యోలో జరిగిన ఒలింపిక్‌లో షూటింగ్‌లో ఒక్క పతకం సాధించలేకపోయినప్పటికీ పారిస్‌లో మూడు పతకాలు సాధించి క్రీడాభిమానుల్లో కాస్త ఉత్తేజం నింపారు. టోక్యో రియోల్లో జరిగిన ఒలింపిక్స్‌లో భారత క్రీడాకారులు టెన్నిస్‌లో మెరిసి పతకాలు సాధించగా పారిస్‌లో నిరాశ పర్చారు. గతంలో కంటే పారిస్ ఒలింపిక్స్‌లో క్రీడాకారులు ప్రతిభ కనబర్చినప్పటికీ పతకాల పట్టికలో బాగా వెనుకబడిపోయారు.2008, 2012,2016,2021లో అత్యంతప్రతిభ కనబర్చి షూటింగ్‌లో పతకాలు సాధించినట్టుగానే పారిస్‌లో షూటింగ్‌లో ఏకంగా మూడు పతకాలు సాధించారు. అగ్ర రాజ్యంగా వెలుగొందుతున్న అమెరికాకు చైనా అన్ని రంగాలలో సవాల్ విసురుతుంది.పారిస్‌లో జరిగిన ఒలింపిక్స్‌తో సైతం 40స్వర్ణాలు సాధించి చైనా అమెరికాకు సవాల్ విసిరింది.అమెరికా,చైనా చెరో 40స్వర్ణాలతో మెరిశాయి. జపాన్ 20 స్వర్ణాలు సాధించి మూడవ స్థానంలో నిలిచింది. ఆరు పతకాలు సాధించి సంతృప్తి కలిగించారా? నిరాశపర్చారా? అన్న ప్రశ్నలు వెలుగు చూస్తున్నాయి.క్రీడల్లో భారత స్థానంలో ఎక్కడుందన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. ఆసియా క్రీడల్లో రాణించిన తరహాలో ఒలింపిక్ క్రీడల్లో భారత క్రీడ దిగ్గజాలు ఎందుకు రాణించబడలేదని క్రీడ పండితులు వ్యాఖ్యానిస్తున్నారు.క్రీడారంగానికి నిధులు కేటాయించకపోవడమా? క్రీడాకారులకు నిరంతరం శిక్షణఇవ్వకపోవడం,క్రీడల్లో రాజకీయజోక్యం పెరిగిపోవడం కారణం అన్న చర్చ సాగుతోంది. అన్నిరంగాలకు పాలకులు అంచనాలు పెంచుతారు కాని క్రీడలకు ఎందుకు బడ్జెట్ పెంచరు అన్నప్రశ్నలువ్యక్తం అవుతున్నాయి. రాజకీయ జోక్యం క్రీడల్లో పెచ్చు పెరిగిపోయిందని, ప్రతిభావంతులైన క్రీడాకారులను తొక్కివేయడం వల్లనే విశ్వక్రీడ పతకాల పట్టికలో దిగువ స్థాయికి పడిపోయాయన్న వాదనలు తెరపైకివస్తున్నాయి. పారిస్ ఒలింపిక్స్‌లో సాధించిన పతకాలనుచూసి పాలకులకు కనువిప్పు కలుగుతుందా?140 కోట్లమంది ప్రజలకోసం 42లక్షల కోట్ల బడ్జెట్ అమలుచేసుకున్న ప్రభుత్వం క్రీడారంగానికి ఏమేరకు నిధులు కేటాయించారన్న ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. •

# విజయవాడ వార్త



## నందిగామ సిఐగా వై విల్ ఎల్ నాయుడు



నందిగామ ఆగస్టు 14 ప్రభాతవార్త: నందిగామ సీఐగా వై వి ఎల్ నాయుడు బాధ్యతలను బుధవారం స్వీకరించారు. ఈ సందర్భంగా సీఐ వై వి ఎల్ నాయుడు మాట్లాడుతూ లా అండ్ ఆర్డర్ పై ప్రత్యేక దృష్టి పెడతానని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని ప్రజలకు ఎటువంటి సమస్యలు ఉన్న నేరుగా వచ్చి నన్ను కలవచ్చని ఫిర్యాదు అందిన వెంటనే సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని సిఐ అన్నారు.

## దేశ సమైక్యత సమగ్రతను కాపాడుకుందాం..

**ఎ కొండూరు, ఆగష్టు 14, ప్రభాతవార్త :** భారతదేశ సమైక్యత సమగ్రతను కాపాడటం ప్రజల్లో స్వాతంత్ర్య సమరంలో అసువులు బాసిన ఆనాటి త్యాగధనులు స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు గ్రామంలో అధికారులు ఘనంగా ర్యాలీ నిర్వహించారు. అలాగే జడ్పీ హైస్కూల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు, హెచ్‌ఎం సిబ్బంది పాల్గొని జాతీయ జెండాలు చేతభూని భారీ ర్యాలీ నిర్వహించి ప్రజల్లో స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిల్చారు. ఈ సందర్భంగా మండల పరిషత్ స్పెషల్ ఆఫీసర్ జాయింట్ డైరెక్టర్ యానిమల్ హజ్బెండ్రీ డాక్టర్ వి.గోపిచంద్, ఎడిహెచ్‌కె రామారావు ఎంపిడివో కె.రవికాంత్, ఈవో పిఆర్‌డి-2 కేశవరావు, హెచ్‌ఎం జిఎం స్వర్ణకుమార్, సర్పంచ్ మోర్ల లక్ష్మీ సాంబశివరావు, సెక్రటరీ గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు. హైస్కూల్ విద్యార్థులు ర్యాలీ జరిపారు.



## రోడ్డు ప్రమాదంలో వ్యవసాయ కూలీ మృతి

### - 7గురు కూలీలకు తీవ్ర గాయాలు

**ఎ కొండూరు, ఆగష్టు 14, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు హరిజనవాడ వద్ద విజయవాడ - తిరువూరు జాతీయ రహదారి-30పై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కత్తి పుల్లమ్మ అనే ఒక మహిళా వ్యవసాయ కూలీ మరణించగా మరో ఏడుగురు కూలీలు తీవ్రంగా గాయపడి మైలవరం, విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. చీమలపాడు హరిజనవాడకు చెందిన 8మంది కూలీలు రామచంద్రాపురం గ్రామంలో పత్తి చేలల్లో కలుపుతీత పనులు చేసి తిరిగి వస్తుండగా, చీమలపాడు వైపు నుండి ఎదురుగా వస్తున్న మినీ లారీ ఢీకొనడంతో ఆటోలో ఉన్న 8మంది కూలీలు రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. మృతి చెందిన పుల్లమ్మను శవ పంచనామా పోస్టు మార్టం కొరకు పోలీసులు మైలవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వెనువెంటనే తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, ఎఎంసి మాజీ ఛైర్మన్ అలవాల రమేష్ రెడ్డి క్షతగాత్రులను పరామర్శించారు.



ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

## శాంసంగ్ నుండి ఏఐ సాంకేతికతతో వాషింగ్‌మెషిన్

**విజయవాడ, ఆగస్టు 14, ప్రభాత'వార్త' :** ఏఐ ఆధారిత వాషింగ్ మిషన్‌ను మార్కెట్లో ఆవిష్కరిస్తున్నట్లు శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ ప్రతినిధులు ప్రకటించారు. భారతమార్కెట్‌కోసం ప్రత్యేకంగా అత్యాధునిక సాంకేతికత, ఏఐ శక్తితో రూపొందించిన ఈ వాషింగ్ మెషిన్ వాషింగ్ ప్రక్రియను సరళంగా, మరింత ప్రభావవంతంగా, ఎక్కువ కాలం మన్నే సామర్థ్యాన్ని అందిస్తుందన్నారు.

## అమేజాన్ ఇండియాలో సుప్రియ

**విజయవాడ, ఆగస్టు 14, ప్రభాత'వార్త' :** దేశానికి విశిష్ట సేవలందించిన సైనిక అనుభవజ్ఞురాలు సుప్రియ అమేజాన్ ఇండియా లో విధులు నిర్వర్తిస్తారని అమేజాన్ ఇండియా సంస్థ ప్రతినిధులు ప్రకటించారు. తమ కంపెనీలో ప్రతిభావంతమైన విధులకు సైనిక సేవల నుండి సాఫీగా మారడానికి ఉద్దేశించిన అంకితమైన కార్యక్రమాలను అందిస్తున్నామనానరు. సైనిక నైపుణ్య విలువలను కార్పొరేట్ రంగంలో గణనీయమైన సహకారానికి ఎలా దారితీస్తాయో సుప్రియ ప్రయాణం ఉదాహరణగా నిలుస్తుందన్నారు.

## అమేజాన్‌తో ఆప్కో భాగస్వామ్యం

**విజయవాడ, ఆగస్టు 14, ప్రభాత'వార్త' :** జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక కళాకారుల అభ్యున్నతికి అంకితమైన ఆప్కో హ్యాండ్లూమ్స్ అమేజాన్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుందని ఉభయ సంస్థల ప్రతినిధులు ప్రకటించారు. క్షీణిస్తున్న అనేకమంది కళాకారులు, చేనేత కార్మికుల జీవితాలకు మద్దతునందించడానికి 1976లొ స్థాపించిన ఏపి స్టేట్ హ్యాండ్లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ యొక్క స్వచ్ఛమైన అంకితభావాన్ని 2019లో కుదిరన ఈ ఒప్పందం ప్రతిబింబిస్తుందన్నారు.

## ఫోటో కాంటెస్ట్ పోటీల ఫలితాలు విడుదల

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్టు 14, ప్రభాతవార్త :** వర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫోటోగ్రఫీ విభాగం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఫోటో కాంటెస్ట్ 2024ఫోటీల ఫలితాలను బుధవారం ఇన్‌చార్జీ వైస్‌చాన్సలర్ ఆచార్య కంచర్ల గంగాధరరావు విడుదల చేశారు. మోనోగ్రామ్,



కలర్, నేచర్, ట్రావెల్, జర్నలిజం అనే ఐదు అంశాలపై నిర్వహించిన ఈ పోటీలకు 800ఎంట్రీలు రావడం గమనార్హం, వచ్చిన ఎంట్రీలను ఫోటో గ్రఫీలో నిష్ణాతులు ఫోటో గ్రాఫర్‌లను జ్యూరీ సభ్యులుగా ఎంపికచేసి విజేతలను నిర్ణయించినట్లు ఫోటో కాంటెస్ట్ చైర్మన్, విభాగాధిపతి డాక్టర్ జి.అనిత తెలిపారు. తొలిసారి ఈ పోటీలకు అనూహ్య స్పందన రావడం గమనార్హమని పేర్కొన్నారు. ఇలాంటి విశేష స్పందన దృష్ట్యా భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు డాక్టర్ అనిత పేర్కొన్నారు. గత ఏడాది ప్రారంభించిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫోటోగ్రఫీలో డిప్లొమా ఇన్ ఫోటోగ్రఫీ కోర్సుల ద్వారా అనేకమంది సీనియర్ ఫోటో గ్రాఫర్లు కూడా కోర్సును అభ్యసిస్తుండడం తెలిసిందే. ఈ కోర్సు ద్వారా అభ్యర్థుల్లో ఉన్న అభిరుచితోపాటు ఉపాధి కూడా ఎక్కువగా ఉంటుందని ప్రత్యేకించి చెప్పక్కర్లేదని ఆమె పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఈ కోర్సులు పూర్తిచేసిన వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం అడ్మిషన్ల ప్రక్రియ జరుగుతుందని ఉత్సాహవంతులు, ఈ కోర్సుల్లో చేరాలనుకునేవారు యూనివర్సిటీ అడ్మిషన్ల కార్యాలయాన్ని సంప్రదించాలని డాక్టర్ అనిత కోరారు. ఈ సందర్భంగా విసి ప్రొఫెసర్ గంగాధరరావు విజేతలను అభినందించారు. ఈనెల 19వ తేదిన 185వ వరల్డ్ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంలో విభాగం అధ్యాపకులు టి.శ్రీనివాసరెడ్డి, యూనివర్సిటీ ఫోటోగ్రాఫర్ జి.సునీల్ కుమార్ పాల్గొన్నారు.

## పేదల కడుపు నింపేందుకే అన్న క్యాంటీన్లు

**మంగళగిరి, ఆగస్టు 14, ప్రభాతవార్త :** పేదల కడుపు నింపేందుకే అన్న క్యాంటీన్లు అని గుంటూరు తెలుగు యువత ఉపాధ్యక్షులు జంగా వెంకటేష్ అన్నారు. బుధవారం తాడేపల్లి ప్రాతూరులోని ఆయన కార్యాలయంలో మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వం అన్న క్యాంటీన్లను మూసేస్తే మంత్రి నారా లోకేష్ ప్రతిపక్షంలోఉండి కూడా గత రెండు సంవత్సరాలకు పైగా నియోజకవర్గంలో మూడు అన్న క్యాంటీన్లు నిర్వహించారని తెలిపారు. ఎన్నికల ముందు చెప్పినట్లుగానే అన్నా క్యాంటీన్లను రెండునెలల్లోనే కూటమి ప్రభుత్వం పున: ప్రారంభిస్తుందన్నారు. తక్కువ ధరకు నాణ్యమైన, పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. 15వ తేది నుంచి మూడు పూటలా పేదల ఆకలి తీరనుంద న్నారు. ఆగస్టు 15వ తేదిన స్వాతంత్ర దినోత్సవం రోజున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా పేదవారి ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లను ప్రభుత్వం ప్రారంభించనుందని పేర్కొన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుడివాడలో గురువారం అన్న క్యాంటీన్‌ను ప్రారంభించనున్నారని తెలిపారు.




## దాహార్తి కేకల్లో తిరువూరు

**తిరువూరు, ఆగష్టు 14, ప్రభాతవార్త :** ఉష్ణోగ్రతలు వేసవిని తలపిస్తూ గొంతులు ఎండిపోతున్నా కనీస మౌలిక మంచినీటి సదుపాయం అందించలేని దుస్థితిలో నగర పంచాయతీ ఉందని, 9వ వార్డులో గత ఆరు నెలల నుండి పలుమార్లు నిర్మాణ పనులు చేపట్టి నప్పటిని నాణ్యత లోపం కారణంగా వాటర్ పంపింగ్ స్కీమ్ నుండి పైపు లైన్ల నిర్మాణ పనులు నిరంతరాయంగా కొనసాగుతూనే ఉన్నా యి. అధికారుల పర్యవేక్షణ లేమితో ఇష్టా రాజ్యం గా నాసిరకం పనులు చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నా, ప్రజాధనం యదేశ్చగా దుర్వినియోగం అవుతున్నా పట్టించుకోని అధికారులు తరచూ పట్టణంలో ఏదో ఒక చోట పురాతన కాలంనాటి పైపులు తుప్పు పట్టి పగిలిపోవడం, లీకుల సర్వ సాధారణంగా మారిన పరిస్థితిలో ప్రజలు తాగునీటికోసం అలమటిస్తూ, రెండు వారలకు పైగా మంచినీరు రాకపోవడంతో ప్రైవేట్ వాటర్ ప్లాంట్‌ల వద్దకు పరుగులు తీస్తున్నారు. ప్రభుత్వం మారడంతో మున్సిపల్ ఆధ్వర్యంలోని భగత్‌సింగ్‌నగర్ కాలనీ, నడిమి తిరువూరు మునుకుళ్ల రోడ్డులో గల వాటర్ ప్లాంట్‌లు ఇటీవల మూసివేశారు. తక్షణమే వాటిని తెరిచి రూ.5కు శుద్ధి చేసిన తాగు నీటిని అందచేయాలని ఆ ప్రాంత వాసులు మున్సిపల్ కమీషనర్‌ను సమావేశంలో టిడిపి కౌన్సిలర్ నాళ్ల సురేంద్ర ప్రశ్నించగా అతి త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుందని పైప్‌లైన్ పనులు పూర్తి కావస్తున్నాయని తెలిపారు.

## మెరిట్ విద్యార్థులకు కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో స్కాలర్‌షిప్‌ల పంపిణీ

**విజయవాడ, ఆగస్టు 14, ప్రభాత'వార్త' :** 2024-25 ఆర్థిక సంవత్సరం లో ప్రభుత్వ పాఠశాలలకు చెందిన మెరిట్ విద్యార్థులకు కెనరా బ్యాంక్ జనరల్ మేనేజర్ కె కృష్ణవేణి పాల్గొని మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్పులందించారు. ఈ సందర్భంగా కెనరాబ్యాంక్ జనరల్ మేనేజర్ పి రవివర్మ




విద్యార్థులకు స్కాలర్‌షిప్పులందిస్తున్న కెనరా బ్యాంక్ జిఎం రవివర్మ, ఇతర ముఖ్య అతిథులు

స్కాలర్‌షిప్పులను బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ అడిష నల్ డైరెక్టర్ బి మల్లిఖార్జున్, కెనరాబ్యాంక్ జనరల్ మేనేజర్ పి రవివర్మ, ఏపి ఎస్‌సి కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విద్యాజ్యోతి స్కాలర్‌షిప్ స్కీం ను తమ కెనరా బ్యాంక్ తరపున నిర్వహిస్తున్నామని, మెరిట్ విద్యార్థులకు ఈ స్కాలర్‌షిప్పు లందించడంద్వారా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల మెరిట్‌ను పెంచడం లక్ష్యంగా తాము కృషి చేస్తున్నామన్నారు.

## గంజాయి పట్టివేత - ఐదుగురు అరెస్టు

**తెనాలి, ఆగస్టు 14 (ప్రభాతవార్త) :** గంజాయి క్రయ విక్రయాలను నియంత్రించే కార్య చరణలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మంత్రి నాదెండ్ల మనోహర్ సూచనల మేరకు కట్టుదిట్టమైన నిఘా చర్యలు చేపడుతూ త్రీటౌన్ పరిధిలో ఇప్పటి వరకు ఆరు గంజాయి కేసులు నమోదు చేసి 45 మందిని అరెస్టు చేయడం జరిగిం దని త్రీటౌన్ సిఐ ఎస్.రమేష్ బాబు పేర్కొన్నారు. గురువారం సాయంత్రం త్రీటౌన్‌లో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో సిఐ రమేష్‌బాబు మాట్లాడుతూ గంజాయి నియంత్రణ నిఘా కార్యచరణలో తమకు లభించిన సమాచారం మేరకు 29వ వార్డు సుల్తానాబాద్ కుమార్ పంప్స్ కాలనీ రైల్వే కరెంటు సబ్ స్టేషన్ సమీపంలో నిషేదిత మాదక ద్రవ్యమైన గంజాయి క్రయ విక్రయాలను గుర్తించి వారిని వలపన్ని పట్టుకున్నట్లు తెలిపా రు. అదుపులోకి తీసుకున్న వివరాలను వెల్లడించారు. ముక్కాముల సంజయ్, కఠికల సాయికుమార్, చిక్కాల గిడి యాస్, మల్లెల వెంకట సుబ్ర మణ్యసాయిలోహిత్, సూర్యతేజ, షేక్ అబ్దుల్ రెహమాన్ లను అదుపులోకి తీసుకున్నారు. మొత్తం ఏడుగురిలో ఇద్దరు పరారైనట్లు సిఐ తెలిపారు. అదే విధంగా ఆరు నెలల క్రితం జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో చోటు చేసుకున్న బంగారం చోరి కేసులోని ముద్దాయిలను గుర్తించి వారి వద్ద నుండి నాలుగు సవర్ల రెండు బంగారు గొలుసులను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. గడచిన ఎన్నికల ముందు చుండూరుకు చెందిన గర్భిణీస్త్రీ ప్రభుత్వ వైద్యశాలలో డెలివరీకి వచ్చిన సమయంలో ఆమె వద్ద నుండి అక్కడ పనిచేసే ఆయ రెండున్న సవర్ల బంగా రు గొలుసును చోరి చేసిం దని, గత 15 రోజుల క్రితం అదే ప్రభుత్వ వైద్య శాలలో విధి నిర్వహణలో ఉన్న నర్సులకు సంబంధిం చిన విశ్రాంతి గదిలో వారికి సంబంధించిన బ్యాగును ఓ బాలిక అపహరించిం దని ఆ కేసులో ఒకటిన్నర సవరు బంగారుగొలు సు చోరి అయినట్లు కేసు నమోదైం దని ఈ రెండు కేసులను అక్కడ సిసి కెమెరాల సహాయంతోనే చేదించా మని సిసి కెమెరాల ప్రాధాన్య తను వివరించారు. గృహాలకు తాళాలు వేసి ఎక్కువ రోజులు వేరే చోటికి వెళ్ళే వారు విధిగా సమాచారాన్ని పోలీసు వారికి తెలియజే యాలని తదను



గుణంగా నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమా వేశంలో ఎఎస్ఐ బి.రమేష్‌బాబు, సిబ్బంది ఉన్నారు.

## నైపుణ్యతకు ఎన్ఎస్‌టిఐల్లో ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ కోర్సు

**అమరావతి, ఆగష్టు 14, ప్రభాతవార్త :** నైపుణ్యాభివృద్ధి వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ భారతదేశ వృత్తిపరమైన శిక్షణా రంగాన్ని విప్లవాత్మకంగా మార్చడానికి నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో కార్యక్రమాలను ప్రారంభించడం గర్వంగా ఉందని, మైక్రోసాఫ్ట్ మరియు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ట్రైనింగ్ మధ్య ఐదేళ్లపాటు విజయవంతమైన భాగస్వామ్యాన్ని జరుపుకుంటున్న సందర్భంగా భారతదేశ యువతను క్లిష్టమైన డిజిటల్ నైపుణ్యాలతో సాధికారత కల్పించేందుకు మేము కట్టుబడి ఉన్నామని మైక్రోసాఫ్ట్ ఇండియా మరియు దక్షిణాసియా ప్రెసిడెంట్ పునీత్ చందోక్ తెలిపారు. ఆ క్రమంలో భారత




ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ రాష్ట్రమంత్రి జయంత్ చౌదరి మాట్లాడుతూ అన్ని ఐటిఐ, ఎన్ఎస్‌టిఐ సంస్థల్లో మైక్రోసాఫ్ట్ ఏఐ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ ప్రోగ్రామ్ 10వేల కంటే ఎక్కువ మంది అభ్యర్థులను లక్ష్యంగా చేసుకుని, 2024 అకడమిక్ సెషన్‌తో దాదాపు 15 ఎన్ఎస్‌టిఐ ఇనిస్టిట్యూట్‌లలో ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ కోర్సును ప్రవేశపెట్టడానికి మద్దతివ్వడం మైక్రోసాఫ్ట్‌తో భాగస్వామ్యం కేవలం సహకారం మాత్రమే కాదని కాలానుగుణంగా విద్యావ్యవస్థ వేగమే ప్రధానాంశమని అన్నారు.

## ఆర్యవైశ్యులు వ్యాపార వర్గాలతో ఎమ్మెల్యే సంఘీభావ పాదయాత్ర

**తిరువూరు, ఆగష్టు 14, ప్రభాతవార్త :** తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఆర్యవైశ్యులకు మరియు వ్యాపార వర్గాల వారికి సంఘీభావంగా తలపెట్టిన పాదయాత్ర.. తిరువూరు పట్టణ పరిసర గ్రామ ఆర్యవైశ్యులు వివిధ వ్యాపార వర్గాల వారు అధిక సంఖ్యలో పాల్గొనగా ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వినాయకుడి గుడిలో గణనాథునికి కొబ్బరికాయకొట్టి ఆశీర్వాదం తీసుకుని ప్రారంభించిన పాదయాత్రలో అడుగడుగున ప్రజలు స్వాగతం పలుకుతూ మధ్య మధ్యలో అనేక వ్యాపార స్తులు షాపుల్లో నుండి బయటకు వచ్చి పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలుకుతూ ఆప్యాయంగా పలుకరిస్తూ తిరువూరు పట్టణ ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని పర్య వేక్షిస్తూ ప్రజల సూచనలు సలహాలు స్వీకరిస్తూ ముందుకు సాగిన పాదయాత్ర ముగింపుగా రాజుపేట శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలదండ వేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్యవైశ్యులను ప్రజలను ఉద్దేశించి తిరువూరు మన వూరు అనే నినాదంతో అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని, అందమైన తిరువూరుని తయారు చేయడానికి మీ సూచనలు సహకారం కూడా అవసరమని అన్నారు.



## మానవత్వాన్ని చాటుకున్న ఆటో డ్రైవర్

### -ల్యాప్‌టాప్,వెండి వస్తువులు పోగొట్టుకున్న మహిళకు తిరిగి అందజేత

**మంగళగిరి, ఆగస్టు 14, ప్రభాతవార్త :** ఓ ఆటో డ్రైవర్ మానవత్వాన్ని చాటుకున్నారు. బుధవారం గుంటూ రు నుంచి మంగళగిరికి ఓ మహిళ ఆటోలో వచ్చింది. ల్యాప్‌టాప్, పలు వెండి వస్తువులు ఉన్న బ్యాగ్‌ను ఆటోలో మర్చిపోయింది. ఆ బ్యాగ్‌ను సురేష్ అనే ఆటో డ్రైవర్ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో అప్పగించాడు కొద్దిసేపటి తర్వాత సదరు మహిళ సైతం పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని తన బ్యాగ్ పోయిందని పట్టణ సిఐ వినోద్‌కుమార్‌ను కలసి ఫిర్యాదు చేసింది. ఆటో డ్రైవర్ సురేష్‌ను పిలిపించిన సీఐ వినోద్‌కుమార్ ఆటో డ్రైవర్ చేతుల మీదుగా ల్యాబ్ టాప్, వెండి వస్తువులును అంద జేయించారు. మానవత్వాన్ని చాటు కున్న ఆటో డ్రైవర్ సురేష్‌కు స్పందించి తక్షణమే ల్యాబ్ టాప్, వెండి వస్తువులను అందజేయించిన సిఐ వినోద్‌కుమార్‌కు మహిళ కృతజ్ఞతలు తెలిపారు.



Vijayawada Municipal Corporation

విజయవాడ నగరపాలక

టెండరు-కం-బహిరంగ వేలము నోటిసు

ఆర్.సి.యన్3-135579/2016 తేది. -08 -2024.

విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన **డా.యన్.టి.ఆర్.పార్కింగ్-కం-కమర్షియల్ కాంప్లెక్స్ నందలి మొదటి అంతస్థులోని ఈ క్రింది తెలిపిన 41 షాపులను టెండరు-కం-బహిరంగ వేలము ద్వారా లీజుకి కేటాయించుటకు టెండర్లు** ఆహ్వానించబడుచున్నవి. యితర వివరములను సత్యనారాయణపురంలోని సర్కిల్-2 కార్యాలయము ఆవరణలో గల ఎస్టేట్ సెక్షన్ నందు ఆఫీసు పనిచేయు వేళలలో పొందవచ్చును.

**మొదటి అంతస్థులోని షాపుల వివరములు:**

| కాంప్లెక్స్ పేరు | షాపు టైపు | కేటాయించ వలసిన షాపుల సంఖ్య | షాపు విస్తీర్ణము చ.అ.లలో (ఒక్కొంటికి) | ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ అప్ సెట్ వాల్యూ (ఒక్కొంటికి) రూ. | టెండరు దాఖలు చేయు సమయములో చెల్లించవలసిన ధరావత్తు మొత్తము (ఒక్కొంటికి) రూ. | నెలసరి అద్దె (ఒక్కొంటికి) రూ. | టెండరు షెడ్యూల్ ఖరీదు (ఒక్కొంటికి) రూ. |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 |
| డా.యన్.టి.ఆర్. పార్కింగ్-కం-కమర్షియల్ కాంప్లెక్స్, ప్రకాశం రోడ్, విజయవాడ. (మొదటి అంతస్థులోని మొత్తము 37 షాపులు ) | S2 Type సింగిల్ షాపు | 1 | 212 | 5,20,765/- | 1,30,191/- | 20,617/- | సింగిల్ షాపునకు రూ.4,000/- + GST @ 18% రూ.720/- = రూ.4,720/- డబుల్ షాపునకు రూ.8,000/- + GST @ 18% రూ.1,440/- = రూ.9,440/- |
| | S1+S2 Type డబుల్ షాపులు | 8 | 356 | 8,74,492/- | 2,18,623/- | 34,621/- | |
| | S3 Type సింగిల్ షాపులు | 10 | 236 | 5,79,720/- | 1,44,930/- | 22,951/- | |
| | S3 Type డబుల్ షాపులు | 20 | 472 | 11,59,440/- | 2,89,860/- | 45,902/- | |

1) S2 Type: సింగిల్ షాపుల నెం.FF90.
2) S3 Type: సింగిల్ షాపుల నెం. FF4, FF6, FF12, FF13, FF15, FF22, FF23, FF29, FF66, FF74 (10 shops).
3) S1+S2 Types:డబుల్ షాపుల నెం.FF78+FF103, FF86+FF95, FF88+FF93, FF89+FF92 (8 shops)
4) S3 Type: డబుల్ షాపుల నెం. FF1+FF54, FF2+FF53, FF3+FF52, FF16 + FF41, FF18+FF39, FF19+FF38, FF20+FF37, FF24+FF33, FF25+FF32, FF26+FF31, FF27+FF30 (22 shops)

టెండరు షెడ్యూల్ జారీ చేయు కాల వ్యవధి: ది.16-08-2024 నుండి 22-08-2024 వరకు (ఉ.11.00 గం.ల నుండి సా. 4.00 గం.ల వరకు)

టెండరు దాఖలు చేయు సమయము: ది. 23-08-2024 ఉ. 11.00 గం.ల నుండి మ.02.00 గం.ల వరకు

బహిరంగ వేలము నిర్వహించు సమయము: ది. 23-08-2024 సా.4.00 గం.లకు

కమీషనరు తరపున.

MN 6 PAGE-GNT:MN 6 PAGE-GNT 01/01/01 9:45 AM Page 1



# పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించాలి : ఎస్పీ

బాపట్ల, ఆగస్టు14,(ప్రభాతవార్త): పంద్రాగస్టు కవాతు ను మరింత సుందరంగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ తుషార్‌డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. బాపట్ల జిల్లాలో పంద్రాగస్టు వేడుకల సందర్భంగా జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించ బోయే పరేడ్ రిహార్స్‌ల్స్ ను బుధవారం ఆయన స్వయంగా పరిశీలించి పోలీస్ అధికారులకు ,సిబ్బందికి పలు సూచనలుఅ ందించారు. ఏఆర్ డిఎస్‌పి ఎస్ చంద్రమోహన్ పెరేడ్ కమాండర్‌గా వ్యవహరిస్తూ పోలీస్ కవాతు రిహార్సల్స్ నిర్వహించారు. రిహార్సల్స్‌లో బాగంగా ముందుగా సిబ్బంది నుంచి ఎస్పీ గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ అదికారులు సిబ్బంది పరెడ్ రిహార్సల్స్ అద్భుతంగా నిర్వహించారన్నారు. గురువారంజరగబోవు పంద్రాగస్టు పరేడ్‌లో ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో పాల్గొని తమ కర్తవ్యాన్ని సమర్థవంతంగా నిర్వహించి మరింత సుందరంగా కవాతు నిర్వహించాలన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొనడానికి వచ్చేటువంటి అతిధులకు,ప్రజా ప్రతినిధులకు ,వీక్షించడానికి వచ్చేసే ప్రజలకు,విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం తలెత్తకుండా సంబందిత శాఖలతో సమన్వయం చేసుకుని తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పరేడ్ సందర్భంగా శాంతిభద్రతలను ఉల్లంఘించే చర్యలు ఏమాత్రం జరగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చెయ్యాలన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగు ముందస్తు చర్యలు తీసుకోవాల న్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ టిపి.విఠలేశ్వర రావు,ఏఆర్‌డిఎస్‌పి ఎస్ చంద్రమోహన్,వేల్ఫేర్ ఆర్ఐ డి శ్రీనివాస రెడ్డి,ఆడ్మిన్ ఆర్ఐ షేక్ మౌలుద్దిన్,పరేడ్ సిబ్బంది ,పాల్గొన్నారు.


పంద్రాగస్టు కవాతను నిర్వహనపై అధికారులకు సూచనలు ఇస్తున్న ఎస్పీ తుషార్‌డూడి

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే చదలవాడ

నరసరావుపేట, ఆగస్టు 14 ప్రభాతవార్త : స్థానిక సత్తెనపల్లి రోడ్డులో గల డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియంలో చేపట్టిన స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అడిషనల్ ఎస్పీతో కలిసి పరిశీలించారు. మహోన్నతమైన దేశ స్వాతంత్ర్య వేడుకల నిర్వహణలో ఎలాంటి


ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు

నిర్లక్ష్యం చూపినా ఉపేక్షించేది లేదన్నారు. కార్యక్రమానికి హాజరయ్యే అతిథులు, సామాన్యుల కు అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు సూచించారు.

**క్రైస్తవ సమాధుల తోటలో సదుపాయాలు కల్పించాలి : ఎమ్మెల్యే అరవింద్‌బాబు:** క్రైస్తవ సమాధుల తోటలో సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అధికారులకు ఆదేశాలిచ్చారు. బుధవారం సమాధుల తోటను పరిశీలించి మాట్లాడారు. మరణించిన వారిని గౌరవించుకోవడం సాంప్రదాయం అన్నారు. సదుపాయాల కల్పన విషయంలో నిర్లక్ష్యం సహించబోనని తెలిపారు. స్మశాన వాటికలకు వచ్చేవారికి అక్కడ ఆహ్లాదకరమైన పరిస్థితి ఉండాలన్నారు. సమాధుల తోటలకు ప్రహరీలు సైతం నిర్మించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ సి.రవిచంద్రారెడ్డి, నాయకులు కొట్టా కిరణ్, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యావత్ జాతికీ గర్వకారణమైన చిహ్నం జాతీయ పతాకం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, ఆగస్టు14,ప్రభాతవార్త:** యావత్ జాతికి గర్వకారణమైన చిహ్నం మన జాతీయపతాకం, ఆ మూడు రంగుల జెండాను ఇంటింటా ఎగురవేసే అవకాశం రావడం అదృష్టం గా భావించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ప్రధానమంత్రి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి జాతీయ సమైక్యత చాటాలని పిలుపునిచ్చారు. గౌరవానికి ప్రతీక అయిన జాతీయజెండాను ఇంటింటిపై ఆవిష్కరించడం ద్వారా ఆదేస్ఫూర్తిని అందరిలో నింపుకున్నట్లు అవుతుందన్నారు. పుట్టిన నేలపట్ల ఒక జాతిగా దేశం అభివృద్ధి పట్ల ప్రజలు



హర్‌ఘర్‌కా తిరంగా కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

మోదీ ఇచ్చిన పిలుపుతో నిర్వహి స్తున్న ఈ కార్యక్రమంతో ఊరు, వాడా కూడా దేశభక్తి భావనను ఎలుగెత్తి చాటే అవకాశం అందరికి వచ్చిందని ప్రత్తిపాటి హర్షం వ్యక్తం చేశారు. బుధవారం హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో బాగంగా పట్టణంలో విద్యార్థులు భారీ ప్రదర్శన నిర్వహించారు. స్థానిక ఆర్‌విఎస్ హైస్కూల్ వద్దనుంచి చౌత్రాసెంటర్, రిజిష్ట్రార్ కార్యాలయం, నరసరావుపేట సెంటర్‌మీదుగా తిరిగి ఆర్‌విఎస్ వరకు జరిగిన భారీ ర్యాలీలో ప్రత్తిపాటి ముఖ్య అతిధిగా పాల్గొని జాతీయజెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు 200 అడుగుల జాతీయ పతాకాన్ని ప్రదర్శనలో ప్రదర్శించారు. అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రతి అంకితభావానికి ఇది ప్రతీకగా నిలుస్తుందన్నారు. అందుకే ఈ కార్యక్రమాన్ని ఏదో ప్రభుత్వాని కి పరిమితం అయినదిగా కాకుండా పౌరులంతా భాద్యతగా తీసుకోవాలన్నారు. ప్రతి ఇల్లు ప్రతిగ్రామం తిరంగ రెపరెపలతో కొత్తకాంతులీనేల తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పొట్రు పూర్ణచంద్ర రావు, పరాంకుశం శ్రీనివాస రావు, తాటిపర్తి జయరామి రెడ్డి, కస్తూరి వెంకటేశ్వర్లు, వి అంజిరాజు, మల్లెల శివనాగేశ్వరరావు, పొత్తూరి బ్రహ్మానందం, ఐతా ప్రసాద్, ఉప్పాల భాస్కరరావు, పులుగుజ్జు మహేష్, నగేష్, ఫణి, జనసేన నియోజకవర్గ కన్వీనర్ తోట రాజారమేష్, టిడిపి రాష్ట్ర నాయకులు షేక్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**వినుకొండ, ఆగస్టు14,ప్రభాతవార్త:** దేశ స్వాతంత్ర్య సమరయోధులు చేసిన పోరాటాలు త్యాగాలు మరువలేనివని ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా పట్టణంలో బుధవారం భారీ జాతీయ పతాకం ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు పాల్గొన్నారు. విష్ణుకుండినగర్ ఎన్నెస్పీ కాల్వ వద్ద నుంచి బస్టాండ్ శివయ్య స్తూపం సెంటర్ మీదుగా జాషువా కళామందిరం వరకు ర్యాలీ సాగింది. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే జీ.వీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో దేశభక్తి భావన పెంపొందేలా హర్ ఘర్ తిరంగా వంటి కార్యక్రమం చేపట్టిన ప్రధాని నరేంద్రమోడీకి ధన్యవాదాలు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని సీఎం చంద్రబాబునాయుడు పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తున్న సందర్భంగా కృతజ్ఞతలు చెప్పారు. దేశాభివృద్ధికి, రాష్ట్రాభివృద్ధికి ప్రతి



పౌరుడు బాధ్యతగా కృషి చేయాలని స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు నాగశ్రీనురాయల్, నిశ్శంకరావు శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు మేడం రమేష్, తెదేపా నాయకులు నాగేశ్వరరావు, జానీ, కిషోర్, ప్రశాంత్, ఎంఈవో జఫ్రుల్లా, ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యం, విద్యార్థులు, పుర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి

**వినుకొండ, ఆగస్టు14,ప్రభాతవార్త:** ఏపీ గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులుగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సదా భార్గవి (ఐఏఎస్)ని ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్, ట్రైబల్ రైట్స్ ఫోరం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. పూలమాలలు, శాలువాతో ఆమెను సత్కరించి, సన్మానించారు. గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆమెకు తెలియజేసి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కరంసి అక్కులప్పనాయక్, మూడావత్ విష్ణునాయక్, కొడావత్ మస్తాన్‌నాయక్, దేవసోత్ వెంకటేశ్వర్లునాయక్, ముత్యం సంపత్‌కుమార్, నరేష్‌నాయక్ పాల్గొన్నారు.



# ఘనంగా ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలు

## - ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు

**సత్తెనపల్లి, ఆగస్టు 14 ప్రభాతవార్త :** మాజీమంత్రి, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ జన్మదినం సందర్భంగా పట్టణంలోని వెంకటేశ్వర గ్రాండ్ నందు నాయకులు, అభిమానులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన జన్మదిన కేక్‌ను కట్ చేసి నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు పంచిపెట్టారు. అలాగే కన్నా పుట్టిన రోజును పురస్కరించుకొని ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని కన్నా ప్రారంభించారు. అనంతరం పలు ప్రాంతాల్లో పేద మహిళలకు చీరలు, వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. అదే విధంగా


జన్మదిన కేక్‌ను కట్ చేస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ


రక్తదానం చేస్తున్న వారిని పలకరిస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

సుమారు ఐదు వేల మందికి అన్నదానం నిర్వహించారు. పట్టణంలోని తాలూకా సెంటర్‌లో ఉన్న అన్న క్యాంటీన్ వద్ద టిడిపి లీగల్ సెల్ అధ్యక్షులు మద్దినేని చలపతిరావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భారీ ఎత్తున బాణాసంచా కాల్చారు. గతంలో ఏ ఎమ్మెల్యేకి నిర్వహించని విధంగా ప్రస్తుత ఎమ్మెల్యే కన్నా జన్మదిన వేడుకలను టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున నిర్వహించారు. కార్యక్రమంలో గుంటూరు నగర మాజీ మేయర్ కన్నా నాగరాజు, యువ నాయకులు కన్నా ఫణీంద్ర, తాళ్ళ వెంకటేష్ యాదవ్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ ఎల్లినేడి రామస్వామి, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు, జనసేన సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు, తాళ్ళూరి మోహన్‌బాబు, మర్రి వెంకట రామిరెడ్డి, సీనియర్ న్యాయవాది కళ్ళం వీర భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర తెలుగుయువత నాయకులు మన్నెం శివ నాగ మల్లేశ్వరరావు, డాక్టర్ పవన్, సయ్యద్ మహబూబ్, షేక్.మస్తాన్‌వలి, పెద కరిముల్లా, పలువురు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# వ్యాపారస్తులు స్వచ్ఛ పొన్నూరుకు సహకరించాలి

## -మునిసిపల్ కమిషనర్ సీఎంఎ నయీం అహ్మద్

**పొన్నూరు, ఆగస్టు 14,ప్రభాతవార్త:** వ్యాపారస్తులు స్వచ్ఛ పొన్నూరుకు సహకరించాలని మునిసిపల్ కమిషనర్ సీఎంఎ నయీం అహ్మద్ కోరారు. పట్టణంలోని వ్యాపార సముదాయాల్లో ఆయన పర్యటించారు. చెత్తా చెదారాలను రోడ్లపై, కాలువల్లో పారవేయకుండా మునిసిపల్ పారిశుధ్య కార్మికు లకు అంద జేయాలని కోరారు. మునిసిపల్ ట్రాక్టర్లకు, పుష్‌కార్టులకు అందిం చాలన్నారు. అందరి సహకా రంతోనే పొన్నూరు స్వచ్ఛ పొన్నూ రుగా ఉంచగలమన్నారు. అనంతరం పెద్ద మురుగు కాలువ లోని సిల్ట్‌ను తొలగించే పనులను ఆయన పరిశీలించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ టివిఎస్ఎన్ ప్రసాద్‌కు పలు సూచనలు చేశారు. మునిసిపల్ కార్మికులు రోడ్లపై చెత్తా చెదారాలను తొలగించడంత సోపాటు రోడ్ల మార్జిన్ల లోని పిచ్చిమొక్కలను తొలగించాలన్నారు. కాలువల్లో సిల్ట్‌ను తొలగించాలన్నారు. అవసరమైన చోట బ్లీచింగ్, సున్నాన్ని పిచికారి చేయాలన్నారు.


వ్యాపరస్తులతో మాట్లాడుతున్న మునిసిపల్ కమిషనర్

# పట్టణంలోని ప్రజలకు ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలి: కమిషనర్

**చిలకలూరిపేట, ఆగస్టు14,ప్రభాతవార్త:** పట్టణంలో మంగళవారం కురిసిన భారీ వర్షానికి అన్ని వీధులలోని మురుగుకాలువలు మూడు అడుగుల ఎత్తున పొంగి వర్షపునీటితో కలిసి రోడ్లపై ప్రవహించాయి. దీనితో కొన్ని వీదులలో కాలువలోని మురుగంతా రోడ్లపై పేరుకు పోయింది. దీనిని పారిశుధ్య సిబ్బంది వెంటనే తొలగించి ప్రజలకు ఎ ఇబ్బందీ లేకుండా చూడాలని బుధవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో పారిశుధ్య అధికారులు, మున్సిపల్ సిబ్బందితో ఏర్పాటుచేసిన అత్యవసర సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, కమీషనర్ చుక్కల గోవిందరావులు ఆదేశించారు. అదేవిధంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని కూడా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు, కౌన్సిలర్లు కోటానాయక్, అల్లాభక్షు, బేరింగ్ మౌలాలి, బిట్రా రాజేంద్ర, పాములపాటి శివకుమారి, జంగా సుజాత, కె లక్ష్మీ తిరుమల, కొత్తకుమారి, కె ప్రమీల, షేక్ నసీమా, మున్సిపల్ సిబ్బంది, ఎఈలు పారిశుధ్య అదికారులు పాల్గొన్నారు.


కౌన్సిల్ హాల్‌లో పారిశుధ్య అధికారులు, మున్సిపల్ సిబ్బంది సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కమీషనర్

# సుపరిపాలన అందించేవిధంగా ప్రణాళికలు : ఎంపీడీవో

**యడ్లపాడు, ఆగస్టు 14, ప్రభాతవార్త :** మండలంలోని అన్ని గ్రామ పంచాయితీలలో సుపరిపాల అందించే విధంగా ప్రణాళికలు రూపకల్పన చేయాలని ఎంపీడీవో వై హనుమారెడ్డి తెలిపారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ అదేశాల మేరకు సర్పంచులు మరియు పంచాయితీ కార్యద ర్శులకు నిర్వహించుతున్న మూడు రోజుల రిప్రెషర్ శిక్షణా కార్యక్రమము ముగింపు సమావేశంలో అయన పాల్గొని ప్రసంగించారు. అయన వివరిస్తూ ప్రతి గ్రామ పంచాయితీ వీధిలైట్ల నిర్వహణపై పలుసూచనలు చేశారు. కార్యక్రమం లో డిపిడిపిని ఎలా తయారు చేసుకోవాలి మరి యు అమలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై క్షుణంగా వివరించటం జరిగింది.

# రాజేష్ కుటుంబానికి అండగా ఉంటా : ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

**మాచర్ల, ఆగస్టు 14 ప్రభాతవార్త:** కుటుంబ కలహాల నేపథ్యంలో క్షణికావేశంలో ఆత్మహత్య చేసుకున్న టీడీపీ కార్యకర్త చక్క రాజేష్ కుటుంబానికి అండగా ఉంటానని శాసనసభ్యుడు బ్రహ్మానందరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు చేరుకున్న రాజేష్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. రాజేష్ చివరి కోరిక ప్రకారం అతని పార్థీవదేహంపై టీడీపీ జెండాను ఉంచి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ టీడీపీ సోషల్ మీడియాలో క్రియాశీలకంగా పనిచేస్తున్న రాజేష్ మరణ పార్టీకి తీరనిలోటన్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ సతీమణి బ్రాహ్మణి సోషల్ మీడియా ద్వారా రాజేష్ కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి పట్టణంలో నిర్వహించిన జాతీయ జెండా ర్యాలీ పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ సోదరభావంతో మెలిగి దేశభక్తి కలిగి ఉండాలన్నారు. అలాగే పట్టణంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో కల్యాణ మండప నిర్మాణానికి ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి శంకుస్థాపన చేశారు. వడ్డెరలకు ఎల్లవేళలా అందు బాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో కొమెర దుర్గారావు, కజ్జం సైదయ్య, యాగంటి మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.



# 16న సోషల్ అడిట్ పై ప్రజావేదిక

యడ్లపాడు, ఆగస్టు 14, ప్రభాతవార్త : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా మండల ప్రజా పరిషత్ యడ్లపాడులోని సోషల్ అడిట్ 16రౌండ్స్‌కు సంబంధించిన 18గ్రామాలలో 1-4-23 నుండి31-3-24 వరకు నిర్వహించిన పనులపై 31-7-24నుండి14-8-24 వరకు సమాజిక తనిఖీ నిర్వహించటం జరిగింది. ఈ సామాజిక తనిఖీలో గుర్తించిన అంశములపై 16వ తేది ఉదయం 10గంట లకు మండల ప్రజా పరిషత్ మండల కార్యాలయ అవరణలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ప్రజావేదిక సమావేశము నిర్వహిం చటం జరుగుతుందని ఎంపీడీవో వై హనుమారెడ్డి తెలిపారు.

# ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ సేవలు అభినందనీయం : ఎమ్మెల్యే

నరసరావుపేట, ఆగస్టు 14 ప్రభాతవార్త : బోధన సరళంగా, విపులంగా ఉన్నప్పుడే నేర్చుకోవాలనే తపన కలుగుతుందని, ఆ దిశగా ప్రయత్నించిన రియాసతి ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. ఈ మేరకు రియాసతి ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ కార్యవర్గ సభ్యులు రూపొందించిన ఉర్దూ బోధన అభ్యసన ఫ్లెక్సీలను ఆయన బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సభ్యుల కృషిని అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే చదలవాడ అరవింద్‌బాబు మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలు బోధనకు ఉపయుక్తంగా ఉండే బోధన సామాగ్రిని తయారు చేసి పాఠశాలలకు అందించడం ప్రశంసనీయమన్నారు. మైనార్టీ విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందన్నారు. బోధన వృత్తి అనేది మహోన్నతమైనదన్నారు. దాన్ని మరింత సరళంగా మార్చేందుకు పడుతున్న తాపత్రయం చిరస్మరణీయం అన్నారు. ఉర్దూ బోధన



సామాగ్రి ఫ్లెక్సీలు డిజైన్ చేసిన రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ముజీబ్ షాహి, పల్నాడు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్ఎం సుభాని, మొహిద్దీన్‌లను ఎమ్మెల్యే చదలవాడ అభినం దించారు. ఈ కార్యక్రమం లో మహమ్మద్ రఫీ, ఆరిఫ్, నాగూర్, అంజద్, హమీద్, జాన్‌సైదా, ఖాజా, హుస్సేన్, కార్తీక్ పాల్గొన్నారు.

# గుర్తుతెలియని మృతదేహం లభ్యం

యడ్లపాడు, ఆగస్టు 14, ప్రభాతవార్త : మండల పరిధిలోని లింగా రావుపాలెం గ్రామ సమీపం లోని పెదనందిపాడు మేజర్ కాల్వలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం. సంఘ టనకు సంబంధించి పోలీసు లు తెలుపుతున్న వివరాల ప్రకారం మృతదేహం గుర్తుపట్టలేని విధంగా ఉందని, సుమారు 30సంవత్సరాలు ఉండే మగ మనిషి పూర్తిగా డీకంపోజ్ అయి బాడీ కాల్వలోనీటి ప్రవాహానికి కొట్టుకు వచ్చిఉంటుందని అనుమానం వ్యక్త పరుస్తున్నారు. మృతదేహం వంటిపై ఎటువంటి బట్టలు ఏమీలేవని, అయితే నాదెండ్ల గ్రామానికి చెందిన దావులూరి జాన్ అనే అబ్బాయి తప్పిపోయినందున వాళ్ళ బంధువులు వెతికే క్రమంలో కాల్వలోని కంపలలో గుర్తించి సమాచారం అందించటం జరిగిందన్నారు.



# ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**మాచర్ల, ఆగస్టు 14 ప్రభాతవార్త:** ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని పట్టణంలోని చక్రధర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కుర్రి సాయిమా ర్కొండారెడ్డి అన్నారు. బుధవారం కళాశాలలో నిర్వహించిన హెచ్ఐవి ఎయిడ్స్ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఎయిడ్స్ మహ మ్మారిని సమాజం నుంచి పారదోలుదామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ కోమలి, కౌన్సిలర్ శ్రీనివాసరావు, డైరెక్టర్ మహేష్‌రెడ్డి, శేషు, యలమంద, దమయంతి, మౌలాబి, మస్తాన్‌బి తదితరులు పాల్గొన్నారు.



# సేంద్రియ వ్యవసాయంతో అధిక దిగుబడులు: ఏడిఏ

**కొల్లివర, ఆగస్టు 14 ప్రభాతవార్త:** సేంద్రియ వ్యవసాయ పద్ధతి ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించటానికి అవకాశం ఉందని ఏడిఏ ఉషారాణి అన్నారు. బుధవారం మండల కేంద్రం కొల్లిపర శ్రేష్ట రైతు ఉత్పత్తిదారుల సేకరణ కేంద్రంలో సుస్థిర




శిక్షణా కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఏడిఏ ఉషారాణి

వ్యవసాయ శిక్షణా కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. మాస్టర్ ట్రైనర్ శ్యామ్‌సుందరరావు అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉషారాణి మాట్లాడు తూ రైతులు నూతన పరిజ్ఞానం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాల న్నారు. శాస్త్రవేత్త మురళి మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి చేయటం అలవాటు చేయాలన్నారు. కార్యక్రమంలో శ్రేష్ట ఏఫ్‌పీసీ ఛైర్మన్ నెర్ల కుటుంబరెడ్డి, డైరెక్టర్ ఉయ్యూరు సాంబిరెడ్డి, నీలగిరి పౌండేషన్ సభ్యుడు రత్తయ్య పాల్గొన్నారు.

# తీవ్రమైన గుండె సమస్య రోగిని కాపాడిన డా.అంజిరెడ్డి హాస్పిటల్స్ వైద్యులు

**నరసరావుపేట, ఆగస్టు 14 ప్రభాతవార్త :** తీవ్రమైన గుండె జబ్బుతో బాధపడుతున్న రోగి ప్రాణాలను పట్టణంలోని డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్స్ వైద్యులుకాపాడారు. స్థానిక వైద్యశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఛైర్మన్ డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కార్డియాలజిస్ట్ డాక్టర్ కోటా శబరిగిరీష్‌లు వివరాలను తెలిపారు. పట్టణానికి చెందిన 75సంవత్సరాల నాగేశ్వరరావు తీవ్రమైన గుండె నొప్పితో గుంటూరు, విజయవాడ వంటి పట్టణాలలోని వైద్యశాలలు తిరిగారు. ఆయనకు సమస్య పరిష్కారం కాలేదు. దీంతో పాటు ఆయనకు 2016లో బైపాస్ సర్జరీ నిర్వహించారు. తిరగి నొప్పి రావటంతోడా. అంజిరెడ్డి హాస్పిటల్స్‌ను వారు కుటుంబసభ్యులు సంప్రదిం చారు. నాగేశ్వరరావు అంగీకరంతో హైరిస్క్ తో కూడిన ఆపరేషన్ చేసి ప్రాణాలు కాపాడారు. రక్తనాళంలో ఫాస్పేట్ పేరుకుపోయి రక్తం సరఫరా ఆగిపోయింది. రోటబ్రేటర్ అనే అత్యధినిక పరికారంతో రోటాబ్రేషన్ పద్ధతిలో డ్రిల్లింగ్‌చేసి పూడిక తొలిగించారు. రోగి ప్రాణాలు కాపాడారు. ఈ సందర్భంగా రోగి నాగేశ్వరరావుతో పాటు వారి కుటుంబసభ్యులు డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్స్ వైద్యులకు కృత ఘ్నతలు తెలిపారు.



# దేశ విభజన భయానకాల స్మారక ధినంగా అగష్టు 14

**యడ్లపాడు, ఆగష్టు 14, ప్రభాతవార్త :** శ్రీ మిట్టపల్లి గ్రూప్ అఫ్ కళాశాలలో దేశ విభజన భయానకాల స్మారక దినంగా అగష్టు 14ను



కళాశాల ప్రిన్సిపాల్ డాక్డర్ ఎస్ గోపి కృష్ణ పర్యవేక్షణలో కళాశాల జాతీయ సేవా సమితి ఫిజికల్ డిపార్టుమెంట్ సంయుక్త అధ్వర్యం లో ఘనంగా బుధవారం నిర్వహించారు. కార్యక్రమము ను ఉద్దేశించి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ గోపి కృష్ణ మాట్లాడుతూ దాదాపు రెండు శాతాబ్దాల పాటు భారతదేశాన్ని తమ కబంధహస్తాల్లో నలిపేసిన బ్రిటీషర్లు పోతూ పోతూ మత ప్రాతిపదిక దేశాన్ని రెండుగా విడగొట్టారని, భారత్‌కు స్వాతంత్ర్యం రావడానికి కొద్ది గంటల ముందే భారతావని రెండు ముక్కలయ్యిందని, స్వాతంత్ర్యానికి కొన్ని గంటల ముందు భారత్ నుంచి పాకిస్థాన్ విడిపోయి ప్రత్యేక దేశంగా అవిర్భవించిందని తెలిపారు. ఎన్ఎస్ఎస్ విభాగాధిపతి యం సుజన్ కుమార్ మాట్లాడుతూ అవిభజన సమయంలో జరిగిన అల్లర్లలో లక్షల మంది ఊచకోతకు గురికాగా కోట్లాది మంది నిరాశ్రయులయ్యారన్నారు. విభజన గాయాలు భారతీయులను దశాబ్దాలుగా వెంటాడుతున్నా యన్నారు. దేశ విభజన నాటి గాయాలను ఎన్నటికీ మరువలేం. మతిలేని భేశషం, హింస, వల్ల కొన్ని లక్షల మంది మన సోదరులు, సోదరీమణులు నిరాశ్రయులయ్యారు. ఎందరో ప్రాణాలను కోల్పోయారు. ఐకమత్యమే మహాబలం అన్న నానుడిని, సామాజిక సామరస్యాన్ని, మానవాళి అభివృద్ధిని బలోపేతం చేసే దిశగా విభజన భయానకాల స్మారక దినం పాటిద్దాం అని విద్యార్థులకు సూచించారు.


# స్వాతంత్ర్య సమరయోధుడు శేషిరెడ్డికి సన్మానం

కొల్లిపర, ఆగష్టు 14 ప్రభాతవార్త: బ్రిటీషు నాటి కాలంలో పోలీసులు మున్నంగి సెంటర్ వద్ద నుండి తన ఇంటి వరకు వరుసగా నిలుచున్న దృశ్యాలు ఇప్పటికీ కళ్ళ ఎదుట మెదులాడుతున్నాయని మున్నంగి గ్రామానికి చెందిన 103 సంవత్సరాల వృద్ధుడు ఆళ్ళ శేషిరెడ్డి చెప్పారు. బుధవారం మండల పరిధిలోని మున్నంగి మండల పరిషత్ పాఠశాల విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుడు శేషిరెడ్డిని ఘనంగా సత్కరించి ఆయన ఆశిస్సులు తీసుకున్నారు. స్వాతంత్ర్యం నాటి విశేషాలను ఆయనను విద్యార్థులు అడిగి తెలుసు కున్నారు. కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయుడు రాము, ఉపాధ్యాయురాలు సోమరౌతు లక్ష్మీకమల పాల్గొన్నారు.



# అమృతలూరు పంచాయతీలో అవకతవకలపై విచారణ

అమృతలూరు, ఆగష్టు 14, ప్రభాత వార్త: అమృతలూరు పంచాయతీ కార్యాలయంలో 2021-22సంవత్సరంలో పలు అభివృద్ధి పనుల్లో



జరిగిన ఆర్థిక అవకతవకలపై రేపల్లె ఇన్‌చార్జీ డిఎల్‌పిఓ నరసింహారావు ఆధ్వర్యంలో సిబ్బంది బుధవారం ఎంక్వారీ ప్రారంభించారు. గ్రామానికి చెందిన వీరగంధం శ్రీనివాసరావు ఈ నెల 9వ తేది టిడిపి ప్రధాన కార్యాలయం గ్రీవెన్స్ లో పంచాయతీలో జరిగిన అవకతవక లపై ఫిర్యాదు చేయగా వారు రేపల్లె డిఎల్‌పిఓ నరసింహారావును ఎంక్వారీ చేయవలసినదిగా ఆదేశాలు జారీచేశారు. దీంతో రికార్డుల పరిశీలన మొదలు పెట్టినట్లు డిఎల పిఎ నరసింహారావు తెలిపారు.

# బదిలి అయిన ఎంపిడిఓకు ఘన సన్మానం

**అమృతలూరు, ఆగస్టు 14, ప్రభాత వార్త:** బదిలీపై వెళుతున్న ఎంపిడిఓ కె.స్వరూపరాణిని ఎంపిపి రాపర్ల నరేంద్రకుమార్, తహాశీల్దార్ కె. నెహ్రుబాబు, డిఎల్‌పిఓ నరసింహారావు, ఎంఇఓ రమేష్‌బాబు, ఎపిఎం రాంబాబు, ఎఓ కె.వాణి, వివిధ పంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శులు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఎన్నికల సమయంలో ఎంపిడిఓగా విధుల చేపట్టిన స్వరూపరాణి చినగంజాం బదిలి అయ్యారు. ఇంతకు ముందు అమృతలూరు ఎంపిడిఓగా పని చేసిన షేక్ మహబూబ్ సుభానీ సాధారణ బదిలీల్లో భాగంగా అమృతలూరు ఎంపిడిఓగా వస్తున్నట్లు సమాచారం.

# విజ్ఞాన్స్ యూనివర్సిటీతో కేంబ్రిడ్జి అవగాహన ఒప్పందం

**పొన్నూరు, ఆగస్టు 14,ప్రభాతవార్త:** ఇంగ్లాండ్ లోని ప్రతిష్టాత్మక కేంబ్రిడ్జి యూనివర్సిటీలోని ఇంగ్లీష్ అసెస్‌మెంట్ విభాగం వారు చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీతో లింగ్వాస్కిల్ సర్టిఫికేషన్ ఇన్ ఇంగ్లీష్ లాంగ్వేజ్‌లో అవగాహన ఒప్పందాన్ని(ఎంఓయూ) చేసుకున్నారని విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ బుధవారం తెలిపారు.


కేంబ్రిడ్జి వర్సిటీతో ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న విజ్ఞాన్స్ యూనివర్సిటీ అధికారులు, యాజమాన్యం

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఓయూకు సంబంధించిన అవగాహన పత్రాలను కేంబ్రిడ్జి యూని వర్సిటీ సౌత్ ఏసియా రీజనల్ డైరెక్టర్ అరుణాచలం, సౌత్ ఇండియా డీజీఎం కార్తి సుబ్రమణియన్‌కు విజ్ఞాన్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ అందించారు. ఈ సందర్భంగా వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ మాట్లాడుతూ కేంబ్రిడ్జి యూనివర్సిటీ వారు లింగ్వాస్కిల్ సర్టిఫికేషన్ ఇన్ ఇంగ్లీష్ లాంగ్వేజ్‌ను ప్రపంచ వ్యాప్తంగా మొట్టమొదటగా తమ యూనివర్సిటీలోనే ప్రయోగాత్మకంగా ప్రవేశ పెడుతున్నారని తెలియజేశారు. పరిశోధనల్లో సహకారం అందించడం, విద్యార్థుల భాషా నైపుణ్యంపై కేంబ్రిడ్జి సర్టిఫికేషన్ పరీక్షల ప్రభావాన్ని అధ్యయనం చేసే ఉమ్మడి ప్రాజెక్టు ఇప్పటికే పురోగతిలో ఉందని వెల్లడించారు. విద్యార్థుల భాషా నైపుణ్యాలను పెంపొందించడానికి, ఉన్నత స్థాయి శిక్షణ, ధృవీకరణను అందించే మిషన్‌ను మరింత ముందుకు తీసుకువెళుతుందన్నారు. కేంబ్రిడ్జి కార్పోరేట్ రిలేషన్స్ రీజనల్ మేనేజర్ పద్మజ శివకుమార్, ఈఎల్‌టీ మేనేజర్ మల్లికార్జునానాయుడు పచిపాల, విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, విజ్ఞాన్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా పంద్రాగస్టు వేడుకలను నిర్వహించాలి

## -బివిపి జిల్లా విభాగ్ ప్రముఖ్ రఘునాథబాబు

**పొన్నూరు, ఆగస్టు 14,ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని దేశభక్తిని చాటాలని ఎబివిపి జిల్లా ప్రముఖ్ రఘునాథబాబు సూచించారు. నిడుబ్రోలు జిల్లా పరిషత్ విద్యార్థుల ఆధ్వర్యంలో రూపొందించిన 78మీటర్ల పొడవైన జాతీయజెండా ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా రఘునాథబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించాలని కోరారు. పాఠశాల నుంచి ప్రారంభమైన జాతీయజెండా ర్యాలీ ఐలాండ్ సెంటర్, కూరగాయల మార్కెట్, గాంధీ బొమ్మ సెంటర్, తాలూకా మీదుగా మునిసిపల్ కార్యాలయం వరకు సాగింది. ఈ కార్యక్రమంలో భారత్ స్కౌట్స్, గైడ్స్ జిల్లా శిక్షణా కమిషనర్ తాటి నరేష్‌కుమార్, ఎబివిపి విద్యార్థులు, టిడిపి నాయకులు బండ్లమూడి బాబూరావు, మున్నంగి సుబ్బారెడ్డి, పఠాన్ అహ్మద్‌ఖాన్, బిజెపి నాయకులు గురుబాలు, భట్టిప్రోలు రామకృష్ణ, గోవాడ వెంకటకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలోని మోడరన్ కాంపెక్స్‌లో ఎ1 ట్రామాకేర్ సెంటర్‌ను ప్రారంభించిన ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, ఆగష్టు14,ప్రభాతవార్త:** పట్టణంలో మోడరన్ కాంప్లెక్స్ అవరణలో ఎ1 ఆర్థో ట్రామాకేర్ సెంటర్‌ను బుధవారం ఉదయం మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు,స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో తొలిసారిగా 24గంటలు పనిచేసే ట్రామాకేర్ సెంటర్‌ను ఏర్పాటుచేసిన డాక్టర్ లావు సతీష్, డాక్టర్ లావు అరుణ, డాక్టర్ గార్లపాటి శివశ్రీకర్, డాక్టర్ లావు ప్రత్యూషలను అభినందించారు. జాతీయ రహదారి ప్రక్కనే ఉన్న చిలకలూరిపేటలోరోడ్డు ప్రమాదాల బారిన పడినవారికి ట్రామాకేర్ సెంటర్ ఎంతో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా వివరించారు. అదేవిధంగా ట్రామాకేర్ సెంటర్‌లోని ఐసియు విభాగాన్ని శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్తిపాటికి ఆగష్టు15నుంచి ప్రారంభం కానున్న అన్నక్యాంటిన్లకు డాక్టర్ లావు సతీష్ దంపతులు రూ 50వేలు చెక్కును అందచేశారు. ఈ కార్యక్రమంలో లక్కీరోడ్‌లైన్స్ అధినేత యండి యూసఫ్ ఆలీ, టిడిపి నాయకులు షేక్ కరిముల్లా, ప్రముఖ రంగస్థల, సినీ కళాకారులు మల్లాది శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పురపాలక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో హర్‌ఘర్ తిరంగా

చిలకలూరిపేట,ఆగష్టు14,ప్రభాతవార్త: పురపాలక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావులు ప్రారంభించారు. పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ తోట వెంకటరమణ, ఎఈలు, పారిశుధ్య అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మెప్మా సిబ్బంది, ఎస్‌హెచ్‌జి గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.




# గణపవరం గ్రామంలో హర్‌ఘర్ తిరంగా ర్యాలీ

నాదెండ్ల,ఆగష్టు14,ప్రభాతవార్త: హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో బాగంగా మండలంలోని గణపవరం గ్రామంలో ఉన్న శ్రీ కెల్లంపల్లి భద్రాచలం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్దులు 365 అడుగుల జాతీయ జెండాను ప్రదర్శించారు. ఈ కార్యక్ర మంలో హైస్కూల్ కు చెందిన 850మంది విద్యార్ధిని, విద్యార్దులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. గ్రామంలోని ప్రజలంతా ఈ ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు.



# విశ్రాంత ఉద్యోగికు జిఎస్టీ శాఖ సత్కారం

**గుంటూరు విద్య,ఆగస్టు 14,ప్రభాతవార్త :** కస్టమ్స్,సెంట్రల్ ట్రస్టు ఎక్సైజ్ శాఖలో గెజిటెడ్ అధికారిగా మూడు దశాబ్ధాల క్రితం ఉద్యోగ విరమణ చేసి,ట్యాక్స్ కన్సల్టెంట్‌గా,న్యాయవాదిగా,హైకోర్టు ట్రాన్స్‌లేటర్‌గా పలు సేవలు అందించి తొమ్మిది పదులు వయస్సు దాటి,ప్రస్తుతం విశ్రాంత జీవనాన్ని కొనసాగిస్తున్న చివుకుల వేంకటేశ్వరరావును కేంద్ర జిఎస్టీ శాఖ, ప్రధాన కార్యాలయంలో పెన్షన్ అదాలత్ సమావేశంలో జీఎస్టీ కమీషనర్ సాదు నరసింహారెడ్డి ని దుశ్శాలువా,జ్ఞాపిక, ప్రశంసా పత్రంతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సెంట్రల్ ఎక్సైజ్ పెన్షనర్ల సంఘం నాయకులు టి.వివేకానంద,గద్దె తిలక్,గుమ్మడి సీతారామయ్య చౌదరి,పి.వి.సత్యనారాయణ, పి.కోటేశ్వర రావు,కె.సామ్రాజ్యం పాల్గొన్నారు.



# దేశభక్తిని చాటేలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు

## - ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా రెపరెపలాడాలి - జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు

**నరసరావుపేట, ఆగస్టు 14 ప్రభాతవార్త :** ఆజాదికా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు అన్నారు. జాతీయ సమైక్యతను చాటి చెప్పేలా ప్రతి పౌరుడు తన ఇంటి పైన మువ్వన్నెల జెండా ను ఎగురవేయాలని కోరారు. బుధవారం కలెక్టర్ హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలపై టెలికాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. అన్ని పాఠశాలల్లో పిల్లలతో ప్రతిజ్ఞ చేయించి జాతీయ జెండాలను చేతపట్టి ర్యాలీలు నిర్వహించాలని, వాటి ఫోటోలను తీసి హర్ ఘర్ తిరంగా వెబ్‌సైట్ నందు అప్లోడ్ చేయాలని జిల్లా విద్యాశాఖాధికారికి సూచించారు. పంచాయితీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ప్రిత పంచాయితీలో జాతీయ సమైక్యత పై పోటీలు నిర్వహించాలన్నారు. మండల ప్రధాన కేంద్రాల్లో, అన్ని ఇంజనీరింగ్ కళాశాలల్లో సేల్ఫీ పాయింట్లను ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరూ సేల్ఫీ దిగి ఫోటోను వెబ్‌సైట్ నందు అప్లోడ్ చేయాలని మండల అధికారులకు, కళాశాలల యాజమాన్యాలకు తెలిపారు. అదే విధంగా మున్సిపాల్టీలలో, బస్టాండ్‌లలో, రైల్వేస్టేషన్ వద్ద ప్రాముఖ్యత ఉన్న కూడళ్ళలో సేల్ఫీ పాయింట్లను ఏర్పాటు చేయాలని, ఫోటోలు దిగి అప్లోడ్ చేసేలా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్లను కలెక్టర్ అరుణ్‌బాబు ఆదేశించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో డిఆర్ఓ వినాయకం, మున్సిపల్ కమిషనర్ సి.రవిచంద్రారెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# అవార్డులకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి

**బాపట్ల,ఆగస్టు14,ప్రభాతవార్త:** ఇన్స్పైర్ అవార్డులకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళీ తెలిపారు.స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జాతీయస్థాయి ఇన్స్పైర్ అవార్డులకు సంబందించిన గోడప్రతులను అవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకట మురళీ మాట్లాడుతూ విద్యార్దులలో సృజనాత్మకతను వెలికి తీయాలన్నారు. విద్యార్థులు వినూత్న అలోచనలతో అడుగులు ముందుకు వేయాలన్నారు. విద్యార్థులు అవిష్కరించే నూతన ప్రయోగాలను ఇన్స్పైర్ అవార్డుల వెబ్‌సైట్‌లో నమోదు చేయాలన్నారు. సెప్టెంబర్ 15వ తేది వరకు విద్యార్థులు తమ ప్రయోగాల వివరాలను అన్‌లైన్‌లో నిక్షిప్తం చేయవచ్చునన్నారు.జాతీయ స్థాయిలో ప్రయోగాలు ఎంపికైన విద్యార్థులకు రూ.10వేల నగదు బహుమతి ఉంటుందన్నారు. 2022 వ సంవత్సరంలో బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం నుంచి ఒక విద్యార్ది ఎంపికై బహుమతిపొందారన్నారు. ఇటువంటి వినూత్నమైన ప్రయోగాలు విస్తృతంగా ముందుకు రావాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు,జిల్లా ఇన్‌చార్జి డిఈవో జి.వెంకటేశ్వర్లు,ఆర్డీవో జి.రవీందర్,జిల్లా సైన్స్ అధికారి ఎండి సాధిక్,తదితరులు పాల్గొన్నారు.



# పురాణా కాలక్షేప మండపానికి శంఖుస్థాన చేసిన ఎమ్మెల్యే వేగేశన

**బాపట్ల,ఆగస్టు14,ప్రభాతవార్త:** శ్రీ సువర్చల సమేత ప్రభాత అంజనేయస్వామి దేవాలయంలో జీర్ణోదారణ కార్యక్రమంలో బాగంగా పురాణా



కాలక్షేప మండప నిర్మాణానికి బుధవారం బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన అంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు జి.శ్రీనివాసరావు,తెలుగుదేశం,జనసేన,బిజేపి నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీమేధలో ఫ్రెషర్స్ డే వేడుకలు

గుంటూరు విద్య,ఆగస్టు 14,ప్రభాతవార్త : శ్రీమేధా ఫ్రెషర్స్ డే వేడుకలను విద్యార్థులు ఆనందోత్సాహాల నడుమ కోలాహలంగా నిర్వహించారు.స్థానిక ఏటిఏ కళ్యాణమండపంలో నిర్వహించిన కార్యక్రమాన్ని సంస్థచైర్మన్ అన్నా నందకిషోర్ డైరెక్టర్ అన్నా శ్రీలక్ష్మీ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. వేడుకలకు ప్రత్యేక అతిధిగా మోటివేషనల్ స్పీకర్ అయ్యప్ప మాట్లాడుతూ ఉలి దెబ్బలకు ఓర్చుకున్న రాయి దైవశిల్పంగా మారి పూజలందుకున్నట్లు విదాౄభ్యాసం సమయంలోగురువులు బోధనను అనుసరించినట్లేతే జీవితంలోఉన్నతస్థాయిని చేరుకుంటారన్నారు.సిఎంఏ ఫౌండేషన్ ఫలితాల్లో ఆలిండియా మొదటి ర్యాంకులు సాధించిన అన్నా ధీరజ్,షేక్ ఇర్ఫాన్‌లకు జాౖపికలను బహుకరించి దుశ్శావాలువాలతో ఘనంగా సత్కరించారు.సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ప్రజుచేసిన భరత నాట్యం ఆహుతులను అలరించింది.వివిధ గ్రూపుల విద్యార్థులు చేసిన నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో శ్రీమేధ అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధిపై దృష్టి సారించాలి ఎంపీడీఓ ప్రసాదరావు

వెల్దుర్తి, ఆగస్టు 14 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు మూడోరోజు శిక్షణా తరగతులు జరిగాయి. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కల్లం రామాంజిరెడ్డి మాట్లాడుతూ సర్పంచులు, పంచాయతీ సెక్రటరీలు పారదర్శకంగా పనిచేస్తేనే గ్రామాల అభివృద్ధి సాధ్య పడు తుందన్నారు. ఒకరి కొకరు సహకరించుకుంటూ ప్రభుత్వం నిర్దేశిం చిన పనులను సక్రమంగా చేసు కోవాలని సూచించారు. ఎంపీడీఓ ప్రసాదరావు శిక్షణ తరగతులు ముగింపు సభలో మాట్లాడుతూ తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, డంపింగ్ యార్డుల నిర్వహణ తదితర అంశాలపై అవగాహన కలిగి గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డీ మకట్‌లాల్, రిసోర్స్ పర్సన్స్, సర్పంచులు, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.



# పట్టణంలో మూడు అన్న క్యాంటిన్లు

**చిలకలూరిపేట,ఆగష్టు14,ప్రభాతవార్త:** పట్టణంలో మూడు చోట్ల పేదవాడికి 3 పూటలా నాణ్యమై ఆహారాన్ని రూ5కే అందించే అన్న క్యాంటిన్లను గురువారం స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించనున్నారు. గడియారస్తంభం సెంటర్, పురుషోత్తమపట్నం సెంటర్, నరసరావుపుట సెంటర్ వద్దనున్న మూడు అన్నక్యాంటిన్లను ప్రత్తిపాటి ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలంతా పాల్గొనవలసినదిగా టిడిపి కార్యాలయ అధికార ప్రతినిధి మురకొండ మల్లిబాబు బుధవారం తెలియచేశారు.




# ప్రభుత్వ మెనూ ఎందుకు అమలు చేయడం లేదు!

## కస్తూరిభా గాంధీ పాఠశాల ప్రిన్సిపల్‌పై ఆగ్రహం వ్యక్తం చేసిన సీనియర్ సివిల్ జడ్జి

కారంపూడి, ఆగస్టు 14 ప్రభాతవార్త: ప్రభుత్వం విద్యార్థుల కోసం మెనూ అమలు చేస్తే ఎందుకు పాటించడం లేదని గురజాల సీనియర్ సివిల్ జడ్జి వై.శ్రీనివాసరావు అన్నారు. చేశారు. రిజిస్టర్‌ను పరిశీలించి సంతకాలు లేకపోవడంపై ఎందుకు సంతకాలు చేయలేదని ప్రిన్సిపల్‌ను ప్రశ్నించారు. 240 మంది విద్యార్థినులు ఉన్న కస్తూరిభా గాంధీ పాఠశాలలో



బుధవారం హైకోర్టు ఆదేశాల మేరకు న్యాయ అవగాహన సదస్సు కారంపూడిలో నిర్వహించారు. తొలుత కారంపూడి తండాలో వితంతు పింఛన్లు అర్హులైన అందరికీ అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అందనివారికి అందే అవకాశం కల్పిస్తామన్నారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి మందులు పంపిణీ చేశారు. కస్తూరిభా గాంధీ పాఠశాలలో సమస్యలు తెలుసుకున్నారు. గత ప్రభుత్వంలో ఉన్న మెనూ ఇప్పటికీ పాఠశాలలోనే ఏర్పాటు చేయడం ఎందుకు తొలగించలేదని నూతన ప్రభుత్వం విద్యార్థుల కోసం మెనూ సానుకూలంగా ఉందని ఆయన తెలిపారు. విద్యార్థుల గదుల్లో ఫ్యానులు తిరగకపోవడం, కిటికీలకు మెస్ లేకపోవడం, కోడిగుడ్లు బరువు తక్కువగా ఉండటంతో ఆగ్రహం వ్యక్తం ఇరుకైన గదుల్లోనే కింద పడక ఉండటం వల్ల ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఆర్ఓ ప్లాంటును తనిఖీ చేసి విద్యార్థినుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పద్ధతులు మార్చుకోవాలని, లేకుంటే చర్యలు తప్పవని, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. భవిత పాఠశాలకు వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. వారికి పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె.వి.వి. సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.శ్రీనివాసరెడ్డి, లాయర్లు కొంగర హరిసత్యనారాయణ, మస్తాన్, బూసా రామాంజనేయులు, ఎంపీడీఓ ఘంటా శ్రీనివాసరెడ్డి, ఎంఈఓ రవికుమార్, కార్యదర్శి కసిన్యా నాయక్, వీఆర్వోలు కృష్ణప్రసాద్, పలిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఒప్పిచర్ల సర్పంచ్‌గా తెదేపా నేత పుష్పలత వెంకటశివరావు

**కారంపూడి, ఆగస్టు 14 ప్రభాతవార్త:** మండలంలోని ఒప్పిచర్ల గ్రామ సర్పంచ్‌గా తెదేపా నేత గంగనపల్లి పుష్పలతా వెంకట శివరావు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఎన్నికలు నిర్వహించకుండా వైకాపా నేతలను సర్పంచులుగా ఏకగ్రీవం చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించడంతో వైఎస్సార్‌సీపీకి చెందిన



సర్పంచ్ పదవికి రాజీనామా చేయడంతో పుష్పలతా వెంకటరావు సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. తనను సర్పంచ్‌గా నియమిం చిన ఎమ్మెల్యే జూల కంటి బ్రహ్మారెడ్డికి అభినందనలు తెలిపారు. ఆమెతో పంచాయతీ కార్యదర్శి భూకేశ్వరరెడ్డి ప్రమాణస్వీకారం చేయించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తెదేపా నేతలు హాజరయ్యారు. పుష్పలతా వెంకటశివరావును పార్టీ నేతలు అభినందించారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంగులూరి అంజయ్య, డాక్టర్ కొండపల్లి వెంకటేశ్వరరావు, చప్పిడి రాము, పంగులూరి పుల్లయ్య, మాదల సత్యనారా యణ, కటికల బాలకృష్ణ, ఉన్నం శేషయ్య, పిన్నెల్లి అనంత రామయ్య, గోళ్ల సురేష్‌యాదవ్, జనసేన పార్టీ నేత కేసానుపల్లి కృష్ణబాబు పాల్గొన్నారు.

# రూరల్ ఎస్.ఐ.గా లేఖ ప్రియాంక

నరసరావుపేట, ఆగస్టు 14 ప్రభాతవార్త : నరసరావుపేట రూరల్ స్టేషన్ ఎస్.ఐ.గా కె.లేఖ ప్రియాంక బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఆమె సాధారణ బదిలీల్లో భాగంగా తుళ్ళూరు ట్రాఫిక్ నుండి నరసరావుపేట రూరల్ పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ.గా వచ్చారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. లేఖ ప్రియాంక మాట్లాడుతూ గ్రామాలలో ఎలాంటి అల్లర్లు జరగకుండా శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు.



# హర్ ఘర్ తిరంగా సెల్ఫీ పాయింట్‌ను ప్రారంభించిన డీఆర్ఎం

**గుంటూరు టౌన్,ఆగస్టు 14,ప్రభాతవార్త :** గుంటూరు రైల్వే స్టేషన్‌లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బుధవారం ఉదయం గుంటూరు రైల్వే డిఆర్ఎం ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్‌లో సెల్ఫీ పాయింట్ ను డిఆర్ఎం రామకృష్ణ ప్రారంభించారు.కార్యక్రమంలో అధికారులు,కార్మికులు,ప్రయాణీకులు తదితరులు పాల్గొన్నారు.



# ఈశ్వర్‌లో "నషా ముక్త్ భారత్ అభియాన్"

**నరసరావుపేట, ఆగస్టు 14 ప్రభాతవార్త :** స్థానిక ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో పొగాకు, గుట్కా, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, మత్తుకు అటవాటు అయిన వారి ప్రవర్తన వింతగా ఉంటుందని, విద్యార్థులు జాగ్రత్తలు తీసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ జి.నాగమల్లేశ్వరరావు అన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ షేక్.కరీమ్ మొహిద్దీన్, డైరెక్టర్ మస్తాన్‌షరీఫ్‌లు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలను తీసుకోవడం వల్ల కేంద్ర నాడీ వ్యవస్థ పై పని చేసి శరీర అవయవాలతో పాటు మెదడు పై ప్రభావం చూపిస్తాయన్నారు. ఉదాహరణకు చేతిలో ఫోన్ లేకపోయినా ఫోన్ ఉన్నట్లు ఊహించుకోవడం, కిటికీలను ద్వారాలుగా భావించడం, లేని మనుషులను ఉన్నట్లుగా ఊహించుకోవడం లాంటివి జరుగుతూ ఉంటాయని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ హెచ్.గంగాధరరావు, ఎన్ఎస్ఎస్ యూనిట్ వాలంటీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే కన్నా జన్మదిన వేడుకలు


**సత్తెనపల్లి, ఆగస్టు 14 ప్రభాతవార్త :** పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి గుడి దగ్గరలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు మంగళవారం దాత ఆలా పవన్ కళ్యాణ్ సహకారంతో అమ్మ చేయూత


విద్యార్థినీ విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

ఛారిటబుల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మాజీమంత్రి, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పీటీసీ సభ్యులు మర్రి వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో పాటు చిన్నతనం నుండే ఉన్నత లక్ష్యాలను అలవర్చుకోవాలన్నారు. ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మదమంచి రాంబాబు, బొల్లవరం ఎంపిటిసి కళ్ళం విజయభాస్కర్‌రెడ్డి, రెడ్డిగూడెం మాజీ ఎంపిటిసి ఉప్పలపాటి షేక్.నాగుల్‌మీరా, నల్లగొర్ల శ్రీనివాసరావు, ఈమని నాగరాజు, ఆలా మల్లయ్య, ఆలా సుబ్బారావు, సంస్థ ప్రెసిడెంట్ కుమ్మరి దస్తగిరి, సంస్థ సభ్యులు గొట్టం వెంకటేష్, చింకా అంకమ్మరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏటుకూరు లో మొక్కలు నాటే కార్యక్రమం

**గుంటూరు విద్య,ఆగస్టు 14,ప్రభాతవార్త :** అమ్మపేరుతో ఒక మొక్క నాటే కార్యక్రమం గుంటూరు రూరల్ ఏటుకూరులో కార్యక్రమం జరిగింది.పత్తిపాడు నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కన్నా రవి దేవరాజు ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా కన్నా రవిదేవరాజు మాట్లాడుతూ సస్యరక్షణతో పర్యావరణ పరిరక్షణ



జరుగుతుందని మన భారత ప్రధాని పిలుపుమేరకు యావత్ భారతదేశం అంతా కూడా ప్రతి వ్యక్తి కూడా ఒక్క మొక్కను నాటితే కాలుష్య నివారణ జరుగుతుందని కాబట్టి ప్రతి ఒక్కరూ కూడా ఒక మొక్కను నాటి పర్యావరణాన్ని రక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు.కార్యక్రమంలో 16వ డివిజన్ గుంటూరు కార్పోరేటర్ దాసరి లక్ష్మీదుర్గ,హనుమాన్ గాయత్రి శక్తి పీఠాధిపతి విశ్వయోగి శ్రీనివాస్ ప్రభుస్వామి,తన్నీరు రామకృష్ణ,తన్నీరు రవి,మహేష్, శ్రీనివాసరావు, కన్నా మార్కండేయులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కన్నా జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు

సత్తెనపల్లి, ఆగస్టు 14 ప్రభాతవార్త : ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ జన్మదినం సందర్భంగా పట్టణంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. గుంటూరు శ్రీనగర్‌లోని మాతృశ్రీ వృద్ధుల ఆశ్రమంలో టిడిపి నాయకులు కొర్రపాటి సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే కన్నా తనయుడు, గుంటూరు మాజీ మేయర్, టిడిపి నియోజకవర్గ యువ నాయకులు కన్నా నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి వృద్ధులకు అన్నం వడ్డించారు. అలాగే వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో బడి, గుడి, విద్య, ఉపాధి, వైద్యం, రోడ్లు, పెదకూరపాడులో అనేక లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు, గుంటూరు పశ్చిమలో దక్షిణ భారతదేశంలోనే అతి పెద్ద రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం, దళితులకు అంబేద్కర్ భవన్ కోసం రూ.5 కోట్ల నిధులు, ముస్లిం మైనార్టీలకు షాదీఖానా, క్రైస్తవులకు కమ్యూనిటీ హాల్స్, నిరుపేదలకు ఇళ్ళ స్థలాలు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలకు కన్నా లక్ష్మీనారాయణ బాటలు వేస్తున్నారన్నారు. తాను గుంటూరు నగర మేయర్‌గా మారుమూల వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సౌకర్యాలతో గుంటూరు నగర అభివృద్ధికి కృషి చేశానని ఈ సందర్భంగా కన్నా నాగరాజు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీయస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్, టిడిపి నాయకులు కొర్రపాటి సురేష్, జాతీయ మాలమహానాడు జిల్లా అధ్యక్షులు ఈమని చిట్టిబాబు, యానాది హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు తిరువీధుల శంకర్‌ప్రసాద్, టిడిపి ఎస్టీ నాయకులు టైగర్ ప్రసాద్, బిసి నాయకులు మల్లాల లక్ష్మీనారాయణ, మాలమహానాడు గుంటూరు నగర నాయకులు కాలే ఏడుకొండలు, దర్శి చిన్న దుర్గారావు, మల్లిఖార్జునరావు, బొంతా నాగరాజు, ఆదినారాయణ, కాలనీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కారంపూడి ఎస్సైగా వాసు

కారంపూడి, ఆగస్టు 14 ప్రభాతవార్త: కారంపూడి ఎస్సైగా ఎం.వాసు బుధవారం బాధ్యతలు చేపట్టారు. నిజాంపట్నం ఏరియా మెరైన్ ప్రాంతంలో విధులు నిర్వహించి సాధారణ బదిలీల్లో కారంపూడికి వచ్చారు. ఇప్పటి వరకు ఎస్సైగా షేక్ అమిర్ విధులు నిర్వహించారు. ఎస్సై వాసును పలువురు పార్టీ నేతలు, అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు.

# 'ఆయ్' ప్రి రిలీజ్ ఈవెంట్

నార్నే నితిన్, నయన్ సారిక లు హీరో హీరోయిన్లు జిఎ2 పిక్చర్స్ బ్యానర్‌లో అల్లుఅరవింద్ సమర్పణలో బన్నీ వాస్, విద్యా కొప్పినీడు నిర్మాతలుగా వస్తోన్న చిత్రంఆయ్. ఈ సినిమాకు అంజి కె మణిపుత్ర దర్శకత్వం వహించారు. నేడే ఈ చిత్రం విడుదల. ఈ నేపథ్యంలో ప్రి రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హీరో నిఖిల్, హీరోయిన్ శ్రీలీల ముఖ్య అతిథులుగా విచ్చేసి బిగ్ టిక్కెట్‌ను లాంచ్ చేశారు. ఈ ఈవెంట్‌లో అల్లు అరవింద్ మాట్లాడుతూ, ఆయ్ సినిమాను ఆగస్టు 15న సాయంత్రం రిలీజ్ చేయబోతోన్నాం. మా ఈవెంట్‌కు వచ్చిన నిఖిల్, శ్రీలీలకి థాంక్స్, కొడితే పది మంది కింద పడే కథ కాదు కదా? అని అడిగాను. ఏ ఫ్యామిలీనుంచి వచ్చినా ఎవరి కష్టం వారు పడాలి అని ఎన్‌టిఆర్ అన్నారట. అలా నితిన్ ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డారు అన్నారు. హీరో నిఖిల్ మాట్లాడుతూ, స్వయంభు షూటింగ్ వల్ల బయటకు రాలేకపోతోన్నాను. సోషల్ మీడియాలో ఆయ్ సందడి ఎక్కువగా కనిపిస్తోంది. రోడ్డు మీదే ఫుడ్ తింటూ నితిన్ ప్రమోట్ చేశారు. ఓ మంచి సినిమా,యంగ్ టీం ముందుకు వచ్చినప్పుడు సపోర్ట్ చేయాలని ఇక్కడకు వచ్చాను. జాతిరత్నాలు, మ్యాడ్, బేబీమేకర్లు ఇక్కడకువచ్చారు. చిన్నచిత్రం కూడా వందకోట్లు కొల్లగొట్టొచ్చని నిరూపించారు. ఆయ్ కూడా ఆ కోవలోనే బ్లాక్ బస్టర్ అవ్వాలని కోరుకుంటు న్నాను అన్నారు. శ్రీలీల మాట్లా డుతూ, నితిన్ మ్యాడ్ చిత్రం నాకుచాలా ఇష్టం. ఆయ్ చిత్రంలో హ్యూమర్ చాలాఉందని అర్థంఅవుతోంది. నాకు ఇలాంటి చిత్రాలే చాలాఇష్టం. అందుకే అనుదీప్‌తో నెక్ట్స్ సినిమా ఎప్పుడు అని అడుగుతుంటాను. గోదావరి ప్రాంతం, ఆ యాస అంటే నాకు చాలా ఇష్టం. నార్నే నితిన్ మాట్లాడుతూ, మా ఈవెంట్‌కు వచ్చిన సాయి రాజేష్, ఎస్‌కెఎన్, కళ్యాణ్‌శంకర్, అనుదీప్ అన్నకి, నిఖిల్, శ్రీలీలకి థాంక్స్. మా దర్శకుడు మాతో అద్భుతంగా పని చేయించుకున్నారు. నిర్మాతలు బన్నీ వాస్, విద్యా మా సినిమానుఎంతో కేరింగ్‌గా చూసుకున్నాను అన్నారు. నిర్మాత బన్నీ వాస్ మాట్లాడుతూ, నార్నే నితిన్ లేకుంటే ఈ సినిమా ఇక్కడ వరకు వచ్చేది కాదు. ఇది ముగ్గురు కుర్రోళ్ల కథ. ఈ కథ నచ్చి ఆయన ముందుకు వచ్చారు. నితిన్ మా అందరితో ఎంతో చక్కగా కలిసిపోయారు.



# ఇండిపెండెన్స్ డే స్పెషల్ 'డియర్ ఉమ'


తెలుగమ్మాయి హీరోయిన్‌గా, నిర్మాతగా ఒకేసారి ఒక సినిమాకు పనిచేయడం అంటే మామూలు విషయం కాదు. అనంతపురం నుంచి వచ్చిన అచ్చమైన, స్వచ్ఛమైన తెలుగమ్మాయి సుమయా రెడ్డి ప్రస్తుతం ఇండస్ట్రీలో తన సత్తాను నిరూపించుకునేందుకు రెడీగా ఉన్నారు. నిర్మాతగా, హీరోయిన్‌గా, కథా రచయితగా డియర్ ఉమ చిత్రంతో సుమయా రెడ్డి టాలీవుడ్‌కు పరిచయం కానుంది. ఈ చిత్రానికి సాయి రాజేష్ మహదేవ్ దర్శకత్వం వహించారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదల చేసిన పోస్టర్, టీజర్, పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ మూవీ నుంచి వచ్చిన ప్రతీ అప్‌డేట్ ఆడియెన్స్‌లో అంచనాలు పెంచేసింది. మంచి ఫీల్ గుడ్ లవ్ స్టోరీని చూడబోతున్నామని అందరికీ అర్థమైంది. ఈ మూవీతో కథా రచయితగా సుమయా రెడ్డి తన అభిరుచిని చాటుకునేలాఉన్నారు. తాజాగా సుమయా రెడ్డి ఇండిపెండెన్స్ డే సందర్భంగా ఇలా స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం ఈ సినిమా టీం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగాఉంది. త్వరలోనే చిత్రాన్ని ఆడియెన్స్ ముందుకు తీసుకొస్తున్నామని ప్రకటించారు. నిర్మాతగా సుమయా రెడ్డికి ఇది మొదటి చిత్రమే అయినా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఎంతో రిచ్‌గా నిర్మించారు. ఈ సినిమాలో పృథ్వీ అంబర్ హీరోగా నటించారు. ఈ మూవీకి రధన్ సంగీతం అందించారు.



# 'తంగలాన్' మిమ్మల్ని కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్తుంది

వెర్సటైల్ నటనకు చిరునామా చియాన్ విక్రమ్. ఆయన నటించిన శివపుత్రుడు, అపరిచితుడు, నాన్న, ఐ వంటి చిత్రాలెన్నో నటుడిగా,స్టార్‌హీరోగా ఆయన ప్రత్యేకతను చూపించాయి. ఎప్పటికప్పుడు సరికొత్తగా ప్రేక్షకుల్ని అలరించే చియాన్ విక్రమ్ తంగలాన్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఈ చిత్రాన్ని దర్శకుడు పా రంజిత్ రూపొందించారు. నీలమ్ ప్రొడక్షన్స్‌తో కలిసి స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మించారు. ఈ నేపథ్యంలో చిత్రంలోని హైలైట్స్‌ను తాజా ఇంటర్వ్యూలో తెలిపారు చియాన్ విక్రమ్. నేను నటించిన శివపుత్రుడు, అపరిచితుడు, ఐ వంటి మూవీస్ లాగే తంగలాన్ ఒక డిఫరెంట్ మూవీ. ఇదొక ఎమోషనల్ మూవీ. రా కంటెంట్‌తో ఉంటుంది. ఈ స్క్రిప్ట్ చేసిన తర్వాత రంజిత్ ఒక ట్రాన్స్‌లోకి వెళ్లిపోయాడు. సినిమా గ్రామర్ పాటించని సినిమా ఇది అన్నారు. ఈసినిమాలోనూ అలాగే డైలాగ్స్ చెప్పాను. రోజంతా రెస్ట్‌లేకుండా పని చేసేవాళ్లం. ఆప్రాంతంవాళ్లు ఎలాంటి లైఫ్ లీడ్ చేశారో మేమూ అలాంటి పరిస్థితులను ఫేస్ చేస్తూ షూటింగ్ చేశాం. నేను ఇప్పటిదాకా ఇలాంటి మూవీ చేయలేదు. ఇంత కష్టపడి చేయలేదు. దానికి కారణం మా డైరెక్టర్ పా.రంజిత్. ఆయన నా దగ్గరకు ఒక కమర్షియల్ కథ తీసుకురాలేదు. పా.రంజిత్ కెరీర్‌లో కమర్షియల్ మూవీస్‌తో పాటు ఆర్టిస్టిక్ మూవీస్ చేస్తూ బ్యాలెన్స్‌గా కెరీర్ సాగిస్తున్నారు. తన సినిమాలతోనే దర్శకుడిగా ఆయన ఐడియాలజీ, స్పెసాలిటీ చూపించారు. పా.రంజిత్ చేసిన గొప్ప సినిమాల్లో తంగలాన్ ఒకటి అవుతుంది. ప్రేక్షకుల్ని తంగలాన్ తన ప్రపంచంలోకి తీసుకెళ్తుంది. జ్ఞానవేల్ నాకు ఇలాంటి మంచి సినిమా ఇచ్చినందుకు థాంక్స్. ఇది మా కాంబినేషన్‌లో ఫస్ట్ మూవీ ఇకపైనా మేము సినిమాలు చేస్తాం.


హీరో చియాన్ విక్రమ్


ఫారియా అబ్దుల్లా నయా లుక్

# 'సరిపోదా శనివారం' ట్రైలర్ లాంచ్

నేచురల్ స్టార్ నాని, వివేక్ ఆత్రేయ, డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్ పాన్ ఇండియా ఫిల్మ్ సరిపోదా శనివారం విజల్ వర్తీ ట్రైలర్ లాంచ్ చేశారు. టీజర్ సినిమాలోని రెండు ఇంపార్టెంట్ క్యారెక్టర్స్‌ని పరిచయం చేయగా, ట్రైలర్ కాన్ఫ్లిక్ట్‌ని ప్రజెంట్ చేసింది. సిఐ దయానంద్ చిన్న చిన్న కారణాలతో ఇతరులపై దాడి చేసే క్రూరమైన వ్యక్తి. సాధారణ మధ్యతరగతి కుర్రాడైన సూర్య తన చుట్టూ ఉన్న వారికి అన్యాయం జరిగితే సహించలేడు. ఈ ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగే ఇంటెన్స్ వార్‌ని ట్రైలర్ అద్భుతంగా ప్రజెంట్ చేసింది. వివేక్ ఆత్రేయ 2.0 లోడ్ అయ్యింది. గ్రిప్పింగ్ ట్రైలర్ ఇంపాక్ట్ ఫుల్ స్టోరీ మెయిన్ పార్ట్‌ని రివిల్ చేస్తోంది. మొదటి నుంచి చివరి వరకు ఆడియన్స్‌ని కట్టిపడేసింది. నెరేటివ్ అదిరిపోయింది. పెర్ఫార్మెన్స్, టెక్నికల్ వాల్యూస్ ఎక్స్‌ట్రార్డినరీగా ఉన్నాయి. నాని ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్‌తో అదరగొట్టారు. అతని



స్క్రీన్ ప్రెజెన్స్ అద్భుతం అనిపించింది. ఎస్‌జె సూర్య డైనమిక్ పాత్రలో కనిపించారు. ప్రియాంక మోహన్ నాని క్యారెక్టర్ ప్రేమలో ఉన్న కానిస్టేబుల్‌గా ఆకట్టుకుంది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ, సుదర్శన్ థియేటర్ నాకు చాలా స్పెషల్. మీ అందరితో కలిసి ఈ ట్రైలర్ చూడడం చాలా హ్యాపీగా ఉంది. ఈ మంత్ ఎండ్‌కి అదిరిపోతుంది అన్నారు. మీ అందరితో కలిసి సినిమా ఇక్కడే చూస్తాను. మీ అందరి ప్రేమకి థాంక్స్. మీరు ఇలానే ప్రేమ చూపిస్తూ ఉంటే వందశాతం కష్టపడి మీకు మంచి మంచి సినిమాలు ఇవ్వడానికి ప్రయత్నిస్తూను ఉంటాను. ఈ సినిమా నుంచి ఒక డైలాగ్ చెప్పాలంటే, నాకు కోపం వచ్చింది, నాకు కోం వచ్చిందంటే వీళ్లు నా మనుసులు, వాళ్ల సమస్య నా సమస్య. వాళ్ల సంతోషం నా సంతోషం. అందుకే ఈ ఆనందాన్ని సెలబ్రేట్ చేసుకోవడానికి ఇక్కడికి వచ్చాను. ఇక సెలబ్రేటన చేసుకుంటూనే ఉందాం. థాంక్ యూ సో మచ్. ఆగస్టు 29న సరిపోదా శనివారం థియేటర్స్‌లో సెలబ్రేట్ చేసుకుందాం అని అన్నారు. యాక్టర్ ఎస్‌కె సూర్య మాట్లాడుతూ, మీ అందరిని కలవడం ఆనందంగా ఉంది. ట్రైలర్‌కి మించి సినిమా ఉంటుంది. సినిమా సూపర్‌గా వచ్చింది. ఫెంటాస్టిక్ మూవీ. నాని కష్టపడి వచ్చారు. మీ అందరి సపోర్ట్‌తో ఎదిగారు. ఆయన మంచి మనిషి. ఆయన మంచి మనసుకు ఈ సినిమా పెద్ద హిట్ కావాలి అన్నారు. హీరోయిన్ ప్రియాంక మోహన్ మాట్లాడుతూ, చాలా రోజులు మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉంది. నానితో గ్యాంగ్ లీడర్ తర్వాత ఈ సినిమా చేస్తున్నాను. ఆగస్టు 29న అందరూ ఫ్యామిలీతో వెళ్లి సినిమా చూడండి అన్నారు. నిర్మాత వి.వి.దానయ్య మాట్లాడుతూ, సరిపోదా శనివారం సినిమా మైండ్ బ్లోయింగ్. నాని, సూర్య కెమిస్ట్రీ అదుర్స్. సినిమా బ్లాక్ బస్టర్ అన్నారు. హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ, ట్రైలర్ అదిరిపోయింది. డైలాగ్స్ చాలా బావున్నాయి. నాకు చాలా నచ్చాయి. నానా సూపర్‌గా చేశారు. సూర్య స్వాగ్ అదిరిపోయింది. ఆగస్టు 29న ఫీస్ట్ వుంటుంది అన్నారు.

# 'తంగలాన్'కు మ్యూజిక్ చేయడం సంతృప్తినిచ్చింది

చియాన్ విక్రమ్ హీరోగా నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ మూవీ తంగలాన్. ఈ చిత్రాన్ని దర్శకుడు పా రంజిత్ రూపొందిస్తున్నారు. నీలమ్ ప్రొడక్షన్స్‌తో కలిసి స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. తంగలాన్ సినిమాలో పార్వతీ తిరువోతు, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ నేపథ్యంలో యధార్థ ఘటనల ఆధారంగా ఈ సినిమా రూపొందింది. వరల్డ్ వైడ్‌గా నేడే విడుదల అవుతుంది. ఈ నేపథ్యంలో సినిమాకు మ్యూజిక్ చేసిన ఎక్స్‌పీరియన్స్ లేటెస్ట్ ఇంటర్వ్యూలో షేర్ చేశారు టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ జివి ప్రకాష్ కుమార్. తంగలాన్ సినిమా ఆఫర్ నా దగ్గరకు వచ్చినప్పుడు చాలా ఎగ్జైటింగ్ అనిపించింది. తంగలాన్ ఇండియానా జోన్స్ వంటి భారీ మూవీ. ఈ సినిమా స్క్రిప్ట్ విన్నప్పుడు ఈ కథకు ఎలాంటి మ్యూజిక్ అనేది అర్థమైంది. ట్రైబల్ నేపథ్యంగా ప్రీ ఇండిపెండెన్స్ టైమ్‌లో జరిగే స్టోరీ ఇది. ట్రైబల్స్ ఎలాంటి మ్యూజిక్ క్రియేట్ చేస్తారు అనేది ఆలోచించాను. ఆస్ట్రేలియన్, ఆఫ్రికన్ ట్రైబ్స్ క్రియేట్‌చేసే కొన్నిమ్యూజిక్స్ అబ్జర్వ్ చేశాను. ఇలాంటిసినిమాకు మోడరన్ మ్యూజిక్ సెట్ కాదు. ఒరిజినల్‌గా ఆ కథా నేపథ్యానికి తగినట్లు మ్యూజిక్ క్రియేట్ చేశాం. తంగలాన్‌కు మ్యూజిక్ ఇవ్వడంతో నా టీమ్ ఎంతో సపోర్ట్ చేశారు. తంగలాన్ ఒక భారీ సినిమా. ఈ సినిమా కోసం 50 రోజులు రీ రికార్డింగ్ చేశాను. కొన్ని సార్లు రెండు మూడు రోజుల ముందు ట్యూన్ చేయాల్సి వచ్చేది. టైమ్ తక్కువగా ఉండడం ఒక్కటే ఈసినిమాకు మ్యూజిక్ చేయడంలో నేను ఎదుర్కొన్న సవాలు. అయినా పర్ఫెక్ట్ ఔట్‌పుట్ తీసుకురాగలిగాం. దర్శకుడు పా రంజిత్ తన విజన్‌ను నాకు చెప్పాడు. ఆయన విజన్‌ను అర్థం చేసుకుని అందుకు తగినట్లు మ్యూజిక్ చేశాను. సంగీత దర్శకుడిగాతంగలాన్‌కు వర్క్ చేయడం నాకు ఎంతో సంతృప్తినిచ్చింది. తంగలాన్ సినిమా ప్రేక్షకులకు ఒక కొత్త ప్రపంచాన్ని చూపిస్తుంది. నేను మీతో పాటే ఈ సినిమాను బిగ్‌స్క్రీన్ మీద చూసేందుకు ఎగ్జైటెడ్‌గా ఎదురుచూస్తున్నాను. మీరంతా తంగలాన్ చూసి థ్రిల్ ఫీలవుతారని మాత్రం చెప్పగలను. ఏఐ సహా ఎన్నో కొత్తటెక్నాలజీలు మనకు అందుబాటులోకి వస్తున్నాయి. తెలుగులో దుల్కర్ హీరోగా నటిస్తున్న లక్కీ భాస్కర్, నితిన్ హీరోగా చేస్తున్న రాబిన్ హుడ్‌తో పాటు మరికొన్ని ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్స్ చేస్తున్నాను. దిల్ రాజుతో, వైజయంతీ బ్యానర్స్‌లో మూవీస్ చేయాల్సి ఉంది.


మ్యూజిక్ డైరెక్టర్ జివి ప్రకాష్ కుమార్

# 'ది డిజర్వింగ్' పోస్టర్ విడుదల

వెంకట సాయి గుండ ప్రధాన పాత్రలో నటించిన హాలీవుడ్ చిత్రం ది డిజర్వింగ్ చిత్రం నుంచి అధికారిక పోస్టర్ విడుదలైంది. ఈ చిత్రం ముఖ్యంగా చిన్న తనంలో జరిగే పరిస్థితులు, గృహహింస, సైకాలజికల్ సమస్యల వంటి సమాజ సమస్యలపై వినూత్నంగా తెరకెక్కించిన సైకాలజికల్ హారర్ థ్రిల్లర్. కేవలం థ్రిల్లర్ మాత్రమేకాకుండా, గాఢమైన సందేశాన్ని కలిగి ఉంది. ప్రత్యేకమైన జానర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రం ప్రజాదరణ పొందుతుందని మేకర్స్ భావిస్తున్నారు. ఈ చిత్రంలో లీడ్ రోడ్ మూగవాడు కావడం ప్రత్యేక అంశం. దీంతో చిత్రం కథ, కథనం చాలా ఆసక్తికరంగా ఉంటుంది. ది డిజర్వింగ్ చిత్రం ఇప్పటికే ఫ్రాన్స్, టొరంటో, స్వీడన్, నేపాల్, లండన్, నైజీరియా, బెర్లిన్, స్పెయిన్, న్యూయార్క్, కేన్స్, రోమ్ వంటి దేశాల్లో అనేక అవార్డులను గెలుచుకుని అంతర్జాతీయ గుర్తింపులను పొందింది. ఈ చిత్రం బారినసలోనా, స్పెయిన్‌లో జరగబోయే ఒక ప్రధానమైన ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శించబడుతుంది. దాని ద్వారా అంతర్జాతీయంగా మరింత గుర్తింపు పొందుతోంది. ఈ చిత్రంలో నటించిన వెంకట్ సాయి గుండ నటనకు మంచి ప్రశంసలు అందుతున్నాయి. అంతర్జాతీయ వేదికలపై అనేక బెస్ట్ యాక్టర్ అవార్డులను అందుకున్నారు. ఈ చిత్రం 14వ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డుల లో ప్రత్యేకమైన స్థానాన్ని పొందింది. దీంతో ఈ చిత్రంపై అందరికీ మరింత ఆసక్తి నెలకొంది. విడుదలకి ముందుగానే ఎన్నో ప్రశంసలను అందుకోవడం, ఒక తెలుగు వ్యక్తి చిత్రీకరించి, నటించిన హాలీడుడ్ చిత్రానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు రావడం చాలా గర్వకారణం. వెంకట సాయి గుండకు ఎలాంటి సినిమా నేపథ్యంలో లేదు. తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్ పట్టణం నుంచి ఈ స్థాయికి ఎదగడం అనేది సామాన్యమైన విషయం కాదు. అది కేవలం ఆయనకు ఉన్న క్రమశిక్షణ, కథను ప్రపంచానికి చెప్పాలనే పట్టుదల, ఆసక్తి ఇంతవరకు తీసుకొ చ్చాయి. అంతేకాకుండా ఆయన ఆలోచనలకు మద్దతు ఇస్తూ ఆయన వెన్నంటి నడిచే స్నేహితులు విస్మయ్ కుమార్ కోతోపల్లి, తిరుమలేశ్ గుండ్రత్ సాహకారంతో ఈ హాలీవుడ్ చిత్రాన్ని నిర్మించారు.



# 'కన్నప్ప' నుంచి చండుడు క్యారెక్టర్ లుక్ పోస్టర్

డైనమిక్ హీరో విష్ణుమంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' నుంచి ప్రతీ సోమవారం ఒక అప్‌డేట్ వస్తుందని ప్రకటించిన విషయం విదితమే. చెప్పినట్లుగానే విష్ణు మంచు తన చిత్రం నుంచి ప్రతీ సోమవారం ఒక అప్‌డేట్‌ను వదులుతున్నారు. సినిమాలోని విభిన్న పాత్రలను పోషించిన దిగ్గజ నటీనటుల పోస్టర్‌లను రిలీజ్ చేస్తూ క్యూరియాసిటీ పెంచేస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి మధుబాల, శరత్ కుమార్, దేవరాజ్ వంటి వారు పోషించిన పాత్రలకు సంబంధించిన పోస్టర్‌లను రిలీజ్ చేసి అంచనాలు పెంచేశారు. తాజాగా ఈచిత్రంలో నటుడుసంపత్ పోషించిన పాత్రకు సంబంధించిన ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. అడివినే భయాభ్రాంతుల్ని చేసే భీకర జాతి.. నల్ల కనుమ నేలలో పుట్టారు.. మొసళ్ల మడుగు నీరుతాగి పెరిగారు..భిల్ల జాతి అధినేత చండుడు అంటూ భీకరమైన పోస్టర్‌ను రిలీజ్‌చేశారు. నటుడు సంపత్ ఈ క్యారెక్టర్‌లో అందరినీ మెప్పించేలా కనిపిస్తున్నారు. గెటప్‌చాలా కొత్తగాకనిపిస్తోంది. కన్నప్పలో డా.మోహన్ బాబు, మోహన్‌లాల్, ప్రభాస్, బ్రహ్మానందం, బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ భాగమైన విషయంవిదితమే. కన్నప్ప సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చే విజువల్ వండర్‌గా రాబోతోంది. ఎంతో అంకిత భావంతో విష్ణు మంచు కన్నప్ప పాత్రను పోషిస్తున్నారు. మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని ముఖేష్ కుమార్ సింగ్ డైరెక్ట్ చేస్తున్నారు. ఈపాన్ ఇండియా ప్రాజెక్ట్ షూటింగ్ చివరిదశకు చేరుకుంది. త్వరలోనే పూర్తి చేసి ప్రమోషన్ కార్యక్రమాలను పెంచనున్నారు.



# 'వీరాంజనేయులు విహారయాత్ర' ప్రెస్ మీట్

నవరసరాయ డా.నరేశ్ వికె, రాగ్ మయూర్, ప్రియా వడ్లమాని లీడ్‌రోల్స్ నటిస్తున్న హిలేరియస్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ వీరాంజనేయులు విహారయాత్ర. అనురాగ్ పలుట్ల దర్శకత్వం వహించారు. బాపినీడు.బి, సుధీర్ ఈదర సంయుకనతంగా నిర్మిస్తున్నారు. ఇటీవలే విడుదలైన లీజర్, ట్రైలర్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ప్రెస్ మీట్‌లో డా.నరేష్ వికె మాట్లాడుతూ, ఉషాకిరణ్ మూవీస్‌కి శ్రీవారికి ప్రేమలేఖ ఎంత పెద్ద సినిమానో వీరాంజనేయులు విహారయాత్ర అంతపెద్ద సినిమా అవుతుందని అన్నాను. అంతపెద్ద సినిమా కాబట్టి ఈమాట నమ్మకం గా చెప్పగలిగాను. డైరెక్టర్ అనురాగ్ ఈ సినిమాతో తన స్టాంప్ వేసుకుంటాడు. అద్భుత మైన విజువల్స్ ఉంటాయి. నిర్మా తలు చాలా అద్భుతంగా నిర్మించారు. అందరికీ థాంక్స్ అన్నారు. యాక్టర్ రాగ్ మయూర్ మాట్లాడుతూ, ఈ సినిమా చూసినప్పుడు మీ అందరికీ మీ జ్ఞాపకాలు, ఫ్యామిలీ బాండింగ్స్ గుర్తొచ్చాయనే అనుకుంటున్నాను. చాలాఎమోషన్స్‌తో కూడుకున్న సినిమా ఇది అన్నారు. హీరోయిన్ ప్రియా వడ్లమాని మాట్లా డుతూ, అందరికీనమస్కారం, మీకు మా మూవీ నచ్చాలని కోరుకుంటున్నాను. మంచి ఫ్యామిలీ ఎమోషన్ ఉన్న సినిమా ఇది. నరేష్‌తో వర్క్ చేయడం చాలాహ్యాపీగా అనిపించింది. దర్శకుడు అనురాగ్ పాలుట్ల మాట్లాడుతూ, మీడియాకి థాంక్స్‌యూ. ఈ సినిమా మీరే ఫస్ట్ ఆడియన్స్. ప్రేమతో చేసిన సినిమా ఇది. ఇంత మంచి నటులు, టెక్నికల్ టీం దొరకడం నా



15-8Pg5exHMNWJQELKT.qxd:15-8Pg5exHMNWJQELKT.qxd 01/01/01 10:03 AM Page 1





కేంద్ర రైల్వేశాఖా మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో రాష్ట్రమంత్రి కొల్లు రవీంద్ర

# మచిలీపట్నం, రేపల్లె రైల్వే లైన్‌కు మార్గం సుగమం

దశాబ్దాల బందరు వాసుల ఆకాంక్షలను నెరవేర్చండి

ప్రజా రవాణాతో పాటు వాణిజ్య పరంగానూ లాభసాటిగా ఉంటుంది

రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు మంత్రి కొల్లు రవీంద్ర వినతి

**విజయవాడ.ఆగస్టు 14,ప్రభాతవార్తప్రతినిధి** :బందరు ప్రజల దశాబ్దాల కోరిక అయినటువంటి మచిలీపట్నం రేపల్లె మధ్య 45 కిలోమీటర్ల రైల్వే లైన్‌ను పూర్తి చేయాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర విన్నవించారు. డిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రిని కలిసి రైల్వే లైన్ ఏర్పాటు గురించి వినతిపత్రం అందించారు. గత ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేసిందని, ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు. అందులోనూ దశాబ్దాల ఈ ప్రాంత వాసుల కోరికైన రైల్వే లైను కోసం అధిక శ్రద్ధ పెట్టారు. మచిలీపట్నం దశాబ్దాల క్రితమే అంతర్జాతీయ వాణిజ్య వ్యాపార రంగాల్లో కీలకంగా వ్యవహరించింది. ఈ మార్గం పూర్తైతే చెన్నై కలకత్తా మార్గంలో చాలా వరకు ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందని దూరం కూడా 100 కిలోమీటర్లకు పైగా తగ్గుతుందన్నారు. ప్రత్యేకంగా సరుకు రవాణా రైళ్లను విజయవాడ వైపు కాకుండా మచిలీపట్నం వైపుగా మళ్లించడం ద్వారా విజయవాడ రైల్వేస్టేషన్ రద్దీ కూడా తగ్గించుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తైతే పశ్చిమ గోదావరి, కృష్ణా గుంటూరు, ఒంగోలు జిల్లాల పరిధిలోని ప్రజలకు ప్రయాణం సులువుగా మారుతుంది.



# అటాచ్‌మెంట్‌లో ఉన్న భూములు కొనడం ఎంతవరకు సబబు? మంత్రి పార్థసారథి

**విజయవాడ.ఆగస్టు 14,ప్రభాతవార్తప్రతినిధి:** అగ్రిగోల్డ్ వ్యవహారంలోమాజీ మంత్రి జోగి రమేశ్ కుమారుడు అరెస్టవ్వడంలో ఎలాంటి రాజకీయ కక్ష సాధింపు లేదని మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. వైకాపా ప్రతి అంశాన్ని రాజకీయం చేసి లబ్ధి పొందాలనుకోవడం సిగ్గుచేటని అన్నారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. ప్రభుత్వానికి కక్ష సాధించాలని ఉంటే వైకాపా నేతలు బయటికి వచ్చి ఈ విధంగా మాట్లాడతారా అని ప్రశ్నించారు. చట్టానికి ఓసీ, బీసీ అని ఉండదన్నారు. ఈడీ అటాచ్‌మెంట్‌లో ఉన్న తమ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని అగ్రిగోల్డ్ ఫిర్యాదు మేరకే విచారించి చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఆనాడు మంత్రిగా ఉన్న జోగి రమేశ్ అధికార దుర్వినియోగంతో చట్ట వ్యతిరేకంగా భూములు కొని విక్రయించారని మంత్రి పార్థసారథి ఆరోపించారు. జగన్ ప్రభుత్వం సమస్యను పరిష్కరించకుండా అగ్రిగోల్డ్ ఆస్తులు సొంతం చేసుకోవాలని ప్రయత్నించిందని దుయ్యబట్టారు. అగ్రిగోల్డ్ వ్యవహారానికి కులం, మతం, రాజకీయ రంగు పులమాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మొదటి నుంచి రాజకీయ కక్షసాధింపు నిర్ణయాలు తీసుకోవద్దని చెప్తున్నారని తెలిపారు. పేదవాడి కడుపు నింపే అన్న క్యాంటీన్లను ఆనాడు జగన్ కక్షపూరితంగా రద్దు చేయించారని మంత్రి పార్ధసారధి వ్యాఖ్యానించారు.

## తిరుమల సమాచారం

# అందరికీ మంచి జరగాలి

## - సినీనటుడు వరుణ్‌తేజ్ దంపతులు



**తిరుమల,జనవరి 14 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని ,అందరూ సంతోషంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు సినీనటుడు వరుణ్‌తేజ్. లావణ్యత్రిపాఠి తెలిపారు. బుధవారం ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామిని విఐపి బ్రేక్‌లో దర్శించుకుని ఆశీస్సు లందుకున్నారు.

కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలు పలకు వచ్చిన వీరిని చూసేందుకు అభిమానులు ఉత్సాహం చూపారు.

# శ్రీవారి సేవలో తెలంగాణ ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి

**తిరుమల,ఆగస్ట్ 14ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగు ప్రజలంతా సంతోషంగా ఉండాలని వేడుకున్నట్లు తెలంగాణ ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం శ్రీవేంకటేశ్వర స్వామిని కుటుంబంతో కలసి దర్శించుకున్నారు. కానుకలు సమ ర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# కాలినడకన తిరుమలకు మహేశ్‌బాబు కుటుంబం

**తిరుమల,ఆగస్ట్ 14ప్రభాతవార్తప్రతినిధి:** సినీ నటుడు మహేశ్‌బాబు కుటుంబం నమ్రతతో కలసి బుధవారం రాత్రి కాలినడకన తిరుమలకు చేరుకున్నారు. అలిపిరి మెట్లమార్గంలో వీరంతా నడచివచ్చి గురువారం ఉదయం శ్రీవారిని దర్శించుకోనున్నారు.

# వచ్చే ఎన్నికల్లో మనదే విజయం: మాజీ సిఎం జగన్

**విజయవాడ.ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల ముందు ఎన్నో హామీలిచ్చిన సీఎం చంద్రబాబు అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా ప్రజల్ని మోసం చేస్తున్నారని వైకాపా అధ్యక్షుడు జగన్ అన్నారు. ఈ మోసాలే జనాగ్రహానికి దారితీస్తాయని జోస్యం చెప్పారు. వచ్చే ఎన్నికల్లో మనదే విజయం. ఎందుకంటే మనం ఎవరినీ మోసం చేయలేదు. అబద్దాలు చెప్పలేదు అని పేర్కొన్నారు. ఉమ్మడి శాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నేపథ్యంలో మాడుగుల, అనకాపల్లి, చోడవరం నియోజకవర్గాలకు చెందిన జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులతో తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం జగన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు నీరుగారిపోయాయి. గ్రామాల్లో కక్షలు పెంచుతున్నారు. ప్రభుత్వ బడుల్లో టోఫెల్ విధానం తీసేశారు. నేను అధికారంలో ఉండి ఉంటే రైతు భరోసా ఉండేది. పాఠశాలలకు వెళ్తున్న పిల్లల తల్లులకు అమ్మఒడి వచ్చేది. వసతి దీవెన ఇచ్చేవాళ్లం. మత్స్యకార భరోసా, వాహన మిత్ర కూడా ఇచ్చేవాళ్లం. మన ప్రభుత్వ హయాంలో ఆర్థిక సంక్షోభం ఉన్నా సాకులు చూపలేదు.

మాట తప్పకుండా మ్యానిఫెస్టోక అమలు చేశాం. కోవిడ్ మహమ్మారి పీడించినా పథకాలు దాటేయా లని ఆలోచించలేదు అని పేర్కొన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కింద ఒక్క పైసా ఇవ్వడం లేదు. ఇప్పటికే రూ.1600 కోట్లుక బకాయిలు ఉన్నాయి. మార్చిలో ఎన్నికల కోడ్ రావడం వల్ల బిల్లులు ఆపాల్సి వచ్చింది. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతోంది. కక్షలు తీర్చుకునే వారిని ప్రోత్సహించేలా చంద్రబాబు తీరు ఉంది. ఈ ఐదేళ్లూ వేధింపులకు గురిచేస్తారు. అవన్నీ దీటుగా ఎదుర్కోవాలి అని జగన్ అన్నారు.

# శివయ్య సన్నిధిలో 'పాలకోవ ప్రసాదం'

## -పాడిపరిశ్రమ అభివృద్ధికి కేంద్రం నిధులు :మహాజన సభలో ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి,ఆగస్టు 14 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలో పంచభూత లింగాల్లో వాయు లింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తులకు ప్రసిద్ధి చెందిన 'పాలకోవను ప్రసాదంగా' అందించనున్నట్లు శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు.బుధవారం ది శ్రీకాళహస్తి కో ఆపరేటివ్ పాలసరఫరా సంఘం మహాజన సభను చైర్మెన్ మునగాల మధుసూధననాయుడు(చిట్టి) అధ్యక్షతన జరిగింది.ఈ సందర్బంగా అధ్యక్షత వహించిన చైర్మెన్ మధుసూధననాయుడు మాట్లాడుతూ మూడేళ్లుగా వరుసగా కో ఆపరేటివ్ సొసైటీ లాభాల దిశగా సాగుతుందని వివరించారు.ఓ వైపు సంస్థ అభివృద్ధి, మరో వైపు పాడిరైతుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నామన్నారు. గత ఏడాది సంస్థ సాధించిన లాభాల్లో పాడి రైతులకు రూ.65లక్షలు బోనస్ అందించామన్నారు. అలాగే సిబ్బందికి రూ. 15లక్షలు అందించామన్నారు. ఈ ఏడాది రైతులకు రూ.55లక్షలు బోనస్ అందించామన్నారు. ప్రతి ఏడాది రూ.80లక్షలు సాధిస్తున్నామన్నారు. కాగా పాలకోవ తయారికి ప్రత్యేక భవనం నిర్మాణాన్ని రూ.28లక్షలతో పూర్తి చేసినట్లు వివరించారు. చుట్టుపక్కల గ్రామల నుంచి సుమారు 8వేల లీటర్ల పాలను సేకరిస్తున్నామని ఇందులో సుమారు 3వేల లీటర్ల పాలు బయట ప్రవైటు సంస్థలకు అందిస్తున్నామన్నారు. ప్రైవేటు సంస్థలు లీటర్‌కు రూ.32లుచెల్లిస్తున్నారని వివరించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పాడిపరిశ్రమ అభివృద్ధికి దేవస్థానంతో సమన్వయం చేయనున్నట్లు శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి తెలిపారు. తిరుమలేశుని సన్నిధిలో లడ్డు ప్రసాదం ప్రత్యేకం. అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయంలో పులిహోర ప్రసాదం ప్రత్యేకం అలాగే మారుతున్న కాలానుగుణంగా రాబోవు రోజుల్లో 'పాలకొవ ప్రసాదం'గా అందించుటకు నిర్ణయించామన్నారు.ఈ నియోజకవర్గంలో తన తండ్రి గోపాలకృష్ణారెడి పాడిపరిశ్రమ అభివృద్ధికి కో ఆపరేటివ్ సొసైటీని బలోపేతం చేసామన్నారు. మారుతున్న కాలనుగుణంగా సాంకేతికను అమలు చేసి అధిక ఉత్పత్తిని సాధించుటకు పాడి రైతులకు సూచనలిచ్చారు. తాను విదేశాల్లో పర్యటించినపుడు పాలు పితక డానికి బదులు యంత్రాలతో నిర్వహిస్తు న్నారని అధికదిగుబడి వచ్చిందన్నారు.వాటిని పంపింగ్ మిషన్స్ ఉపయోగించటం వల్ల రైతు లకు లాభాలు సాధిస్తున్నట్లు ఎంఎల్ఏ వివరించారు.



# టాస్క్‌ఫోర్స్ ఐజిగా సీనియర్ ఐపిఎస్ అధికారి ఆకే రవికృష్ణ

## అనంతపురం జెసి డి.హరిత పోస్టింగ్ రద్దు

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్త:** సీనియర్ ఐపిఎస్ అధికారి ఆకే రవికృష్ణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోస్టింగ్ ఇచ్చింది. కేంద్ర డిప్యూటేషన్ నుంచి ఏపీకి తిరిగి వచ్చిన ఆయనకు నూతన బాధ్యతలు అప్పగించింది. పోలీసు ఆర్గనైజేషన్ ఐజీగా పోస్టింగ్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో యాంటీ నార్కోటిక్ టాస్క్‌పోర్సుకు బాధ్యతలు చేపట్టవల్సిందిగ ఆదేశాలు ఇచ్చింది. గంజాయి డ్రగ్స్‌ను అరికట్టేందుకు వీలుగా ఏపీలో యాంటీ నార్కోటిక్ టాస్క్‌పోర్స్ పనిచేస్తోంది.రాష్ట్రంలో డ్రగ్స్ అక్రమరవాణా,విక్రయాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో వాటి నియంత్రణకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుంది. అందులో భాగంగా పోలీసు ఆర్గనైజేషన్‌లో యాంటీ టాస్క్‌పోర్స్‌కు ఐజిగా బాధ్యతలను రవికృష్ణకు ఏపీ ప్రభుత్వం అప్పగించింది.ఇక డి.హరితకు అనంతపురం జేసిగా ఇచ్చిన పోస్టింగ్‌ను ఏపీ ప్రభుత్వం వెనక్కి తీసుకుంది.సాధాకణ పరిపాలన శాఖలో రిపోర్టు చేయాల్సిందిగా ఆమెను ఆదేశించింది. ఆమెకు పోస్టింగ్ ఇస్తూ ఇచ్చిన ఉత్తర్వులను ఏపీ ప్రభుత్వం రద్దు చేసింది.పలు అభియోగాల నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందంటున్నారు.

# ఉన్నత చదువుల కోసం సర్టిఫికెట్లు అందేలా చర్యలు తీసుకోండి

## - నకిలీ డ్వాక్రా గ్రూపులతో అక్రమంగా రుణాలు పొందారు

## - 26వ రోజు మంత్రి నారా లోకేష్ 'ప్రజాదర్బార్' కు విజ్ఞప్తులు



**మంగళగిరి, ఆగస్టు 14,ప్రభాతవార్త :** ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తున్న "ప్రజాదర్బార్"కు వచ్చే విన్నపాలను సంబంధిత శాఖలకు పంపి సత్వర పరిష్కారానికి కృషిచేయాలని విద్య, జుఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సిబ్బందని ఆదేశించారు. ఉండవల్లి లోని నివాసంలో 26వ రోజు "ప్రజాదర్బార్"కు మంగళగిరి నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలివచ్చారు. తమ కష్టాలను విన్నవించారు. భూఅక్రమణ సమస్యలపై బాధితుల నుంచి ఫిర్యాదుల ఎక్కువగా వస్తుండంతో సంబంధిత శాఖతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. --కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి లేఖను మంత్రి నారాలోకేష్‌కు అందజేసిన పోస్టల్ అధికారులు ప్రజల్లో దేశభక్తిని పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన హర్ ఘర్ తిరంగా 3.0 కార్యక్రమంలో భాగంగా కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి పంపిన లేఖను, జాతీయ జెండాను మంగళగిరి సబ్ డివిజన్ పోస్టాఫీస్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆర్.రాధాకృష్ణ మూర్తి మంత్రి నారా లోకేష్‌కు అందజేశారు.

# నిన్న ప్రజాదర్బార్ లో విన్నపం.. నేడు సిఎం చేతుల మీదుగా ప్రోత్సాహకం

## - అమెరికా యూత్ ఎక్ఛేంజ్ ప్రోగ్రామ్‌కు ఎంపికైన రాష్ట్ర బాలికలు

## - ప్రతిభావంతులైన విద్యార్థినులకు మంత్రి లోకేష్ చేయూత

**మంగళగిరి,ఆగస్టు 14,ప్రభాతవార్త :** ప్రతిభకు పేదరికం అడ్డుకారాదన్నది రాష్ట్ర విద య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సిద్ధాంతం.రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజాదర్బార్ ద్వారా తమవద్దకు వచ్చే ఎంతోమంది పేద విద్యార్థులకు మంత్రి లోకేష్ ఆపన్న హస్తం అందిస్తున్నారు. తాజాగా అగ్రదేశం అమెరికాలో యూత్ ఎకే స్ఛంజ్ ప్రోగ్రామ్‌కు ఎంపికై ఇద్దరు ప్రతిభావంతులైన బాలికలకు లోకేష్ ఆర్థిక చేయూతనిచ్చి అండగా నిలిచారు.ఆ బాలికలిద్దరికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా రూ.లక్ష ఆర్థికసాయంతోపాటు ల్యాప్ టాప్ లను అందజేశారు.ఈడ్పుగల్లులోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల ఐఐటి,మెడికల్ అకాడమీలో జంగారెడ్డిగూడెంకు చెందిన బందిల సూర్యతేజశ్రీ,రాజమండ్రికి చెందిన నత్తా ప్రదీప్తి ఇంటర్మీడియట్ చదువుతున్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో సంస్కృతి, సాంప్రదాయాలపై అమెరికాలో ఏడాదిపాటు నిర్వహించే స్టడీ టూర్ కోసం యూత్ ఎకే స్ఛంజ్ ప్రోగ్రామ్ కోసం వేలాదిమంది పోటీ పడగా,దేశవా ్యప్తంగా కేవలం 30మంది మాత్రమే ఎంపికయ్యారు.అందులో రాష్ట్రం తరుపున తేజశ్రీ,ప్రదీప్తి ఎంపికయ్యారు. తేజశ్రీ మిచిగాన్ స్టేట్ హాప్కిన్స్‌కు,ప్రదీప్తి కాలిఫోర్నియాలోని మెరిడియన్‌లో యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్‌కు ఎంపికయ్యారు.పేద కుటుంబానికి చెందిన తమ కుమార్తెకు ఆర్థిక సాయం అందించాలని నిన్న ప్రజాదర్బార్‌లో తేజశ్రీ తల్లి వినతిపత్రం సమర్పించింది.విషయం తెలుసుకున్న మంత్రి లోకేష్ వారిద్దరిని బుధవారం సెక్రటేరియట్‌కు పిలిపించి అభినంద నలు తెలిపారు. ప్రోత్సాహకంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా చెరో రూ.1లక్ష ఆర్థికసాయం, ల్యాప్‌టాప్ లను అందించారు.యూత్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమం ద్వారా భారతదేశ సంస కృతి, సాంప్రదాయాల ఔన్నత్యాన్ని ప్రపంచానికి తెలియజేయాలని చంద్రబాబునాయుడు వారికి విజ్ఞప్తి చేశారు.

# హైకోర్టులో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి ఊరట

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** గతేడాది ఫిబ్రవరి 20వ తేదీన గన్నవరంలోని టీడీపీ ఆఫీసుపై దాడి ఘటన జరిగింది. కార్యాలయంలోని ఫర్నిచర్‌తోల పాటు అక్కడ ఉన్న వెహికిల్స్‌ను కూడా ధ్వంసం చేశారు. ఈ దాడికి పాల్పడిన వాళ్లంతా వల్లభనేని వంశీ అనుచరులే అన్నది ప్రధాన ఆరోపణగా ఉంది. ఇప్పటికే వంశీ ప్రధాన అనుచరులను పోలీసులు అరెస్ట్ చేయగా నిందితుల్లో ఎక్కువ మంది మాజీ ఎమ్మెల్యే వల్లభనేనివంశీ పేరు చెప్పడంతో అతడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. దాంతో ముందస్తు బెయిల్ కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టును వంశీ ఆశ్రయించారు.

ఈ పిటిషన్‌పై వాదనలు జరిగాయి. కక్షపూరితంగా కేసు పెట్టారని వంశీ తరపు లాయర్ వాదించగా దాడి వెనుక మాజీ ఎమ్మెల్యే ప్రమేయం ఉందంటూ ప్రభుత్వం తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. ఇక, ఇరువురి వాదనలు విన్న హైకోర్టు ఈ నెల 20వ తేదీ వరకు ఎటువంటి తొందర పాటు చర్యలు తీసుకోవద్దని ఆదేశాలు జారీ చేసింది.

# బిసి సంక్షేమ అధికారుల సమస్యలు పరిష్కరించండి

## - బిసి సంక్షేమశాఖ రాష్ట్ర అధికారుల సంఘం అధ్యక్షుడు మస్తాన్



బిసి సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి పోలా భాస్కర్‌ను కలసిన సంక్షేమ శాఖ అధికారుల సంఘం నేతలు

**సచివాలయం,ఆగస్టు 14,ప్రభాతవార్త :** రాష్ట్రంలో బిసి సంక్షేమ శాఖ అధికారులకు సంబంధించిన సాంకేతిక ఇబ్బందులను పరిష్కరించాలని రాష్ట్ర బిసి సంఘం అధికారుల సంఘం అధ్యక్షుడు మస్తాన్ కోరారు.ఏపి సచివాలయంలో బిసి సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి పోలా భాస్కర్‌ను కలసి సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సంబంధించి డైట్ మెనూ రూ.600 పెంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ముఖ్యంగా 2008బాలుర సంక్షేమ అధికారులు 2011బాలిలక సంక్షేమ అధికారులకు సంబంధించి గ్రేడ్ వన్ అధికారులుగా సీనియార్టీ ప్రకారం పదోన్నత కల్పించాలని వివరించారు.


MINISTRY OF CORPORATE AFFAIRS
GOVERNMENT OF INDIA
IEPF

**ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ మరియు ప్రొటెక్షన్ ఫండ్ అథారిటీ**

**బహిరంగ ప్రకటన**

కంపెనీల చట్టం, 1956/2013 క్రింద ఇన్వెస్టర్‌లు/డిపాజిటర్‌ల ఎవరి షేర్‌లు, చెల్లంపుకాని డివిడెండ్స్, పరిణత పొందిన డిపాజిట్‌లు లేదా డిబెంచర్‌లు వగైరాలు ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ మరియు ప్రొటెక్షన్ ఫండ్‌కు బదిలీ అయినవో వారు ఆన్‌లైన్ రిఫండ్ క్లైమ్ చేయవచ్చు.

IEPF వెబ్‌సైట్ పై అందుబాటులోని సూచనల కిట్ (ఒక PDF ఫైల్) దయచేసి డౌన్‌లోడ్ చేసుకోండి. జాగ్రత్తగా చదివి సూచనలను అనుసరించండి.

**క్లైమ్ ఎలా ఫైల్ చేయాలి?**

1. **MCA వెబ్‌సైట్ (www.mca.gov.in)పై నమోదు చేసుకోండి:** ఒక లాగిన్ ID మరియు V3లో పాస్‌వర్డ్ సృష్టించుకోండి.
2. **IEPF-5 ఫారం యొక్క ఆన్‌లైన్ ఫైలింగ్:** IEPF-5 ఫారం ఆన్‌లైన్ దాఖలు చేసి, మరియు మీ రిజిస్టర్డ్ ఇ-మెయిల్ ద్వారా ముందుగా నింపబడిన ఆటో-జనరేటెడ్ ఇన్‌డెమ్నిటీ బాండ్‌తో సహా ఎక్నాలడ్జ్‌మెంట్ పొందండి.
3. **కంపెనీకి పంపవలసిన ఒరిజినల్ డాక్యుమెంట్‌లు:** ఇతర సపోర్ట్ డాక్యుమెంట్స్‌తోసహా IEPF-5 ఫారం యొక్క పూర్తి సెట్‌ను నోడల్ అధికారి లేదా కంపెనీ యొక్క రిజిస్ట్రార్‌కు కొరియర్ చేయండి. ప్రింట్/ఫొటోకాపీలు అన్నీ స్వయం ధృవీకరణ చేయబడి ఉండాలి.

**సాధారణ సమాచారం**

ఒరిజినల్ డాక్యుమెంట్‌లు స్వీకరించిన, ఆ సంబంధిత కంపెనీ వారి రికార్డుల ప్రకారం ఫైలింగ్ యొక్క 30 రోజులలో క్లైమ్ రూఢీ చేసుకొని, MCA పోర్టల్ పై "ఇ-వెరిఫికేషన్ రిపోర్ట్ (EVR) అప్‌లోడ్‌లో, EVR సిఫార్సుపై ఆధారపడి, క్లైమ్ యొక్క ఆమోదం లేదా తిరస్కారం సూచిస్తుంది. IEPF నిబంధనల ప్రకారం కేస్‌ను అథారిటీ ప్రాసెస్ చేస్తుంది.

హక్కుదారులు వారి క్లైమ్ EVR ఆమోదం లేదా తిరస్కారం విషయం గురించి ఇ-మెయిల్ ప్రకటన పొందుతారు.

**గమనిక:**

- హక్కుదారులు అన్ని అవసరమైన డాక్యుమెంట్‌లు అందుబాటులో ఉన్నప్పుడు మాత్రమే IEPF-5 ఇ-ఫారం ఫైల్ చేయవలసినదిగా సూచించడమైనది.
- IEPF ఫారం-5 ఆన్‌లైన్ ఫైలింగ్ సమయంలో క్లైమెంట్స్ ఇచ్చిన వెరిఫైడ్ కాంట్రాక్ట్ వివరాల నుండి మాత్రమే IEPFA ఎక్నాలడ్జిమెంట్ కమ్యూనికేషన్ ఉంటాయి.
- EVRలో కంపెనీలచే తిరస్కరించబడిన క్లైమ్‌లు మొత్తానికి తిరస్కరింపబడినట్టే.
- క్లైమెంట్స్, వ్యత్యాసాలను సరిదిద్దుకోవడానికి మరియు కొత్త క్లైమ్ SRN ఫైల్ చేయడానికి కంపెనీలను మరియు వారి నోడల్ అధికారులను సంప్రదించవచ్చును.
- క్లైమ్ లేకుండా లేదా చెల్లింపు లేకుండా మిగిలిపోయే పరిస్థితి తొలగింపుకు IEPF అథారిటీ సెక్యూరిటీలలో నామినేషన్ సిఫార్సు చేస్తుంది.

*IEPFA ఎన్నడూ బ్రోకర్/ఏజెంట్/మధ్యవర్తి ఎవరినైనా క్లైమ్‌ల రిఫండ్ పరిష్కారంలో నియమించడానికి ప్రోత్సాహం ఇవ్వదు.

**విషయ పరిజ్ఞానం తెలిసిన ఇన్వెస్టర్, సాధికారతవున్న ఇన్వెస్టర్, తెలివైన ఇన్వెస్టర్**

మా టోల్ ఫ్రీ నంబర్ సంప్రదించండి 1800 114 667 | తదుపరి ఏవైనా విచారణలకు మాకు రాయండి iepf@mca.gov.in

/IEPFAuthority @authorityiepf @iepfa youtube.com/@iepfa8749 iepfauthority

ఎక్కువ మరిన్ని వివరాలకు

CBC 07110/15/0008/2425

15-8Pg6exHMNWJQE.qxd:15-8Pg6exHMNWJQE.qxd 01/01/01 9:28 AM Page 1



# తిరుమల ఘాట్‌రోడ్లలో చిరుతల భయం !

## - ముందు జాగ్రత్తల్లో టిటిడి - రాత్రి 9గంటల తరువాత ద్విచక్రవాహనాలు బంద్



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఇప్పుడు,,,అప్పుడు కాదు....తరచుగా దశాబ్ధకాలంగా తిరుమల కాలినడక మార్గాల్లో, ఘాట్‌రోడ్లలో చిరుతపులుల సంచారం ఎక్కువైంది. ఆహారం కోసం, నీటికోసం అడవులను వదలి ఏకంగా జనావాసాల్లోకి వచ్చేస్తున్నాయి. గతంలో ఘాట్ రోడ్లపై ద్విచక్రవాహనదారులపై దాడులు చేసిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. మూడేళ్ళ క్రిందట కరోనా వైరస్ వ్యాప్తి..లాక్‌డౌన్ సమయంలో ఏకంగా చిరుతపులులు, ఏనుగులు, ఎలుగుబంట్లు, హైనాలు వంటివి తిరుమలకొండపై రోడ్లపై, ఘాట్‌రోడ్లపై సంచారం చేసి స్థానికులను భయభ్రాంతులు చేసిన విషయం విదితమే. తిరుమల నుండి తిరుపతికి దిగే మొదటి ఘాట్‌లో చిరుతపులులసంచారం ఉండటంతో వాహనదారులు భయందోళనకు గురవుతున్నారు. అంతేగాక ఆగస్ట్, సెప్టెంబర్ మాసాలు వన్యప్రాణుల సంతానోత్పత్తికి అవకాశం ఉన్నందున చిరుతపులుల సంచారం కూడా అటవీప్రాంతంలో ఒకచోటునుండి మరోచోటుకు ఘాట్‌రోడ్లపై కూడా సంచరిస్తాయని అటవీశాఖ అధికారులు గుర్తించారు. దీంతో ఉదయం 6గంటల నుండి రాత్రి 9గంటల వరకు మాత్రమే ద్విచక్రవాహనదారులను అనుమతినిస్తున్నారు. ఆ తరువాత పూర్తిగా ఘాట్‌లో ద్విచక్రవాహనాలను ఆపేస్తున్నారు. తిరుమల శేషాచలంఅటవీప్రాంతం మధ్యలో తిరుమల మొదటి, రెండో ఘాట్‌రోడ్డులు ఉన్నాయి. వీటికి ఆనుకునే అలిపిరి, శ్రీవారిమెట్టు నడకమార్గాలు ఉన్నాయి. నాలుగేళ్ళ క్రిందట రెండోఘాట్‌రోడ్లపై వెళ్ళే ద్విచక్రవాహనదారులను వెంబడించి దాడిచేసి గాయపరిచిన ఘటనలు ఉన్నాయి. రెండోఘాట్‌లో చివరిమలుపు వద్ద తిరుమలకు చెందిన ట్రాఫిక్ పోలీసులు, స్థానికులు ద్విచక్రవాహనంలో వెళుతుండగా వెంబడించి దాడిచేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఘాట్‌రోడ్లుపైనా తిరుమలకు వచ్చే, తిరిగి వెళ్ళే భక్తులకు చిరుతల భయం పట్టుకుంది. శేషాచలం అటవీప్రాంతంలో గత ఏడాది వరకు దాదాపు 250వరకు చిరుతపులులు ఉన్నట్లు వాటి పాదాల అడుగుల ద్వారా అటవీశాఖ గణనచేసింది. ఏడాదికేడాది చిరుతల సంఖ్య పెరుగుతోంది. దీనికితగ్గట్లు ఇటీవల వర్షాలు కూడా కురిశాయి. ఆహారం కోసం అడవిలో దారితప్పి ఘాట్‌రోడ్లపై వస్తుంటాయని, ఆ సమయంలో మనుషులు గుంపుగా ఉంటే ప్రమాదం లేదని, అక్కడక్కడా ఇద్దరు ముగ్గురు వస్తుంటే దాడిచేస్తున్నాయనేది టిటిడి అధికారుల అనుమానం. ఈ సమయంలో భక్తుల భద్రతకు తగిన జాగ్రత్తలు తీసుకునేందుకు ఉపక్రమించారు. తిరుమలకు రోజుకు 90వేలమంది వరకు భక్తులు వస్తుంటే ఇందులో ఐదువేలమంది వరకు తిరుమలలో ఉద్యోగులు, స్థానికులు ,పోలీసులు, వ్యాపారులు ద్విచక్రవాహనాల్లోనే ఘాట్‌లో రాకపోకలు సాగిస్తున్నారు.

# త్యాగ ధనుల ఆశయ సాధనకై పునరంకితమవుదాం

## - రైల్వేలో విషాద వదనాల మధ్య దేశ విభజన భయానకాల స్మారక దినం..



రైల్వేలో జరిగిన విభజన భయానకాలస్మారక దినం కార్యక్రమం

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 14 ప్రభాతవార్త** తమ వాణిజ్య, వ్యాపార అవసరాల నిమిత్తం మన దేశానికి వచ్చిన ఆంగ్లేయులు అప్పటి మన దేశ పరిస్థితులను తమ అనుకూలంగా మలుకుని అధికార పగ్గాలు చేపట్టి రెండు శతాబ్దాలపాటు తమ కబంధ హస్తాల్లో మన దేశాన్ని నిఇలిపివేశారని వక్తలు అన్నారు. మన దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో దేశ ప్రజల త్యాగాలను స్మరించుకునేందుకు ఆగస్టు 14న విభజన భయానకాల స్మారక దినం కార్యక్రమం స్థానిక రైల్వే స్టేషన్‌లో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా డిఆర్ఎం యం.విజయ్‌కుమార్, అదనపు డిఆర్ఎం సుధాకర్, సిఎంఎస్ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి తదితరులు మాట్లాడుతూ.. నాటి ఆంగ్ల పాలకులు భారతదేశాన్ని విభజించి పాలించు సూత్రాన్ని అవలంభిస్తూ దేశం విడిచి వెళ్లే సమయంలో సైతం దేశాన్ని రెండుగా చీల్చి విడగొట్టారన్నారు. మన దేశానికి స్వాతంత్ర్యం రావడానికి కొన్ని గంటల ముందే రెండుగా చీల్చి విడగొట్టారని గద్గదస్వరంతో అన్నారు. విభజన సమయంలో సంభవించిన అల్లర్లలో లక్షలాది మంది ఊచకోతకు గురి కాగా, కోట్లాది మంది నిరాశ్రయులయ్యారన్నారు. నాటి విభజన గాయాలు భారతీయులలో నిత్యం వెంటాడుతూనే ఉన్నాయన్నారు. త్యాగ దనుల ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ పునరంకితం అవుదామన్నారు. ఈ సందర్భంగా రైల్వే ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన అప్పటి ఘటనల ప్రదర్శనలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో రైల్వేకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు జయశంకర్ చౌహాన్, మురళీకృష్ణ, మనోజ్, శ్రావణ్‌కుమార్, వీరయ్య, చంద్రశేఖర్, మధుసూధనరావు, ఎం.ఎల్.మీనా, ఆయా విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు, సీనియర్ సబార్డినేట్లు, రైల్వే పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేవుడు మాష్టారు నరసింహారావు కన్నుమూత



**జగ్గయ్యపేట, ఆగస్టు 14 ప్రభాతవార్త :** వేలాదిమంది విద్యార్థులకు ఆంగ్ల విద్యతో పాటు ఆధ్యాత్మిక విద్య, సునిశితమైన జీవన విధానం, సత్య నిర్ధారణ, ఆత్మ పరిశీలన వంటి అమూల్య విషయాలను అత్యంత సులభంగా అవగతమయ్యేట్లు బోధిస్తూ దేవుడు మాష్టారుగా కీర్తి గడించిన విశ్రాంత అధ్యాపకులు కెఆర్ఎల్ నరసింహారావు కన్నుమూశారు. జగ్గయ్యపేట పట్టణంలోని ఎస్‌జివిఎస్ కళాశాలలో హెడ్ఆఫ్ ఇంగ్లీష్ అధ్యాపకునిగా పనిచేసి విశ్రాంత జీవితం గడుపుతున్న నరసింహారావు గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. మనం నిర్వర్తించే బాధ్యతల్లో సమాజ రుణం తీర్చుకోవటం అత్యావశ్యమంటూ యువతలో సేవాధృక్పదాన్ని మేలుకొలిపేవారు. 2001వ సంవత్సరంలో పదవీ విరమణ చేసిన తర్వాత జగ్గయ్యపేట మిట్టగూడెంలో ఒక స ంస్థను స్థాపించి ప్రోపగాండా ఆఫ్ హ్యూమన్ వాల్యూస్, కల్చర్, లిటరేచర్, కెరియర్ గైడెన్స్, ఇండియన్ హెరిటేజ్, అరబిందో సొసైటీ స్థాపించి యువతకు మార్గదర్శకత్వం చేసేందుకు ఎన్నో కార్యక్రమాలను నిర్వర్తించారు.

# రేపు సామూహిక వరలక్ష్మీ వ్రతం: ఘనంగా ఏర్పాట్లు: ఇఓ

**శ్రీకాళహస్తి,ఆగస్టు 14 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని శుక్రవారం నిర్వహించుటకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఇఓ ఎస్‌వియస్ఎన్ మూర్తి బుధవారం తెలిపారు. ఆలయంలో నిర్వహించే ప్రత్యేక ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఓ వివరించారు. గతంకన్నా మిన్నగా ఈ ఏడాది శ్రావణిలక్ష్మీ వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించుటకు చర్యలు తీసుకున్నామని ఇఓ తెలిపారు. మహిళల మనోభావాలతో కూడుకున్న ఈ వ్రతాన్ని భక్తి శ్రద్దలతో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేసామని పేర్కొన్నారు. ఆలయానికి అనుబంధంగా ఉన్న ప్రసన్న వరదరాజస్వామి ఆలయ ప్రాంగణంలో ప్రతి ఏడాది నిర్వహించే సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని ఈ ఏడాది కూడా ఆలయ పునర్నిర్మాణం పనులు జరుగుతున్నందువల్ల ఈ ఏడాది ఆలయానికి సమీపంలోని బ్రహ్మగుడి వద్ద నిర్వహించుటకు నిర్ణయం తీసుకున్నామని ఇఓ ఎస్‌వియస్ఎన్ మూర్తి వివరించారు. ఇక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.గతంలో ఇక్కడ కంచికామకోటి పీఠాధిపతులు ఎన్నో సార్లు చాతుర్మాస వ్రతాలను నిర్వహించి ఈ ప్రాంతాన్ని పునీతం చేసారన్నారు.అలాంటి ప్రదేశంలో ఈ ఏడాది పూజలు ఏర్పాటుచేసామన్నారు. అంతేకాక బ్రహ్మగుడి వద్ద పూజలు జరుపుకున్న వారికి ఆలయంలోని అమ్మవారి దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసామని వివరించారు.శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ఆదేశాలతో మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేపట్టామని ఇఓ తెలిపారు. ఇప్పటికే చలువ పందిళ్ళు ఏర్పాటు చేసామన్నారు. 5వేల మంది హాజరౌతారనే అంచనాలతో ఏర్పాట్ల ను చేపట్టామని వివరించారు.

పూజలు శుక్రవారం ఉదయం 7 గంటల నుంచే ప్రారంభిచుటకు సన్నాహాలు చేస్తున్నామని వివరించారు. ఇక మహిళా భక్తులు వేచి ఉండటానికి ప్రత్యేకంగా ఏర్పాట్లు కుర్చిలు ఏర్పాటు చేసామని వివరించారు.స్థానిక శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి సూచనలతో ఇక్కడ వ్రతాన్ని నోచుకునే మహిళా భక్తులకు వాయనాలు అందించేందుకు కూడా ఏర్పాట్లుచేసామన్నారు. మహిళలు పూజా మండపానికి రావటానికి,బయటకువెళ్ళటానికి రెండు మార్గాలు ఏర్పాటు చేసామని వివరించారు.శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో 'శ్రావణి లక్ష్మీ సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని' కొన్ని దశాబ్దాలుగా నిర్వహిస్తున్నారని తెలిపారు.

# ప్రయాణికుల భద్రతా, రక్షణ మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం

## - రైల్వే జిఎం స్వాతంత్ర్య దినోత్సవ సందేశం



**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 14 ప్రభాతవార్త** రైలు ప్రయాణికుల భద్రత, రక్షణ, మౌలిక సదుపాయాల కల్పన అవసరాలే లక్ష్యంగా పని చేస్తున్నామని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ వెల్లడించారు. భారతదేశ 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన రైల్వే సిబ్బందికి తన సందేశాన్ని పంపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సంతృప్తి కరమైన పనితీరుతో దక్షిణ మధ్య రైల్వే తన అభివృద్ధి ప్రయాణాన్ని ప్రారంభించిందని చెబుతూ.. ఈ ఏడాది తొలి నాలుగు మాసాల్లో ఏప్రిల్-జులై మధ్య రూ.6,894 కోట్ల రూపాయల ఆదాయాన్ని ఆర్జించిందని, 46.25 మిలియన్ టన్నుల సరుకు రవాణాను నమోదు చేయడం ద్వారా 4,611కోట్ల ఆదాయం ఆర్జించడంతోపాటు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇంతకు 780 దూర ప్రాంతాలకు సరుకు రవాణా రైళ్లను నడపడం ద్వారా 88 మిలియన్ల ప్రయాణికులను వారివారి గమ్యస్థానాలకు చేర్చడం ద్వారా రూ.1,956 కోట్ల రూపాయల ఆదాయాన్ని ఆర్జించామన్నారు. ఇప్పటివ వరకు 251 కిలోమీటర్ల మేర రైలు మార్గాలను పునర్నిర్మించామని, మానవ సహిత లెవెల్ క్రాసింగ్‌లను దశల వారీగా తొలగించి, వాటి స్థానంలో పరిమిత ఎత్తులో వినూత్న సాంకేతిక పరిజ్ఞానంతో సబ్ వేలను నిర్మిస్తున్నామన్నారు. జోన్ పరిధిలోని వాడి-గుంతకల్లు- రేణిగుంట సెక్షన్‌లో 523 కిలోమీటర్ల మేర కవచ్ వ్యవస్థను విస్తరించామని, హై డెన్సిటీ నెట్‌వర్క్‌ను 1,618 కిలోమీటర్ల ఎల్‌టిఇ పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. చోరీకి గురైన కోటి రూపాయల విలువ గల సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగిందని, మరో 918 వేర్వేరు ప్రాంతాల్లో చోరీకి గురైన రెండు కోట్ల రూపాయల వస్తు సామాగ్రిని గుర్తించి భారత ప్రయాణికులకు అప్పగించామని, ఆరు కోట్ల రూపాయల విలువైన నిషేధిత పదార్థాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని తొలి నాలుగు మాసాల్లో 55 కిలోమీటర్ల ట్రిప్లింగ్ రైలు మార్గాన్ని పూర్తి చేస్తామని, జోన్ వ్యాప్తంగా 93 శాతం మేరకు విద్యుదీకరణ పూర్తి చేసి 59 రైలు సర్వీసులకు విద్యుత్ రైలింజన్‌లతో నడుపుతున్నామని, నిర్దేశిత లక్ష్యం మేరకు రూ.122 కోట్ల రూపాయల స్క్రాప్‌ను విక్రయించాల్సి ఉందన్నారు.

# రాజకీయాలు ప్రజాస్వామ్య వ్యవస్థను పటిష్టం చేసుకునే దిశలో మాత్రమే ఉండాలి

## - ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కెఎ పాల్

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయాలు ప్రజాస్వామ్య వ్యవస్థను పటిష్టం చేసుకునే దిశలో మాత్రమే ఉండాలని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కేఏపాల్ స్పష్టంచేసారు.ఎన్నికల్లో సందర్భంలో తప్ప రాజకీయాలోచనా విధానాలుండ కూడదన్నారు.రాజ్యాంగాన్ని.లౌకిక రాజ్యాన్ని నిర్మించుకునేందుకు ప్రతి సందర్భంలో రాజకీయ పార్టీ, ప్రజాస్వామ్య ఆలోచనా సంస్థలు సంఘటితంగా ఉండాలన్నారు. ప్రజలంతా ప్రశాంతంగా జీవన విధానాన్ని సాగించే ఒక సుస్థిర ప్రణాళిక అవసరముందన్నారు.బుధవారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ త్వరలో తాము నిర్వహించే గ్లోబల్‌పీస్ ఎకానమిక్ సమ్మిట్‌కు ప్రపంచ శాంతి సభకు భారతీయ జనతాపార్టీ, కాంగ్రెస్‌తో సహా 18 పార్టీలు మద్దతును ఇచ్చాయన్నారు. తెలంగాణా సీఎం రేవంత్‌రెడ్డి కుడా గ్లోబల్ పీస్ ఎకానమిక్ సమ్మిట్‌కు మద్దతును ఇస్తున్నట్లు ప్రకటించారన్నారు.అక్టోబర్ 2వ తేదిన అమెరికాలోని లాస్ ఎంజెల్సులో గ్లోబల్ పీస్ ఎకానమిక్ సమ్మిట్ జరుపుతున్నామన్నారు.ఈ సమావేశానికి మద్దతును ఇవ్వాలని సీఎం చంద్రబాబును ఆహ్వానిస్తున్నామన్నారు. తెలుగు రాష్ట్రాలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయన్నారు. ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చలేకపోతున్నాయన్నారు.రాష్ట్రం కోసం చంద్రబాబుతో కలిసి పనిచేయడానికి తాను సిద్దంగా ఉన్నట్లు తెలిపారు.సీఎం చంద్రబాబు గ్లోబల్ శాంతి సదస్సుకు వస్తే అనేక మంది పారిశ్రామిక వేత్తలను కలిపిస్తానన్నారు.రేవంత్‌రెడ్డి అమెరికా వెళ్ళి ఖాళీ చేతులతో తిరిగి వచ్చారన్నారు.అదే అందరు రాజకీయాలకతీతంగా సంఘటితంగా ఆర్థిక సంక్షోభ నియంత్రణకు ప్రయత్నిస్తే ఫలితం మరోలా ఉండేదన్నారు.మోడీ విధానాలు మారాలన్నారు.దేశాన్ని కొందరు పెట్టుబడుదారులకు దారాదత్తం చేసే విధానం మానుకోవాలన్నారు.



విద్యార్థులకు స్కాలర్‌షిప్పులందిస్తున్న కెనరా బ్యాంక్ జిఎం రవివర్మ, ఇతర ముఖ్య అతిథులు

# ప్రభుత్వ పాఠశాలల మెరిట్ విద్యార్థులకు కెనరా బ్యాంక్ స్కాలర్‌షిప్‌ల పంపిణీ

**విజయవాడ, ఆగస్టు 14, ప్రభాత'వార్త' :** ప్రభుత్వ పాఠశాలల్లో 2024-25 ఆర్థిక సంవత్సరం లో మెరిట్ సాధించిన విద్యార్థులకు కెనరా బ్యాంక్ స్కాలర్‌షిప్పులను బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ అడిషనల్ డైరెక్టర్ బి మల్లిఖార్జున్, కెనరాబ్యాంక్ జనరల్ మేనేజర్ పి రవివర్మ, ఏపి ఎస్‌సి కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ కె కృష్ణవేణి పాల్గొని మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్పులందించారు. ఈ సందర్భంగా కెనరాబ్యాంక్ జనరల్ మేనేజర్ పి రవివర్మ మాట్లాడుతూ 2013 లో ప్రారంభించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విద్యాజ్యోతి స్కాలర్‌షిప్ స్కీంను తమ కెనరా బ్యాంక్ తరపున నిర్వహిస్తున్నామని, మెరిట్ విద్యార్థులకు ఈ స్కాలర్‌షిప్పులందించడంద్వారా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల మెరిట్‌ను పెంచడం లక్ష్యంగా తాము కృషి చేస్తున్నామన్నారు. 2015లో గ్రామీణ, సెమీఅర్బన్ శాఖల ద్వారా కూడా ఈ స్కీంను విస్తరించామన్నారు. గత 11 ఏళ్ళల్లో 95వేలమంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రు.46కోట్లు స్కాలర్‌షిప్‌లు అందించామన్నారు. ఈ 2023-24లో రు.18కోట్లను 44742 మంది విద్యార్థులకు మంజూరు చేశామన్నారు. ఇప్పటివరకు మొత్తం 1,39,742 మంది విద్యార్థులకు రు.64కోట్లు ఈ స్కాలర్‌షిప్పుల ద్వారా అందించామన్నారు.

# ఐఎఎస్‌లు, ఐపిఎస్‌లు ఇకనైనా మారండి

## - టిడిపి నేత తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి



**అనంతపురం, ఆగస్టు 14 ప్రభాతవార్త బ్యూరో** టిడిపి నేత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్‌రెడ్డి బుధవారం ఒక వీడియో సందేశం ద్వారా సంచనల వ్యాఖ్యలు చేశారు. ఆయన వ్యాఖ్యలు ఇలా ఉన్నాయి.. ఐఎఎస్‌లు, ఐపిఎస్‌లు ఇకనైనా మారండి సార్.. అంటూ..చాలా బాధాకరంగాఉంది. మేము కేసుల్లో ఉంటే ఉదయానే ్న వెళ్లి సంతకాలు పెట్టండి అంటూ బెయిల్స్ ఇస్తారు. ప్రస్తుతం ఐఏఎస్‌లు, ఐపిఎస్‌లకు ఇలాంటి పరిస్థితులు రావడం బాధాకరంగా ఉంది. గతంలో చాలా దారుణాలు జరిగాయి. ఎలాంటి సంబంధం లేని వారిపై కేసులు పెట్టి జైళ్లకు పంపారు. నా విషయంలో పోలీస్‌స్టేషన్‌లో కంప్లైంట్ ఇచ్చి 20 రోజులు అయింది. ఎంత వరకు తప్పు చేశానో నాకు తెలుసు. తప్పు చేసి ఉంటే బాధపడే వాన్ని కాదు. ఈ రోజు జరుగుతున్న పరిస్థితులపై సంతృప్తికరంగా లేను క్షమించండి. ఐఏఎస్‌లు, ఐపిఎస్‌లు ఇక ముందు ఇలా చేయవద్దండి అంటూ జేసి ప్రభాకర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మాకు కోర్టు కండీషన్ బెయిల్ ఇచ్చింది. మీకు మాత్రం కండిషన్ బెయిల్ డిజిపి ఇచ్చారు. కండిషన్‌బెయిల్ అంటే ఉదయం సాయంత్రం సంతకాలు పెట్టి నిబంధనల ప్రకారం ఉండాలి. ఆ పరిస్థితి ఐఏఎస్, ఐపిఎస్‌లకు వర్తించవ.ప్రస్తుతం జరుగుతున్న పరిణాల పట్ల నేను హ్యాపీగా లేనుసార్.. ఇకనైనా ఐఏఎస్‌లు, ఐపిఎస్‌లు మారాలని విజ్ఞప్తి చేస్తున్నానంటూ ఒక వీడియో ద్వారా జేసి ప్రభాకర్‌రెడ్డి తన అభిప్రాయాన్ని వెల్లడించారు. జేసి ప్రభాకర్‌రెడ్డికి గతంలో గుండెపోటు తీవ్రంగా రావడంతో బైపాస్ సర్జరీ కూడా చేశారు. ఆ సర్జరీ నుంచి కోలుకుని రాజకీయాల్లో విధి నిర్వహణలో చురుగ్గా పాల్గొంటూ వచ్చారు. ఇటీవల మళ్లీ హైదరాబాదులో గుండె పరీక్షలు చేయించిన నేపథ్యంలో మళ్లీ వైద్య నిపుణులు స్టంట్లువేసి చికిత్సలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఇటీవల ఒక వీడియో సందేశం ద్వారా తాడిపత్రి ప్రాంతంలో ఇసుకను అక్రమంగా తరలించే వారిపై విరుచుకు పడ్డారు. ప్రస్తుతం మళ్లీ మరో వీడియో ద్వారా ఐఏఎస్‌లు, ఐపిఎస్‌ల గురించి తనదైన శైలిలో ఆరోపణలు గుప్పించడం చర్చనీయాంశంగా మారింది.

# టిడిపి నాయకుడు శ్రీనివాసులు దారుణ హత్య

**పత్తికొండ,ఆగస్టు 14,ప్రభాతవార్త** మండల పరిధిలోని హోసూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు వాకిట శ్రీనివాసులు(45)ను గుర్తుతెలియని దుండగులు దారుణంగా హత్య చేశారు. వివరాల మేరకు ఇలా వున్నాయి. బుధవారం తెల్లవారుజామున వాకిట శ్రీనివాసులు బహిర్భూమికి వెళ్లగా గుర్తుతెలియని దుండగులు కళ్లలో కారం చల్లి మారణాయుధాలు కత్తులతో దారుణంగా హత్య చేయడం జరిగింది. విషయం తెలిసిన వెంటనే జిల్లా ఎస్పీ బిందు మాధవ్ డిఎస్పీ శ్రీనివాసరెడ్డి,సిఐ జయన్నలతో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని హత్య జరిగిన ప్రదేశాన్ని పరిశీలించి డాగస్క్వాడ్ క్లూస్ టీం ద్వారా దర్యాప్తు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ టిడిపి నాయకుడు వాకిట శ్రీనివాసులును హత్య చేసిన దుండగులను పట్టుకునేందుకు అన్ని కోణాలలో దర్యాప్తు చేస్తున్నా మన్నారు. తొందరలోనే నింధితులను పట్టు కుంటామని తెలిపారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు హుటాహుటిన హోసూరుకి వెళ్లి హత్య జరిగిన ప్రదేశంలో శ్రీనివాసులు మృతదేహాన్ని చూసి కన్నీరు మున్నీరయ్యారు.

మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# స్వాతంత్ర్య వేడుకల్లో స్వాతంత్ర్య సమరయోధులను సత్కరించండి

## - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్

**సచివాలయం,ఆగస్టు 14,ప్రభాతవార్త :** దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75వసంతాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ ప్రతి ఇంటిపై మువ్వెనెల జాతీయ పతాకాన్ని ఎగురువేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ పిలుపునిచ్చారు.హర్ ఘర్ తిరంగా కార్యక్రమంపై బుధవారం విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించి కార్యక్రమం విజయవంతానికి తీసుకోవాలి ్సన చర్యలపై ఆదేశాలు జారీ చేశారు.ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు.ప్రజల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించేందుకు,జాతీయజెండా ప్రాముఖ్యతను ప్రజలందరికీ తెలియజేసి వారిలో చైతన్యాన్ని కలిగించేందుకు ఊరూ వాడా హర్ ఘర్ తిరంగా ర్యాలీలను నిర్వహించుటలో జిల్లా కలెక్టర్లు కీలకభూమిక పోషించాలని సిఎస్ ఆదేశించారు.15వ తేదిన జరిగేస్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో స్వాతంత్ర్య సమరయోధులను సత ్కరించాలని సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్ జిల్లా కలెక్టర్ల ్ను ఆదేశించారు.అలాగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లోనూ,ఎట్ హోమ్ కార్యక్రమంలోనూ ప్రజల్లో దేశభక్తి భావాలను పెంపొందించే రీతిలో పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాల న్నార ు.అదేవిధంగా జాతీయజెండాతో ఉన ్న సెల్ఫీ ఫోటోలను, వీడియోలను గ్రామ,వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా అప్‌లోడ్ చేయాలన్నారు. అనంతర హర్ ఘర్ తిరంగా కాన్వాస్‌పై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ సంతకం చేశారు.

ఈ వీడియో సమావేశంలో రాష్ట్ర పర్యాటక శాఖ కార్యదర్శి వినయ్‌చంద్,వివిధ జిల్లాల కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# అస్సైన్డ్ భూములను అప్పనంగా కాజేస్తున్నారు

## - ఒక కుటుంబం ఆస్తి పంపకాల్లో వెలుగులోకి వచ్చిన వ్యవహారం



పట్టణ శివారు ముస్లీం ఖబరస్తాన్ ఎదురుగా ఉన్న అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు చెప్పబడుతున్న ప్రభుత్వ అసైండ్ భూమి

**ఉరవకొండ, ఆగస్టు 14 ప్రభాతవార్త** అనంతపురం జిల్లాలోని ఉరవకొండ ప్రాంతంలో ప్రభుత్వ అస్సైన్డ్ భూముల ఆక్రమణలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. ఆక్రమించిన భూములను ఆక్రమణదారులు నిర్భయంగా రెవిన్యూ, రిజిస్ట్రేషన్ శాఖలకు చెందిన అధికారుల సహకారంతో డాక్యుమెంటు రైటర్ల సలహాలు, సూచనలతో ఎంచక్కా పట్టాభూములుగా సర్వే నంబర్లను మార్పు చేసి తమ పేరుమీద మార్పు చేసుకొంటున్నారు. ఆక్రమించిన అసైన్డ్ భూములకు పట్టాదారు పాసు పుస్తకాలు చేయించుకొని వాటిని అమ్ముకొని లక్షలాది రూపాయలు ఆర్జిస్తున్నారు. ఉరవకొండ ప్రాంతంలో అడిగేవాడు లేడన్నట్టు ఈ వ్యవహారం కొనసాగుతుండగా ఇటీవల జరిగిన ఒక అసైన్డ్ భూమి అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారం తాజాగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయమై సమగ్ర విచారణ కోరుతూ పట్టణానికి చెందిన కొందరు రెవిన్యూ అధికారులను ఆశ్రయించడం విశేషంగా చెప్పాలి. వివరాల్లోకి... ఉరవకొండ పట్టణ శివారు ముస్లీంల ఖబరస్తాన్ ముందు అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారికి పక్కనగల సర్వే నంబర్ 361లోని బూదగవి పొలంలోగల ప్రభుత్వ అసైన్డ్ భూమిలో ఒక ఎకరానికి పైగా భూమిని కొందరు అక్రమించుకొని ఏకంగా తమ పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకొని దాన్ని తమ కుటుంబ సభ్యుడికి దాన విక్రయం చేసినట్లు ఈ ఏడాది జనవరి నెలలో ఉరవకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారం పట్టణానికి చెందిన సదరు పేరున్న ఒక కుటుంబం ఆస్తి పంపకాల వ్యవహారం ద్వారా బయటకు పొక్కింది. సదరు కుటుంబానికి సర్వే నంబర్ 360లో భూమి ఉండగా 2014లో కుటుంబంలోని ఐదుగురు అన్నదమ్ములు వాటాలు వేసుకొని పంచుకోగా ఒకరు తన వాటాకు వచ్చిన భూమితోపాటు పక్క సర్వే నంబర్ 361లోని అసైన్డ్ భూమిని కలిపి రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రెవిన్యూ శాఖలోని రిజిస్ట్రేషన్ శాఖలో డాక్యుమెంట్ రైటర్ కూటమిగా ఏర్పడి ఈ వ్యవహారాన్ని చక్కబెట్టినట్లు సమాచారం.

# వైఎస్సార్సీ పాలనలో డీలర్ వ్యవస్థను నిర్వీర్యం చేసారు

## - రేషన్ డీలర్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దివిలీల మాధవరావు

**తిరుపతిరూరల్, ఆగష్టు14 ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వంలో రేషన్ డీలర్స్‌కు పూర్వవైభవం వచ్చిందని, గత వైకాపా పాలనలో రేషన్ డీలర్ వ్యవస్థను నిర్వీర్యం చేసారని రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దివిలీల మాధవరావు ఆవేదన వ్యక్తం చేసారు. యండియు వ్యవస్థను తీసుకొచ్చి, డీలర్స్ వ్యవస్థను నిర్వీర్యం చేసారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం రేషన్ డీలర్స్‌కు ఫ్రెండ్లీ వాతావరణాన్ని కల్పిస్తుందని, యండియు వ్యవస్థ రద్దుకు కృషి చేస్తుందని తెలిపారు. సి.యం. చంద్రబాబు నాయుడు హయాం 2019-24 మధ్యకాలంలో రూ.20 రుపాయాలు వున్న కమీషన్‌ను రూ.70రుపాయాలకు, రూ.100 రుపాయాలకు పెంచడం జరిగిందని తెలిపారు. అంతే కాకుండా సంక్రాంతి కానుక, రంజాన్ తోఫా ఇవ్వటం వలన రాష్ట్రంలోని డీలర్స్‌కు సంవత్సరానికి రూ.18 కోట్లు చొప్పున, ఐదు సంవత్సరాలకు రూ.90 కోట్ల రుపాయాలు అదనపు ఆధాయం లభించిందన్నారు. తిరిగి కూటమి ప్రభుత్వం రాకతో డీలర్స్‌కు మంచి రోజులు వచ్చాయని, యండియు వ్యవస్థను రద్దు చేయడంతో పాటు నిత్యవసర వస్తువులను రేషన్ డీలర్ ద్వారా సరఫరా చేయుటకు కృషి చేస్తుందని తెలిపారు. రేషన్ డీలర్స్ గ్రామీణ ప్రాంతాలలో గౌరవ వేతనం రూ.7500 రుపాయాలు, క్వింటాకు రూ.100 రుపాయాలు కమీషన్, పట్టణ ప్రాంత డీలర్స్‌కు రూ.10000వేలు గౌరవ వేతనం, క్వింటాకు రూ,150 కమీషన్ ఇవ్వాలని డిమాండ్ చేసారు. గతంలో చంద్రబాబునాయుడు డీలర్స్ సంక్షేమం కోసం జారీ చేసిన జీవో-5, 20లను తిరిగి అమలు చేయాలన్నారు. రాష్ట్రంలోని 64 లక్షల పింఛన్లను డీలర్స్ ద్వారా పంఫిణి చేయించాలని, ప్రతి పింఛన్‌కు రూ.10 రుపాయాలు కమీషన్ ఇవ్వాలని సూచించారు. సంక్షేమ కార్యక్రమాలను డీలర్స్ ద్వారా లబ్ధిదారులకు పంఫిణి చేయించి, కార్మికుల వేతన చట్టం ప్రకారం గ్రామీణ ప్రాంతంలో నెలకు రూ.18500 రుపాయాలు, పట్టణ ప్రాంతంలో రూ.2400 రుపాయాలు ఇవ్వాలన్నారు.

# వేద విద్యను రక్షించడం మన ధర్మం

## రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ


వేదపాఠశాల విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తున్న ఎండోమెంట్ కమీషనర్ సత్యనారాయణ

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 14, ప్రభాత'వార్త' :** సనాతన ధర్మానికి ఆలవాలంగా నిలుస్తున్న వేదవిద్యను రక్షించడం మన ధర్మం అని రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ ఎస్ సత్యనారాయణ అన్నారు. బుధవారం ఆయన విజయవాడ శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోరంకిలోని వేదపాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి విద్యార్థుల ప్రతిభను ఆయన స్వయంగా పరీక్షించారు. వేదవిద్యలో వారి ప్రతిభానైపుణ్యాలను ఆయన ప్రశంసించారు. ఆయా విద్యార్థులను వేదవిద్యకు సంబంధించిన ప్రశ్నలడిగి వారిచ్చిన సరిఅయిన ప్రత్యుత్తరానికి ఆయన వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన వేదపాఠశాలను స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడ విద్యార్థులకందిస్తున్న సౌకర్యాలను తెలుసుకున్నారు. వేదపాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులు వివరాలను ఇంజనీరింగ్ అధికారి ఇఇ లింగం రమాదేవిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పలుసూచనలను ఇఓ కెఎస్ రామారావుకు, ఇఇకి అందించారు. ఖాళీగా వున్న ప్రదేశములను సుందరంగా తీర్చిదిద్ది అక్కడ మొక్కలతో రమణీయంగా వుండేలా రూపొందించాలని ఆదేశించారు. - నృత్యవైభవంతో దుర్గమ్మకు నీరాజనాలు: ధర్మపథంలో భాగంగా బుధవారం విజయవాడకు చెందిన త్రిధార ది ఆర్ట్‌ల్యాండ్ సంస్థకు చెందిన నాట్యాచారిణి ఉమా నేతృత్వంలో వారి శిష్యబృందం తమ నృత్యవైభవంతో దుర్గమ్మకు శతసహస్ర నీరాజనాలందించారు. ఆనందనర్తనం, రాసక్రీడలు, దుర్గాస్తుతి, శివతాండవం, నగుమోము, తక్కువేమిమనకు, థిల్లాన, సుమనసవందిత అంటూ సాగిన కీర్తనల ఆలంబనగా సాగిన నృత్యరీతులు వీక్షకులను సంబరపరచాయి.

# కుప్పం సమగ్ర అభివృద్ధిపై సిఎం చంద్రబాబుకు విజన్ డాక్యుమెంట్

## - రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు.. 20అంశాలతో కుప్పానికి ప్రత్యేక మేనిఫెస్టో! : ఎమ్మెల్సీ, సమన్వయకమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, ఆగస్టు 14 ప్రభాతవార్త** కుప్పం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిపై సిఎం చంద్రబాబునాయుడుకు 2029 విజన్ డాక్యుమెంట్‌ను అందజేస్తున్నట్లు ఎమ్మెల్సీ, సమన్వయకమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. బుధవారం కుప్పం మండల కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. కుప్పం నియోజకవర్గంలో రాజకీయాలకు అతీతంగా ఈ ఐదేళ్లలో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు మిగతా సమయంలో కుప్పం ప్రజల అభివృద్ధికై సిఎం చంద్రబాబునాయుడు తమను ఆదేశించారన్నారు. కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కడ) పరిధిలో 18 ప్రభుత్వ శాఖలకు సంబంధించి చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రికి డిపిఆర్ అందించడం జరుగుతుందన్నారు. కుప్పం మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా మార్చేందుకు ఇప్పటికే 250కోట్లరూపాయలకు పైగా అంచనాలను తయారు చేసి పంపామని దానికి ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందన్నారు. అలాగే 102కోట్లతో ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్ల అభివృద్ధి, 110కోట్లతో ఎన్టీఆర్ సుజల, ఇతర తాగునీటి పథకాలు, 135 కోట్లతో ఆర్అండ్‌బి శాఖ పరిధిలో రోడ్ల నిర్మాణాలు, 86 కోట్లతో డ్రైనేజీల నిర్మాణం, 110 కోట్లతో 11 ప్రసిద్ధ ఆలయాల పునర్నిర్మాణాలకు ప్రతిపాదనలు రూపొందించడం జరిగిందన్నారు. అలాగే కుప్పం ప్రాంతంలో కార్గో, డొమెస్టిక్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి 1200 ఎకరాల భూసేకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. త్వరలోనే కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కుప్పం వచ్చి ఎయిర్‌పోర్ట్ స్థలాలను పరిశీలిస్తారన్నారు. కుప్పంలో వెయ్యి ఎకరాల్లో పారి శ్రామిక వాడ, 500 ఎకరాల్లో మెగాఫుడ్‌పార్క్, రెండువేల ఎకరాల్లో సెజ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించామన్నారు. అలాగే టూరిజ ం పరంగా సైతం అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. కుప్పంలో పరిశ్రమల ఏర్పాటుపై పారిశ్రామికవేత్తలతో చర్చలు జరుగుతున్నాయని కుప్పంలో 30-40వేల మంది యువతకు సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో ఉపాధి కల్పించేలా పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. కుప్పం నియోజకవర్గానికి

సిఎం చంద్రబాబునాయుడు ఇరవై అంశాలతో కూడిన ప్రత్యేక మేనిఫెస్టో అమలు చేస్తారని పేర్కొన్నారు.

సమావేశంలో ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, ఎంపిపి అశ్విని,వైస్‌ఎంపిపి సుశీల, కో ఆప్షన్ అతహార్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.


.కుప్పం మండల సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్

# రాష్ట్రంలో మొదటి స్మార్ట్ మీటర్ విశాఖలో ఏర్పాటు



**విశాఖపట్నం, ఆగస్టు 14, ప్రభాతవార్త** రాష్ట్రంలో మొదటి సా మ్రర్ట మీటర్‌ను తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ విశాఖ ప్రజారోగ్య శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో ఏర్పాటు చేసింది. ఈసా మ్రర్ట మీటర్లను తొలుత ప్రభుత్వం కార్యాలయాల్లో ఏర్పాటు చేసి ఆ తర్వాతగృహాలకు ఏర్పాటు చేస్తారు. ఈ మీటర్ కు మనం ముందుగానే రీఛార్జి చేసుకోవాలి అందులో బ్యాలెన్స్ ఉన్నత వరకు ఈ స్మార్ట మీటర్ నుంచి కరెంట్ మన ఇంటికి వస్తుంది. తరువాత కట్ అయిపోతుంది (మొబైల్ రీచార్జి , డిస్ టీవీ లాగా) విద్యుత్ ఎంత వినియోగించింది. వీటి ద్వారా ఎప ్పడైనా తెలుసుకోవచ్చు ఆన్‌లైన్‌లో రీడింగ్ తీసుకునే అవకాశం వీటి ద్వారా ఉంటుంది.

# గుంటూరు రైల్వే స్టేషన్‌లో హర్రర్స్ ఆఫ్ పార్టిషన్ ఫోటో ఎగ్జిబిషన్: డిఆర్ఎం ఎం.రామకృష్ణ

**సచివాలయం. ఆగస్టు 14. ప్రబాతవార్త.** భారతీయులకు సామాజిక విభజనలు, అసమ్మతిని తొలగించడం మరియు ఏకత్వం, సామాజిక సామరస్యం మరియు మానవ సాధికారత స్ఫూర్తిని మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని గుర్తు చేయడమే లక్ష్యంగా హర్రర్స్ ఆఫ్ పార్టిషన్ ఫోటో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని గుంటూరు డివిజన్ డివిజినల్ ౦ల్వే మేనేజర్ ఎం.రామకృష్ణ అన్నారు. గుంటూరు రైల్వే స్టేషన్‌లోని ఫ్లాట్‌ఫారమ్ నెం.1లో రైల్వే అధికారులు, ప్రజల సమక్షంలో బుధవారం హారర్స్ ఆఫ్ విభజన ఫోటో ఎగ్జిబిషన్‌ను డిఆర్ఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఆర్ఎం రామకృష్ణ మాట్లాడుతూ విభజన భీభత్స సంస్మరణ దినోత్సవం విభజన బాధితులను సన్మానించడమే కాకుకుండా విభజనతో అల్లాడుతున్న లక్షలాది మంది ప్రజల వేదనను వెలుగులోకి తెస్తుందన్నారు. విశిష్టతను దృష్టిలో ఉంచుకుని గుంటూరు డివిజన్‌లోని గుంటూరు, నల్లపాడు, నంద్యాల, నల్గొండ, మార్కాపుర్‌రోడ్డు, గిద్దలూరు, వినుకొండ, దొనకొండ, నరసరావుపేట స్టేషన్లలో ప్రత్యేక ఫోటో ఎగ్జిబిషన్ నిర్వహించి భారతీయుల బాధలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గుంటూరు రైల్వే స్టేషన్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గుంటూరు రైల్వే స్టేషన్‌లో విస్తృత ప్రచారం కల్పించేందుకు సెల్ఫీ పాయింట్లు, స్టాండ్‌లను ఏర్పాటు చేశారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రైల్వే స్టేషన్ భవనాలన్నీ లైటింగ్‌తో దేదీప్యమానంగా వెలిగిపోతున్నాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ డిపిఓ షేక్ షహబాజ్ హనూర్, డీసీఎం కమలాకరబాబు అధికారులు పాల్గొన్నారు.

# వ్యవసాయ విశ్వవిద్యాలయానికి 37వ ర్యాంకు

**అత్తాపూర్ ఆగస్టు14,ప్రభాతవార్త:** బోధన, పరిశోధన,విస్తరణ విభాగంలో గడిచిన ఏడాది కాలంలో విశ్వవిద్యాలయం చేపట్టిన వినూత్న కార్యక్రమాలకుగాను ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం జాతీయస్థాయిలో 37వ ర్యాంకును పొందింది. దేశవ్యాప్తంగా 145 వ్యవసాయ,అనుబంధ పరిశోధన సంస్థలు,విశ్వవిద్యాలయాలు ఈ ర్యాంకుల్లో పాల్గొంటే అందులో టాప్-40 సంస్థలకు ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకులను ప్రకటించింది.ఇందులో వ్యవసాయ విశ్వవిద్యాలయం 37వ ర్యాంకును పొందింది.గత ఏడాది ఎన్ఐ ఆర్ఎఫ్ ప్రకటించిన టాప్ 40 విద్యాసంస్థలలో ప్రొఫెసర్ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంకు చోటు లభించినప్పుటికి ఈ ఏడాది భోదన, పరిశోధనా విస్తరణ కార్యక్రమాలను మెరుగు పరచడం వల్ల జాతీయస్థాయిలో ర్యాంకు సాధించగలిందని వెల్లడించింది.

# విద్యావ్యవస్థపై నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వం

## బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు

**హైదరాబాద్, ఆగస్టు 14 ప్రభాతవార్త:** విద్యావ్యవస్థ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు దారణంగా ఉందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో తీవ్ర నిర్లక్ష్యంతో విద్యావ్యవస్థ అధ పాతా ళానికి తీసుకెళ్లాయన్నారు. తెలంగాణ ఉద్యమానికి కేంద్రమైన యూనివర్సిటీలు నేడు అట్టడుగు స్థాయికి దిగజారాయన్నారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ర్యాంకింగ్‌లో తెలంగాణ విశ్వవిద్యాలయాలు అట్టడుగు స్థాయిన నిలచాయన్నారు. 100లోపు ర్యాంకింగ్ జాబితాలో తెలంగాణ నుంచి ఒక్క కాలేజీ కూడా లేదన్నారు.యూనివర్సిటీల్లో 2400 ఖాళీ పోస్టులు ఉన్నాయన్నారు. గత బిఆర్ఎస్ పది సంవత్సరాల పాలనలో ఒకసారి మాత్రమే నామ మాత్రంగా నియామకాలు జరిపిందన్నారు. మరోవైపు ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి అద్వాన్నంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొనకపోతే తగిన బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు.

# ఆర్టీసీ డిపోలు ప్రైవేటు పరమంటూ ప్రచారం

## అవాస్తవమంటూ ఖండించిన టీజీఎస్ఆర్టీసీ

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యా ప్తంగా ఆర్టీసీ డిపోలను ప్రైవేట్‌పరం చేస్తున్నా రంటూ జరుగుతున్న ప్రచారంపై టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం ఖండించింది. ఆ వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదంటూ ఖండించింది.


బుధవారం విదేశాలనుంచి వచ్చిన సిఎం రేవంత్ మంత్రి శ్రీధర్‌బాబు స్వాగతం పలుకుతున్న పార్టీ నాయకులు

# సిఎం రేవంత్‌రెడ్డికి ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం

## భారీగా తరలివచ్చిన ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు

**శంషాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** పది రోజుల పాటు విదేశీ పర్యటనలో పాల్గొని తిరిగి స్వరాష్ట్రానికి వచ్చిన తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం లభించింది. అమెరికా సౌత్ ఆఫ్రికా దేశాలలో పర్యటించి తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడుల కోసం పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించిన సిఎం రేవంత్‌రెడ్డి బృందం హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన సందర్భంగా బుధవారం ఉదయం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం లభించింది. సిఎం రేవంత్‌రెడ్డితోపాటు మంత్రి దుద్దిళ్ల శ్రీధంబాబు అధికారులు వచ్చారు. బుధవారం ఉదయం శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న సిఎంకు పార్లమెంట్ సభ్యుడు మల్లురవి ఎమ్మె ల్యేలు ప్రకాష్‌గౌడ్ మల్‌రెడ్డి రంగారెడ్డి కాలే యాదయ్యలతోపాటు పలువురు మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు వచ్చి ఆయనకు స్వాగతం పలికారు. అంతేకాకుండా శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ కా ంగ్రెస్ పార్టీ నాయకులు గణేష్‌గుప్తా కోడిగంటి చంద్రారెడ్డి నీరటి రాజుముదిరాజ్ దూడల వెంకటేష్ గౌడ్ జలపల్లి నరేందర్ సంజయ్ యాదవ్ బండి శ్రీకాంత్ యాదవ్ తొంట అశోక్ తీగల శివ ముదిరాజ్ కోటేష్ గౌడ్ మహేందర్ ముదిరాజ్ బంగారం కుమార్ కేతా వత్ గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీనిధి పేదల పాలిట పెన్నిధి

## 11వ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న మంత్రి సీతక్క

## వార్షిక రుణప్రణాళిక రూ.2550కోట్లకు అమోదం


బుధవారం స్త్రీనిధి మహిళ సంఘాలతో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

**అత్తాపూర్ ఆగస్టు14,ప్రభాతవార్త:** స్త్రీనిధి పేదల పాలిట పెన్నిధి అన్ని మంత్రి సీతక్క పేర్కొన్నారు.బుధవారం రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ వ్యవసాయ విశ్వవి ద్యాలయం ఆడిటోరియంలో స్త్రీనిధి 11వ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మంత్రి సీతక్క,పంచాయతీ రాజ్ సెక్రటరీ లోకేష్ కుమార్,ముఖ్య కార్యనిర్వహణాధికారి దివ్య, స్త్రీనిధి మేనేజింగ్ డైరెక్టర్ విద్యాసాగర్ రెడ్డిలు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.స్త్రీనిధి అధ్యక్షురాలు ఇందిర,స్త్రీనిధి కోశాధికారి సరస్వతిలు వార్షిక రుణ ప్రణాళికను చదవి వినిపిం చారు.ఆర్థి సంవత్సరం 2024-25 కు గాను వార్షిక రుణ ప్రణాళిక రూ.2550 కోట్లుగా సర్వసభ్య సమావేశంలో అమోదించారు. అనంతరం స్త్రీనిధి మేనేజింగ్ డైరక్టర్ విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ 2014లో స్త్రీనిధి పరపతి సహకార సమాఖ్య సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఎన్ని అడ్డుకులు వచ్చిన విజయవంతంగా కొనసాగిస్తూ నేడు ఈ స్థాయి చేరుకుందని అన్నారు. నేషనల్ లెవెల్ కూడా అవార్డు పొందడం సంతోషంగా ఉందని అన్నారు. ముఖ్య కార్యనిర్వహణాధికారి దివ్య మాట్లాడుతూ పెదిరక నిర్మూలనకు అందరూ కలిసికట్టుగా పోరాడాలన్నారు. స్త్రీనిధిలో 63 లక్షల మంది సభ్యులు ఉండడం సంతోషకమైందని అన్నారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని చూస్తే బతుకమ్మ పండుగ ముందే వచ్చినట్లు ఉందని అన్నారు.

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనదే సిఎం రేవంత్ రెడ్డి లక్ష్యమన్నారు. ఇప్పటికే మహిళల కోసం మహిళా క్యాంటిన్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని ఇలాంటివి మరెన్నో పథకాలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వస్తుందని పేదలను ఆదుకోవడమే ప్రభుత్వం లక్ష్యమని పేర్కొన్నారు.

# నగరాభివృద్ధిని విస్మరించినకాంగ్రెస్ ప్రభుత్వం



## కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 14 ప్రభాతవార్త:** కాంగ్రెస్‌ప్రభు త్వం శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో హైద రాబాద్ నగరాభివృద్ధికి నిధుల కేటాయింపులో పూర్తిగా విస్మరించిందని కేంద్ర బొగ్గగనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి విమర్శిం చారు. బుధవారం ముషీరాబాద్ డివిజన్‌లోని అజార్‌గల్లీ జాంబవి నగర్, బాపూజీనగర్, బాప్టిస్ట్ చర్చ్ వీధిలో రూ. కోటి నిధులతో నిర్మించితలపెట్టిన సిసి రోడ్డు, డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులను ముషీ రాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్, స్థానిక కార్పొరేటర్ సుప్రియ నవీన్‌గౌడ్‌లతో కలిసి లాంఛనంగా ప్రారంభిం చారు. మంత్రి కిషన్‌రెడ్డిమాట్లాడుతూ నగర ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యంచెందిందని ఆరోపించారు. ముషీరాబాద్‌ఎమ్మెల్యే ముఠాగోపాల్‌మాట్లాడుతూ గతంలో ఈ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల నిమిత్తంమంజూరైన నిధులను సైతం ప్రభుత్వం రద్దుచేసిందన్నారు. రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్‌మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం తప్ప ప్రజా సమస్యలు పట్టించు కోవడంలేదని విమర్శించారు. స్థానిక బాపూజీ నగర్‌మహిళలు వివిధ సమస్యలపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి ఫిర్యాదుచేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహా, జిహెచ్ ఎంసి డిఎంసి ఖాదర్ మోయినోద్దీన్, ఈఈ శ్రీనివాస్‌రెడ్డి, డీఈ గీతాకుమారి, ఏఈ మురళీ, చిలకలగూడ రిజర్వాయర్ డీజీఎం మోహన్‌రాజ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ దాసునాయక్, బిఆర్ఎస్ ముషీరాబాద్ మీడియాఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్, బిజెపి మహంకాళి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్యామ్ సుందర్‌గౌడ్, శంకర్‌రావు, బిజెపి డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు బద్రినా రాయణ, కంచికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ సప్లయ్‌శాఖలో క్యాడర్ కోసం పునర్ వ్యవస్థీకరణ

## కమిషనర్ డిఎస్ చౌహాన్‌కు ధన్యవాదాలు తెలిపిన సిబ్బంది

**హైదరాబాద్, ఆగస్టు 14,ప్రభాతవార్త:** పౌర సరఫరాల శాఖ సంస్థాగతంగా క్యాడర్‌స్ట్రెంథ్‌ను పునర్ వ్యవస్థీకరణ చేయడంతో పాటు 33జిల్లాలో పనిచేస్తున్న సిబ్బందికి పదోన్నతులు కల్పించినందుకు పౌరసరఫరాలశాఖ కమీషనర్ డిఎస్ చౌహాన్‌కు పౌర సరఫరాల శాఖ ఎంప్లాయిస్ అసోసియేషన్ ధన్యవాదాలు తీసుకొన్నారని సివిల్‌సప్లయ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకుడు గోపినాథ్ తెలిపారు. సుమారు 160 ఉద్యోగులకు పదోన్నతలతో ఉద్యోగ తృప్తి కల్పించారని అంతే కాదు జీత భత్యాలలలో ఎదుగదల వల్ల ఆర్థిక పరమైన ప్రయోజనం కూడా పెరగడం వల్ల ఉద్యోగుల కుటంబాల్లో కూడా సంతోషాలు నింపారని అన్నారు. ముఖ్య


బుధవారం పౌరసరఫరాలశాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్‌ను అభినందిస్తున్న సిబ్బంది

తెలిపింది. బుధవారం పౌరసరఫరాల సిబ్బంది డిఎస్ చౌహాన్‌ను కలిసి ధన్యవాదాలు తెలిపారు. 2017 నుంచి పదోన్నతలు పెండింగ్‌లో ఉన్నాయని 33 జిల్లాలకు అనుగుణంగా క్యాడర్ స్ట్రెంథ్ రూపకల్పన చేయడంతో కొత్తగా ఉద్యోగ అవకాశాలు యువతకు ఏర్పడే అవకాశం కూడా ఉందని కమీషనర్ సాహసోపేతమైన నిర్ణయం మంత్రి రేవంత్‌రెడ్డి, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కృషి ఫలితంగా దశాబ్దకాలంగా నలుగుతున్న పదోన్నతుల సమస్య తీరిందని తెలిపారు. సివిల్‌సప్లయ్ క్యాడర్ స్ట్రెంథ్ రూప కల్పనతో ఇక పొరుగు శాఖలు డిప్యూటేషన్‌పై వచ్చి విధులు నిర్వహించాల్సిన అవసరం లేదని వెల్లడించారు.



NATIONAL JUTE BOARD
राष्ट्रीय पटसन बोर्ड, वस्त्र मंत्रालय, भारत सरकार
MINISTRY OF TEXTILES, GOVT. OF INDIA
www.jute.com

# జనపనార వేడుకలు - భవిష్యత్ యొక్క స్థిరమైన ఫైబర్



## ఈరోజు భారతదేశ 78వ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా జనపనార ఉత్పత్తులను ఉపయోగిస్తామని ప్రతిజ్ఞ చేద్దాం

### గత 10 సంవత్సరాలలో జనపనార రంగం సాధించిన విజయాలు

- ICARE పథకం కింద 4.35 లక్షల జనపనార రైతులు మద్దతు, వారి ఆదాయం రూ.10,000/-హెక్ మరియు జనపనార ఉత్పాదకత 15% పెరిగింది
- 23 కొత్త మిల్లులను ప్రారంభించడం ద్వారా జనపనార మిల్లుల సంఖ్య 113కి పెరిగింది
- 2023-24 సంవత్సరంలో అత్యధిక MSP సేకరణ రూ.617.00 కోట్లు.
- తప్పనిసరి ప్యాకేజింగ్ నిబంధనల ప్రకారం జనపనార బ్యాగుల వార్షిక కొనుగోలు రూ.12,500 కోట్లతో 40 లక్షల మంది జనపనార రైతులు మరియు 7 లక్షల మంది కార్మికుల ప్రయోజనాలకు హామీ రక్షణ కల్పించడం
- టెక్స్‌టైల్స్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని అన్ని జనపనార సంస్థల కోసం కోల్‌కతాలో మొట్టమొటి అత్యాధునిక భవనం 'పట్సన్ భవన్' నిర్మించబడింది.
- మొట్టమొదటిసారిగా జనపనార దినోత్సవాన్ని 27 జూలై 2022న జరుపుకున్నాము, ఇప్పుడు ప్రతి సంవత్సరం జరుపుకుంటాం.
- జూట్ మిల్స్ జూట్ MSME యూనిట్ల కార్మికుల 37,000 మంది బాలికలకు స్కాలర్‌షిప్ లభించింది.
- స్వచ్ఛ్ భారత్ అభియాన్ కింద జనపనార మిల్లులలో 1450 మరుగుదొడ్ల బ్లాక్‌లను నిర్మించారు.

"ప్యాకేజింగ్‌లో జనపనారను తప్పనిసరిగా ఉపయోగించడం జనపనార రంగాన్ని పునరుజ్జీవింపజేయడానికి దోహదపడుతుంది. ఇది మన చేతివృత్తుల వారికి మరియు రైతులకు ఒక పెద్ద ప్రోత్సాహాన్ని సూచిస్తుంది"

- గౌ॥ శ్రీ నరేంద్ర మోదీ

జనపనార ఉపయోగించండి, పర్యావరణాన్ని కాపాడండి

జనపనార సహజమైనది, పర్యావరణ అనుకూలమైనది, బయోడిగ్రేడబుల్, స్థిరమైనది, మేక్ ఇండియా మరియు ఇది కార్బన్ పాదముద్రలను తగ్గిస్తుంది.

CBC 41117/15/0001/2425

జరుపుకుంటున్న 78వ స్వాతంత్ర్య దినోత్సవం



सत्यमेव जयते
Government of India

# 78వ స్వాతంత్ర్య దినోత్సవం

## సందర్భంగా నా దేశ పౌరులందరికీ శుభాకాంక్షలు

జై హింద్!



"నా దేశ పౌరులందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. ఈ చరిత్రాత్మక తరుణాన అమృత కాలంలో వికసిత భారత్ నిర్మాణ సంకల్పాన్ని మరింత దృఢం చేసుకుందాం."

- గౌ॥ శ్రీ నరేంద్ర మోదీ

cbc 22201/13/0006/2425

మీ ఇంటి వద్ద త్రివర్ణ పతాకం ఎగురవేయండి.. దాన్ని జాతీయ ఐక్యత, ప్రతిష్ట, ప్రగతి వర్ణాలతో అలంకరించండి

త్రివర్ణంతో మీ సెల్ఫీ అప్‌లోడ్ కోసం harghartiranga.com సందర్శించండి లేదా 'క్యుఆర్' కోడ్ స్కాన్ చేయండి

● ఎర్రకోట ప్రాకారం వద్ద నుంచి స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యక్ష ప్రసారాన్ని ఉదయం 6:30 గంటల నుంచి దూరదర్శన్ నెట్‌వర్క్‌లో చూడండి ●

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14